# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 31 ❖ Issue - 11 ❖ January 2025



OWN AN

# AWARD-WINNING FRANCHISE









With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.

bestbrains
LEARNING CENTERS

Volume-31 Issue-11
January 2025

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy**
(India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; president@tana.org

*Executive Vice President*
**Naren Kodali**
703-371-5029; evp@tana.org

*Immediate Past President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; lachowdary@yahoo.com

*Secretary*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Joint Secretary*
**Venkat Koganti**
(848) 203-2118; venkatkoganti@yahoo.com

*Joint Treasurer*
**Sunil Pantra**
(248) 469-2349; pantrasunil@gmail.com

*Community Services Coordinator*
**Lokesh Konidala**
(469) 585-9064; K.lokesh@outlook.com

*Cultural Services Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
630 776 9394; umakatiki2@gmail.com

*Women Services Coordinator*
**Sohini Ayinala**
678-361-7574; sayinala@gmail.com

*International Coordinator*
**Tagore Mallineni**
314 435 5584; tagore.mallineni@gmail.com

*Sports Coordinator*
**Nagamalleswara Panchumarthy**
6037241437; npanchumarthi@gmail.com

*Councilor-at-large*
**Sateesh Kommana**
214-554-2355; sateesh@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Nagendra Srinivas Kodali**
(404) 290-2076; srinikodali@hotmail.com

*Chairman, Foundation*
**Sasikanth Vallepalli**
(508)329-2217; kant2@outlook.com

*Regional Coordinators*

**Rajesh Yarlagadda**
Appalachian
**Sateesh Chinta**
Capital
**Paramesh Devineni**
DFW
**Venkateswara Rao Singu**
Mid-Atlantic
**Sriharsha Garikapati**
Midwest
**Krishnaprasad Sompally**
New England
**Ramakrishna Vasireddy**
New Jersey
**Deepika Sammeta**
New York
**Neelima Manne**
North
**Sriman N Yarlagadda**
North Central
**Suresh Patibandla**
North West
**Venkat Adusumilli**
Northern California
**Sivalingaprasad Chava**
Ohio Valley
**Sekhar Kolla**
Rocky Mountains
**Imesh Chandra Gutta**
South Central
**Madhukara B. Yarlagadda**
South East
**Sumanth Pusuluri**
South West
**Hemakumar Gotti**
Southern California




**ముఖచిత్రం**
**లోన్ సైప్రస్**
**మాంట్‌రే, కాలిఫోర్నియా**


**గోకరాజు పల్లెలో రైతు పరికరాల పంపిణీ**
15





**కొప్పాకలో 'రైతు కోసం తానా'**
16

వంశీ
పాలమారిన జ్ఞాపకాలు



**లాంచీలో బాపు-రమణ**
32


## ఇంకా...


| | | |
|---|---|---|
| Editorial | ... | 05 |
| TANA President's Message | ... | 07 |
| TANA Executive Committee | ... | 08 |
| TANA Board of Directors | ... | 10 |
| TANA Foundation | ... | 11 |
| రైతు కోసం తానా | ... | 12 |
| TANA Foundation Donation Form | ... | 14 |
| సీరియల్: | | |
| వెన్నెల్లో ఆడపిల్ల | | |
| - యండమూరి వీరేంద్రనాథ్ | ... | 20 |
| తానా-మంచి పుస్తకం పిల్లల బొమ్మల పుస్తకం పోటీ ప్రకటన | ... | 31 |
| తానా నవలల పోటీ 2025 ప్రకటన | ... | 39 |
| జ్ఞాపకాలు | | |
| చిరునామా లేని కోనేరు | | |
| - ఎ. జగన్నాథ శర్మ | ... | 40 |
| కథ: | | |
| నల్ల వంతెన | | |
| - నాగేంద్ర కాశి | ... | 42 |
| 2024 రౌండప్: | | |
| కొత్త ఏడాది... కొత్త సినిమాలు... కొత్త ఆశలు... | | |
| - జలపతి & శ్రీ అట్లూరి | ... | 58 |



## సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, కార్యవర్గానికీ, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. చూస్తూండగా *2024* సంవత్సరం గడిచిపోయింది. ఒకే ఒక్క మంచి విషయం ఏమిటంటే ఏ రకమైనా వైరస్‌లూ, అంటువ్యాధులూ లేకుండా సజావుగా గడిచింది.

పద్మ అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు.

ప్రస్తుత సాంకేతిక సమాజంలో మనుషుల మధ్య వారధిగా ఉన్న ఒకే ఒక సాధనం ఫోను. ఒకప్పుడు ఉత్తరాలు తప్ప వేరే మార్గం లేదు. ల్యాండ్ లైన్ ఫోను మామూలు జనాలకి అందుబాటులో ఉండేది కాదు, అత్యవసరాలకి తప్పిస్తే. ఇప్పుడు ఫోను అందరికీ హస్తభూషణం.

సమాచార భట్వాడా క్షణాలమీద జరుగుతోంది-- ఖండాంతర భేదాలు లేకుండా. సాంకేతికత పెరిగింది కానీ, మనుషుల మధ్య ఇదివరలో ఉన్న ఆపేక్షా, ఆత్మీయతా, దగ్గరితనం ఇవన్నీ తగ్గాయనిపిస్తోంది. అందరూ ఏదో ఒక సాంకేతిక రూపంలో ప్రతీ ఒక్కరితో సంభాషించడం ఒక పెద్ద కారణం. ఒకవేళ వ్యక్తిగతంగా కలిసినా ఇదివరలో వున్న ఆత్రుతా, అభిమానమూ సన్నగిల్లాయి. ఈ రకమైన పరిస్థితి అన్ని దేశాల్లో అందరికీ వుందని ఒక సర్వేలో తేలింది. ఫోను వాడకం పెరగడం వలన జ్ఞాపకశక్తి తగ్గుతోందని కూడా ఒక సర్వేలో తేలిందట. దీని ప్రభావం ముందు తరాలమీద ఎక్కువగా ఉంటుందన్న ఆందోళన వుంది. అందుకే వారంలో ఒకరోజు ఫోను వాడకుండా ఉండాలని అంటున్నారు. ఈ సాంకేతికభరిత సమాజంలో అది సాధ్యమా?

చూద్దాం! ఏ సాంకేతిక విప్లవం వస్తుందో?

ఎప్పటిలాగే ఈ సంచికలో కథలూ, సీరియల్స్, సినిమా కబుర్లూ ఉన్నాయి. మీ అభిప్రాయాలు తెలపండి. పత్రికలో ప్రచురిస్తాము.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

# TANA Member Benefits








## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634 Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt

# President's Message



**NIRANJAN SRUNGAVARAPU**
*President*

తానా సభ్యులకీ, కార్యవర్గానికీ, పాఠకులకీ, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. అలాగే-- ఈ నెల 26న భారతీయులందరూ జరుపుకునే రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా శుభాభినందనలు.

పద్మవిభూషణ్ డాక్టర్ దువ్వూరు నాగేశ్వరరెడ్డిగారికి, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణగారికి, పద్మశ్రీ అవార్డులు అందుకున్న తెలుగువారందరికీ శుభాకాంక్షలు, అభినందనలు.

ప్రతి తానా మహాసభలకు ముందు డిశంబరు నెలలో జరుపుకునే తానా చైతన్యస్రవంతి కార్యక్రమాలను 2024 డిసెంబరులో వివిధ కారణాల వలన జరుపుకోలేకపోయాము. అవి ఈ ఏడాది అతి త్వరలోనే జరుపుకుందామని సన్నాహాలు చేస్తున్నాము. ఆ వివరాలు అతి త్వరలోనే ప్రకటిస్తామని విన్నవించుకుంటున్నాను.

ఈసారి శీతాకాలం చలి ఎక్కువగా ఉండడం వలన అమెరికాలో, ముఖ్యంగా తూర్పు ప్రాంతంలో విపరీతంగా మంచు కురవడం వలన, పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడం చేత అనేక కార్యక్రమాలు వాయిదా వేయాల్సి వచ్చింది. కొత్త ప్రణాళిక వివరాలు అతి త్వరలోనే ప్రకటిస్తాము.

మీరందరూ కూడా ఈ సంక్రాంతి ఉత్సాహంతో ఆనందంగా జరుపుకున్నారని ఆశిస్తూ...

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Naren Kodali**
*Executive Vice President*



**Anjaiah Chowdary Lavu**
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Secretary*



**Bharath Maddineni**
*Treasurer*



**Venkat Koganti**
*Joint Secretary*



**Sunil Pantra**
*Joint Treasurer*



**Lokesh Konidala**
*Community Service Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Sateesh Kommana**
*Councilor-at-Large*



**Tagore Mallineni**
*International Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Sports Coordinator*



**Dr. Nagendra Srinivas Kodali**
*BOD Chair (Ex Officio)*



**Sasikanth Vallepalli**
*Foundation Chair (Ex Officio)*

# REGIONAL COORDINATORS


**Rajesh Yarlagadda**
*Appalachian*


**Sateesh Chinta**
*Capital*


**Paramesh Devineni**
*DFW*


**Venkateswara Rao Singu**
*Mid-Atlantic*


**Sriharsha Garikapati**
*Midwest*


**Krishna Prasad Sompally**
*New England*


**Ramakrishna Vasireddy**
*New Jersey*


**Deepika Sammeta**
*New York*


**Neelima Manne**
*North*


**Sriman N Yarlagadda**
*North Central*


**Suresh Patibandla**
*North West*


**Venkat Adusumalli**
*Northern California*


**Sivalinga Prasad Chava**
*Ohio Valley*


**Sekhar Kolla**
*Rocky Mountains*


**Madhukara B Yarlagadda**
*South East*


**Emesh Gutta**
*South Central*


**Sumanth Pusuluri**
*South West*


**Hemakumar Gotti**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2023-2025


**Dr. Nagendra Srinivas Kodali**
*Chairman*


**Lakshmi Devineni**
*Secretary*


**Janardhan Nimmalapudi**
*Treasurer*


**Srinivas Lavu**
*Director*


**Ravi Potluri**
*Director*


**Malli Vemana**
*Director*


**Hema C Kanuru**
*Director*


**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*


**Naren Kodali**
*Ex Officio Member*
*Executive Vice President, EC*


**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President*


**Venkata (Raja) Kasukurthi**
*Ex-Officio Member*
*Secretary, EC*


**Bharath Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, EC*


**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*


**Vidyadhar Garapati**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*


**Vinay Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2023-2025



**Sasikanth Vallepalli**
*Chairman*



**Vidyadhar Garapati**
*Secretary*



**Vinay Maddineni**
*Treasurer*



**Kiran Gogineni**
*Joint Treasurer*



**Ramakrishna Chowdary Allu**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivasa Kukatla**
*Trustee*



**Raja Surapaneni**
*Trustee*



**Srinivas Yenduri**
*Trustee*



**Srinivas Oruganti**
*Trustee*



**Purushotham C Gude**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Sridhar Gottipati**
*Trustee*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*President*




# రైతుకోసం తానా

విత్తనం మొలకెత్తాలి...

చేనులో కలుపు పీకాలి...

పంటకు పట్టిన చీడను వదిలించాలి...

అకాల వర్షాలను తట్టుకోవాలి...

ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...

సమాజానికి ఆహారం పెట్టాలి...

తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ

కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న

రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.

రండి...

'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...

కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

**Kindly use the below link to donate generously**

**https://tana.org/donation/tana/80**

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

**SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.**



**PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT $100**




**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________

Address: ____________________

Email Address: ____________________ Phone: ____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________

Billing Address: ____________________

CV Code: ____________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# గోకరాజుపల్లిలో రైతు పరికరాల పంపిణీ చేసిన తానా

ఉత్తర అమెరికా తెలుగు సంఘం - తానా 'రైతు కోసం తానా' కార్యక్రమంలో భాగంగా జనవరి 18వ తేదీన ఎన్టీఆర్ కృష్ణా జిల్లాలోని గోకరాజుపల్లిలో తానా ఆధ్వర్యంలో రైతులకు పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్ కవర్లను పంపిణీ చేశారు. తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమా నికి డోనర్లుగా పంచుమర్తి బ్రదర్స్, సంగమేశ్వరరావు, పంచుమర్తి మురళీకృష్ణ, పంచుమర్తి నాగమల్లేశ్వర రావు పంచుమర్తి వ్యవహరించారు.

ఈ సందర్భంగా నాగ పంచుమర్తి మాట్లాడుతూ, రైతుబిడ్డగా, జన్మభూమిపై మమకారంతో ఇక్కడి వాళ్లకు ఏదైనా చేయాలన్న తలంపుతో ఈ కార్య క్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. అలాగే ఎన్టీఆర్ అభిమానిగా, ఆయన వర్ధంతి రోజున ఆయనకు నివాళులు అర్పిస్తూ, తానా నాయకుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.







ఈ కార్యక్రమానికి తానా కార్యదర్శి రాజా కసుకుర్తి, తానా రైతుకోసం కో ఆర్డినేటర్ రమణ అన్నె, ప్రెసిడెంట్ ఎలక్ట్ నరేన్ కొడాలి సహకరించారు. రాజా కసుకుర్తి గోకరాజుపల్లికి తనవంతుగా గతంలో, ఇప్పుడూ సహాయ పడటంతోపాటు ఇతర విధాలుగా కూడా నిధులను సమకూర్చి ఈ రైతు పరికరాల పంపిణీ కార్యక్రమం విజయవంతమయ్యేలా చూశారు. గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన నాగ పంచుమర్తి తండ్రి రామకోటేశ్వరరావు కృషిని ఈ సందర్భంగా రాజా కసుకుర్తి ప్రశంసించారు.

ఈ కార్యక్రమం విజయ వంతానికి సహకరించిన అందరికీ నాగ పంచుమర్తి ధన్యవాదాలు తెలియజేశారు.

# కొప్పాకలో 'రైతు కోసం తానా'




రైతులకు వ్యవసాయ రంగంలో చేయూతనివ్వాలనే సదుద్దేశంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం - తానా రైతు కోసం తానా' అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. డీవీ చలపతిరావు స్మారకార్థం ఆయన సతీమణి నారేసాలెపు సునీత సహకారంతో కొప్పాకలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు. పంట దిగుబడిని పెంచడానికి పది పవర్ స్ప్రేయర్లు, పది టార్పలిన్లను కొప్పాక పెదకడిమి, రామచంద్రపురం గ్రామాలకు చెందిన పేద రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో కొప్పాక గ్రామ సర్పంచి దీక్షితులు, పెదకడిమి సర్పంచి బలరామకృష్ణ చౌదరి, తానా సభ్యులు మేకా సతీష్, ఎంఈవో అరుణ్, కొప్పాక జడ్పీ పాఠశాల హెడ్‌మాస్టర్ శైలజ, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

గ్రామాల్లో రైతులకు చేస్తున్న సేవలకుగాను తానా కార్యవర్గాన్ని చింతమనేని ప్రభాకర్ ప్రశంసించారు. సుధీర్ నారెపలుపు, సతీష్ మేకా అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సహకరించిన తానా కార్యదర్శి రాజా కసుకుర్తి, రైతు కమిటీ సభ్యులు రమణ అన్నె, జానయ్య కోట, అనిల్ యలమంచిలి, వెంకట్ కొసరాజు, ప్రసాద్ కొల్లి, వీరలెనిన్ తాల్లురి, ప్రేమ కొమ్మారెడ్డి, శ్రీనివాస్ యలమంచిలి, బొడ్డు సుధాకర్‌కు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.







AGRI GOLD
F-708
ISO 9001 : 2000


COMPLAINT
BOX
ISO
9001:2015
TANA


AGRI GOLD
F-708
ISO 9001 : 2000


COMPLAINT
BOX
ISO
9001:2015
TANA



# ఉత్తర అమెరికా తెలుగు సంఘము
# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా
# TARPAULINS



SCAN FOR DONATION





**PER EACH TARPAULIN: $25**

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."

**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# TEKLabs Inc

*Kindling the Thirst for Knowledge*

*Learn/Practice/Innovate/Master you skills in Advanced Embedded Systems*

## ARE YOU AN ELECTRICAL / ELECTRONICS / COMPUTER ENGINEERING STUDENT ?

## SHAPE UP YOUR SKILLS IN COMPETITIVE EMBEDDED DOMAIN


Aerospace


Automative


Medical



Industraial Automation

## WHAT WE OFFER

- Excellent Instructors with over 15 years industry experience
- Hands on job oriented training with real time projects
- 24x7 Lab Access for students to practice and learn
- Help with resume preparation
- Help with interview questions
- Interview support
- On-project support
- Marketing Team for a quick placement on a client project
- E-Verified employer
- Excellent referral bonus program
- Small class size so you get personal attention from the instructor
- Competitive Salary (Percentage Ratio)
- H1B Visa & GC sponsorship
- Free Accommodation is available in MI for Students and out-of-town applicants for the duration of the Training Program and until Placement on Client Project.

## For More Details

24155 Drake Rd Suite 200-B, Farmington Hills Michigan - 48335

**Phone:** (248) 246-1865 | **Email-Id:** info@teklabsinc.com



# వెన్నెల్లో ఆడపిల్ల

## యండమూరి వీరేంద్రనాథ్

### 16

బోయింగ్ ముందుకు నడుస్తుంటే వెనక్కి వాలి కళ్లు మూసుకున్నాడు రేవంత్. విమానం కూలి పోతుంటే దేవుణ్ణి ఎలా ప్రార్థించాలో ఆక్సిజన్ మాస్క్ పెట్టుకుని ఒక అందమైన ఎయిర్‌హోస్టెస్ వివరిస్తోంది.

తను ఓడిపోయాననీ, అమ్మాయే గెలిచిందనీ అతడికి తెలిసిపోయింది. గడువు ఎల్లుండి సాయంత్రం వరకూ ఉంది కానీ, తను తిరిగి వచ్చేసరికి ఆరోజు సాయంత్రం అయిదు అయిపోతుంది.



చాక్లెట్లు పట్టుకుని వచ్చిన ఎయిర్ హోస్టెస్‌ని, “ఢిల్లీ నుంచి తిరిగి వచ్చే ఫ్లైట్ ఎన్నింటికి వస్తుంది?” అని అడిగాడు. 4.55 అని చెప్పింది. అతడిని భరించ లేని నిస్సహాయత ఆవరించింది. తన ఊహ నిజ మయితే ఆ అమ్మాయి తనని రిసీవ్ చేసుకోవటం కోసం విమానాశ్రయానికి వస్తుంది. మరోలా చెప్పా లంటే, ‘నువ్వు ఓడిపోయావు,’ అని చెప్పటం కోసం...!

ప్రొద్దున్న కారు రేసు... హోటల్‌కి వెళ్లటం... నలుగురు అమ్మాయిలూ... రామాపురం స్కూలూ... పందెం ప్రారంభమైన రోజు నుంచీ ఇంత పకడ్బందీగా చేసుంటే ఆ అమ్మాయి దొరికిపోవును. ఓవర్ కాన్ఫిడెన్స్. చదరంగంలో చివరి వరకూ ఓడిపోయి నట్టు నటించి చివర్లో ఎత్తు వేయడం తన అలవాటు. ప్రేమ అనే చదరంగంలో అదే ట్రిక్కు తన మీదే ప్రయో గించి గెల్చిందీ అమ్మాయి. దొరుకుతున్నట్టే నమ్మకం కలిగించి, చివరివరకూ అలానే ఏడిపించి... ఏడిపించి... ఏడిపిస్తూ గెలిచింది.

ఆలోచనల్లో ఉండి, ప్లేను మేఘాల్లోంచి క్రిందకు దిగటం గమనించ లేదు రేవంత్. విమానాశ్రయానికి దక్షిణ భారత క్రీడామండలి కార్యదర్శి, రాష్ట్ర చదరంగం బోర్డు సభ్యులూ వచ్చారు. రేవంత్‌కి ఆనందం వేసింది. తెలుగువాడి ప్రతిభకు గౌరవం కనీసం బైట రాష్ట్రాల్లోనన్నా దొరుకుతుంది. హోటల్ చేరుకో గానే లాకప్‌లో ఉన్న స్నేహితుడి గురించి జేమ్స్‌ని కనుక్కుని, అతడు బయటపడ్డాడని తెలుసుకున్నాడు. ఆ రాత్రి చాలా సేపటివరకూ నిద్రపట్ట లేదు. తరువాత ఎప్పుడో ఒంటి గంటకి పక్కమీద వాలేడు.

**జరిగిన కథ**

వెన్నెల్లో ఆడపిల్ల ఎవరో తెలుసుకోవడానికి కంప్యూటర్ టెక్నాలజిస్ట్ పండిత పిచ్చయ్యశాస్త్రిని కలుస్తారు రేవంత్, జేమ్స్. జేమ్స్, సులోచన పెళ్లి చేసుకుని రిసెప్షన్ ఇస్తారు. రిసెప్షన్‌లో జేమ్స్ మనస్తత్వం గురించి చెప్తాడు రేవంత్, సులోచనకి. అదేరోజు రాత్రి జేమ్స్‌తో తనే వెన్నెల్లో ఆడపిల్లనని అబద్ధమాడు తుంది సులోచన. తట్టుకోలేకపోతాడు జేమ్స్. రేవంత్ చెప్పిన ఫిలాసఫీ ననుసరించి జేమ్స్‌ను తన దారిలోకి మళ్లించుకుంటుంది సులోచన. వెన్నెల్లో ఆడపిల్లను కనుక్కొనే గడువు రేవంత్‌కి రెండు రోజులు మాత్రమే ఉంది. ఈలోపు ఢిల్లీలో గేమ్ ఆడి వచ్చేసరికి గడువు ముగియవచ్చు. తను ఒక హోటల్‌లో ఉన్నానని వచ్చి కలుసుకోమని హింట్ ఇస్తుంది. కానీ రేవంత్ వెళ్లే సరికి మాయమైపోతుంది. రమ్య అడ్రెస్ తెలుసుకోవ డానికి రేవంత్ ఆమె చదువుకున్న రామాపురం స్కూలుకి వెళతాడు.

## 17

హాలు బైట వరండా కిటకిటలాడుతోంది. హాల్లోకి ప్రవేశించగానే పోలన్స్కీ ఎదురొస్తూ తన పొడవైన చేతిని సాచి సాదరంగా, “హౌ ఆర్యూ మై బోయ్,” అన్నాడు. సరిగ్గా రెండింటికి పోటీ ప్రారంభ మయింది. రేవంత్ టాస్ గెల్చి, బర్డ్స్ వోపెనింగ్‌తో తెల్ల పావుల్ని ముందుకు జరిపాడు. గంట గడిచేసరికి ఇద్దరు అంతర్జాతీయ ఆటగాళ్లూ తమ ఉనికినీ, ప్రపంచాన్నీ మర్చిపోయి ఆటలో నిమగ్నమయ్యారు. పోలన్స్కీకి ఈ ఆట జీవన్మరణ సమస్య. ఈసారి ఓడి పోతే ఇక అంతర్జాతీయ స్థానంలో తను అనధికారంగా ఒక మెట్టు క్రిందికి దిగాల్సిందే అని తెలుసు.

సాయంత్రం అయ్యేసరికి రేవంత్‌ది ఒక రూక్, రెండు పాన్స్ పోయినయి. పోలన్స్కీకి బిషప్, ఒక పాన్, ఒక రూక్ పోయినయ్. ఎవరివి ఎన్ని పోయాయన్నది కాదు ప్రశ్న- రేవంత్ గుర్రాలు రెండూ ప్రత్యర్థి పావుల్లోకి చొరబడి ఉన్నాయి. అతడు నైట్స్‌తో ఎలా కల్లోలం సృష్టించగలడో అందరికీ తెలిసిందే.

ఆ రోజు తాలూకు ఆఖరి ఎత్తు కవర్లో వ్రాసి సీల్ చేసి రెఫ్రీకి ఇచ్చి రేవంత్ బైటకొచ్చేశాడు. హోటల్ కొచ్చేసరికి బాగా చీకటిపడింది. ఎవరో డిన్నర్‌కి పిలిచారు. అన్యమనస్కంగానే వారితో గడిపాడు. నిద్ర లేచి టైమ్ చూస్తే అయిదు.

అంటే ఇంకా సరిగ్గా పన్నెండు గంటలు.

ఎనిమిదిన్నరకి ఆట తిరిగి ప్రారంభం అయింది. రెఫ్రీ సీలు విప్పి పావుని కదిపాడు.

పదిన్నర అయ్యేసరికి ప్రత్యర్థి తాలూకు మరో పాన్‌ని తీసుకుని ప్రత్యర్థి బిషప్‌కి, రూక్‌కీ తన నైట్‌తో ఫోర్క్ వేశాడు రేవంత్.

పోలన్స్కీ తల విదిలిస్తూ, 'ఈ నైట్‌ని ఎవడు కనిపెట్టాడోగానీ భలే చంపుతుంది. రెండు గళ్లు ముందుకు వెళ్లి పెర్పెన్డిక్యులర్‌గా ఎటు దూకుతుందో మానవమాత్రుడికి తెలీదు,' అని మనసులో అనుకుంటూ బిషప్‌ని తీసుకువచ్చి రేవంత్ క్వీన్‌కి పక్కగా పెట్టాడు. ఆటగాళ్లు పైకి మాట్లాడకూడదు. ఎవరూ అది గుర్తించలేదు కానీ రేవంత్‌కి అస్పష్టంగా వినపడింది.

తను క్వీన్ కదిపితే, తరువాత ఎత్తుగా పోలన్స్కీ రూక్‌ని పక్కకి జరుపుతాడా లేదా అన్నది కాదు రేవంత్ ఆలోచిస్తున్నది...! తను వేసిన ఎత్తు బారి నుంచి అతడు ఎలా తప్పించుకున్నాడా అని కూడా కాదు...! పోలన్స్కీ మాట్లాడిన మాటలు జ్ఞాపకాల దొంతర్లని కదిపి కుదిపి దేన్నో వెలికి తీసినట్టు...

పెర్పెన్డిక్యులర్.

ఇదే మాటని ఆ అమ్మాయి కూడా తెలుగులో ఉపయోగించింది. గమ్మత్తైన మాట. 'లంబం'...!

'నేను ఈ హోటల్ నుంచి... తిన్నగా... ఇంటికి వెళ్లి అక్కణ్ణుంచి... లంబంగా... బయలుదేరి విగ్రహం జంక్షన్ దగ్గరికి... తి...న్న...గా... వస్తాను. ఇంటికి వెళ్లి అక్కణ్ణుంచి జంక్షన్ తగ్గరికి తిన్నగా వస్తాను,' అనొచ్చుగా 'లంబంగా' అని ఎందుకు అన్నది?

ఇంతలో ప్రేక్షకుల్లోంచి ఎవరో, "టైమ్ రన్నింగ్ అవుట్‌చ" అని అరిచారు. రేవంత్ ఉలిక్కిపడి ఆట వైపు చూశాడు. పోలన్స్కి ఎత్తు వేసి చాలాసేపయింది. ఇంకో రెండు నిముషాల్లో రేవంత్ ఎత్తు వేయక పోయి నట్లయితే ఓడిపోయినట్టే. అతడు తొందర తొందరగా ఆలోచించి, క్వీన్ ముందుకు తీసుకొచ్చాడు.

ఈసారి పోలన్స్కి వంతు.

రేవంత్ మళ్లీ ఆలోచన్లో పడ్డాడు. ఆమె 'తిన్నగా వెళ్లి- తిన్నగా వస్తాను,' అన్నట్టు గుర్తు. 'తిన్నగా' అన్న మాటలకు అంత ప్రాముఖ్యత ఎందుకు ఇచ్చింది?

'ఇట్నుంచి నేను ఏ వేగంతో వస్తే మీరు అట్నుంచి ఆ వేగంతోనే రావాలి. ఇద్దరం ఒకేసారి కలుసుకుంటాం / అంటే మీరూ నేనూ జంక్షన్‌కి ఒకే దూరంలో ఉన్నామన్నమాట. / ఈ విషయం కనుక్కోవ టానికి పెద్దబాలశిక్ష చదువు చాలనుకుంటా...

"ఖేలో... భై ఖేలో..." ఉర్దూలో అరిచారెవరో. పోటీలో అలా అనకూడదు. అలా అరిచిన ప్రేక్షకుడిని రెఫ్రీ బైటకు పంపేశాడు. రేవంత్ తెప్పరిల్లి బోర్డు వైపు చూశాడు. టైమ్... టైమ్... టైమ్. పోలన్స్కి తెరచి రాజు చెప్పాడు. తన కింగ్‌ని కదపటం తప్ప వేరే మార్గంలేదు. 'ఈ ఎత్తు కోసం ఇంతసేపు ఆలోచించటం ఏమిటి' అని అందుకే సలహా ఇచ్చారెవరో. అతడి తప్పులేదు.

రేవంత్ కింగ్‌ని కదిపాడు. మళ్లీ ఆలోచన్లు. తన ఆఫీసు నుంచి 'పందెం' స్టార్టయిన జంక్షన్ ఎంత దూరమో తనకి జ్ఞాపకమే. 23 కిలోమీటర్లు. ఇద్దరూ ఆ పాయింటు దగ్గరికి ఒకే సమయానికి చేరుకొనేలా ప్రయాణం చేశారంటే... హోటల్ నుంచి ఆమె ఇల్లు, అక్కణ్ణుంచి జంక్షనూ కలిపి 23 కిలోమీటర్లూ ఉందన్న మాట. ఇది తెలుసుకోవటానికి పెద్ద బాలశిక్ష చాలు అని కూడా అన్నది. ఆమె ప్రయాణం చేసిన మొత్తం దూరం తెలుసు. మధ్యలో 90 డిగ్రీలలో తిరిగిందని తెలుసు.

టైమ్ పదకొండు గంటలు కావొస్తుంది. ఇంకో రెండు మూడు గంటల్లో ఆట పూర్తయ్యేట్టు ఉంది. రెండున్నర కల్లా ఎయిర్‌పోర్ట్‌లో ఉండాలి. ఆట అవ్వకపోతే ప్రయాణం కాన్సిల్ అవుతుంది.

పోలన్స్కి తరువాత ఎత్తు గురించి ఆలోచిస్తూ ఉంటే... రేవంత్ ఆలోచిస్తున్నది ఆమె మాటల గురించి.

ఇక్కణ్ణుంచి మా ఇల్లూ - అక్కణ్ణుంచి జంక్షనూ కిలోమీటర్లలో పూర్ణ సంఖ్యలు.

ఆ మాటలకి అర్థం అప్పుడు ప్రాముఖ్యత ఇవ్వ లేదు కానీ, ఇప్పుడు తరచి చూస్తే బోధ పడుతోంది.

అతడి పెదవుల మీద చిరునవ్వు వెలిసింది. పైతాగరస్ సిద్ధాంతం: కర్ణమూ స్క్వేర్ = భుజమూ స్క్వేర్ + భుజము స్క్వేర్. తనకి రెండు భుజాల మొత్తం ఎంతో తెలుసు. కానీ ఒక్కొక్క భుజమూ ఎంతో తెలియదు. కర్ణము కూడా ఎంతో తెలీదు. ఏమీ

తెలియకుండా ఎలా కనుక్కోవటం? ఆ౦... ఇంకొకటి కూడా తెలుసు. కిలోమీటర్లు అన్నీ 'పూర్ణ' సంఖ్యలు.

పోలన్స్‌కి తన ఆట ఆడేసి చుట్ట కాలుస్తున్నాడు. రేవంత్ వైపున్న స్టాప్ వాచీ గుర్రున తిరిగిపోతోంది. తన వంతుగా గుర్రాన్ని జరిపి కళ్లు మూసుకున్నాడు.

పెద్ద లెఖ్ఖ. అతడికి లెక్కల్లో అనుభవం లేదు. కానీ చదరంగంలో ప్రావీణ్యం అతడికి గొప్ప జ్ఞాపకశక్తి నిచ్చింది. ముందు '15' అన్న సంఖ్యని తీసుకుని లెక్కకట్టాడు. రాలేదు.

16 తీసుకున్నాడు. రాలేదు.

ఒక్కో లెక్కకి పది నిముషాలు పడుతోంది. అన్నీ మనసులోనే లెక్క కట్టడం కష్టంగా ఉంది. అయినా పట్టుదల వదల్లేదు. ఏవో ఎత్తులు వేస్తున్నాడుగానీ, మనసంతా లెక్కలే ఆక్రమించుకున్నాయి.

తను చీకట్లో అనవసరంగా బాణం వేస్తున్నాడా అన్న అనుమానం కూడా రాకపోలేదు. కేవలం '23' అన్న సంఖ్య మాత్రం తెలుసు. ఆ ఒక్క సంఖ్యతో దూరాన్ని కనుక్కోవటం కష్టం. కానీ అతడు పట్టుదల వదల్లేదు.

17 తీసుకున్నాడు. ఒకవేళ ఆ దూరం పదిహేడే గానీ అయితే...

వచ్చేసింది, పూర్ణసంఖ్యలు 15, 8. ఆనందాశ్రమం హోటల్ నుంచిగానీ, నాలుగు రోడ్ల జంక్షన్ నుంచిగానీ ఆమె ఇల్లు తిన్నగా 8 కిలోమీటర్ల దూరంలో ఉంది.

అతడి ఆలోచన్లని చెదరగొడుతూ, "చెక్ మిస్టర్ రేవంత్," అన్న స్వరం విన బడటంతో కళ్లు విప్పాడు. ప్రత్యర్థి తాలూకు సేన నేల ఈనినట్టు తన సామ్రాజ్యంలోకి వచ్చి ఉండటాన్ని గమనించి, నిరాసక్తంగా రాజుని కదిపి కళ్లు మూసుకున్నాడు. దీన్దే ముంది. ఫ్రెండ్లీ మాచ్. అక్కడ ఓటమి జీవన్మరణ సమస్య. అది కనుక్కోలేకపోతే కాబోయే భార్య జీవితాంతం దెప్పుతూనే ఉంటుంది.

రేవంత్ తన సర్వశక్తులూ కూడగట్టుకున్నాడు.

బ్లైండ్ ఫోల్డ్!! కళ్లు మూసుకుని, చదరంగంలో అరవై నాలుగు గళ్లలో ఎక్కడ ఏయే పావులు ఉన్నాయో గుర్తు పెట్టుకోవటం బ్లైండ్ ఫోల్డ్. అయితే ఇప్పుడు అతను గుర్తు తెచ్చుకుంటోంది చదరంగం బోర్డు కాదు. తన నగరపు మ్యాప్‌ని...! తన ఊరి మ్యాప్‌లో ఏయే ప్రదేశాలు ఎక్కడ ఉన్నాయా అని..!

అతడి స్మృతిపథం నుంచి చదరంగం గళ్లు మాయమయ్యాయి. గుర్రాలూ, ఏనుగులూ, బిషప్పులూ తొలగిపోయాయి. మెదడు తెల్ల కాగిత మయ్యింది. దానిమీద ఓ సరళరేఖ వచ్చి నిలిచింది. అది అంతలో త్రిభుజమైంది. అలాంటి త్రిభుజాలు నాలుగు. నాలుగు ప్రోబబులిటీస్. ఇన్నాళ్లూ తను తిరిగిన ఊరి టోపోగ్రఫీని, సరదాగా ఉబుసుపోక చూసే రోడ్ మ్యాప్‌ని జ్ఞాపకాల దొంతర్ల మధ్య నుంచి తీయటానికి అతడు బ్లైండ్ ఫోల్డ్ కన్నా ఎక్కువ కష్టపడాల్సి వచ్చింది.

ఆ మ్యాప్ మీద ఒక త్రిభుజాన్ని ముద్రించాడు. ఆ అమ్మాయి ఇల్లు A.B.C.D అన్న నాలుగు స్థానాల్లో ఎక్కడో ఒకచోట ఉండి ఉండాలి. ఎ. సర్వోదయా నగర్, బి. గాంధీ కాలనీ, సి. టాంక్‌బండ్ ఏరియా,



డి. స్లమ్స్. అయితే ఇందులో రెండు స్థానాల్ని తీసెయ్యొచ్చు. అమ్మాయి కారు జంక్షన్‌కి ఎడమ వైపు నుంచి వచ్చి, టాంక్‌బండ్ వైపు వెళ్లింది. కాబట్టి ఎ. డి ల్లో ఒకటి అయి ఉంటుంది. 'డి' స్లమ్స్ (పాకలు), కాబట్టి మిగిలింది 'ఎ'.

వెన్నెల్లో ఆడపిల్ల నివసించేది సర్వోదయా కాలనీలో...!

కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి. "చెక్ మిస్టర్ రేవంత్. అయిపోయింది," చిన్న పిల్లవాడు తాను సాధించిన విజయాన్ని చూసుకుని, సంబర పడ్డట్టు పోలన్స్‌కి, "నే గెల్చాను," అన్నాడు.

అప్పటికే రేవంత్ బోర్డు వైపు చూశాడు. నవ్వి, "నేనూ గెల్చాను" అన్నాడు.

**18**

హోటల్కి రాగానే బ్రీఫ్‌కేస్ కూడా సర్దుకోకుండా రేవంత్ జేమ్స్‌కి లైటినింగ్ కాల్ చేసేడు.

"జేమ్స్! మనల్ని ఇన్నాళ్లూ వేధించిన అమ్మాయి ఎక్కడ ఉంటుందో తెలిసిపోయింది."

"ఎక్కడ?"

"సర్వోదయా కాలనీలో..."

"ఎలా తెలిసింది?"

"అవన్నీ ఫోన్లో వద్దులేగానీ, నేను ఇంకో పదిహేను నిముషాల్లో బయల్దేరుతున్నాను. నేను వచ్చే సరికి నువ్వు ఆ అమ్మాయి ఇల్లు కనుక్కోవాలి. దాన్ని బట్టి ఫోన్ నెంబరు కూడా."

"ఎలా?"

"సర్వోదయా కాలనీ పోష్ లొకాలిటి. ఇళ్లన్నీ దూరంగా విసిరేసినట్టు ఉంటాయి. అన్నీ కలిపి వంద ఇళ్లు కూడా ఉండవు. మోటార్ సైకిల్ వేసుకుని ఒక్కో ఇల్లూ చూచుకుంటూ వెళ్లు. చీకట్లో బాణం వేస్తున్నామని తెలుసుకానీ ఇంకో మార్గంలేదు. ప్రయత్నించు. పట్టుమని రెండు గంటలైనా టైమ్ లేదు. కాని చివరి వరకూ ప్రయత్నింటం ఆటగాడి లక్షణం."

సెక్రటరీ, "వెళ్దామా?" అని అడిగాడు.

"ఇంకొక్క నిముషం."

సెక్రటరీ టైమ్ చూసుకుని, "రిపోర్టింగ్ టైమ్ అయిపోతుంది," అన్నాడు. అప్పటికే రెండయింది. విమానం మూడింటికి. నిజానికి గంట ముందు రిపోర్ట్ చేయాలి. అదృష్టవశాత్తూ కలకత్తాలోలా కాకుండా ఢిల్లీ విమానాశ్రయపు దారి అంత ఇబ్బంది పెట్టదు.

రేవంత్ ఒక్క మార్గం కూడా వదలదల్చుకోలేదు. అతడిప్పుడు- ముందుకు చొచ్చుకుపోయే సైనికులకి అన్ని సూచనలు ఇచ్చే కమేండర్-ఇన్-చీఫ్‌లా ఉన్నాడు. మరో లైటినింగ్ కాల్ చేసేడు. సర్వోదయా కాలనీ అంతా వలవేసి అయినాసరే అతడు ఆ అమ్మాయి నెంబరు పట్టుకోదల్చుకున్నాడు. అతడిప్పుడు ఫోన్ చేసింది సులోచనకి.

విమానం బయల్దేరటానికి సరిగ్గా పాతిక నిముషాలు టైమ్ ఉంది. సెక్రటరీ మళ్లీ ఇంకోసారి టైమ్ చూసుకుని ఆందోళనగా, "పోనీ టికెట్ కాన్సిల్ చెయ్యనా? రేపు వెళ్దురుగానీ," అన్నాడు.

రేవంత్ కంగారుపడి, "లేదు, లేదు... ఎటువంటి పరిస్థితుల్లోనైనా నేను ఈ సాయంత్రం అయిదింటి లోపల అక్కడ ఉండాలి," అని అంటూ ఉండగా, అతడు బుక్ చేసిన ట్రంకాల్ వచ్చింది.

ఫోన్ అందుకుని "హల్లో. కొంచెం సులోచనని పిలుస్తారా?" అన్నాడు.

"ఏ సులోచన?" అట్నుంచి ఎవరో నిరాసక్తంగా అడిగారు.

చెప్పాడు.

"ఏమో తెలీదు," అంటూ ఫోన్ పెట్టెయ్యబోయింది.

"డోన్ట్ డిస్కనెక్ట్!" గొంతు హెచ్చించి అరిచాడు. "ఇది ఢిల్లీ నుంచి లైటినింగ్ కాల్ అని మీకు తెలుసు. అయినా అంత నిర్లక్ష్యంగా ఎలా పెట్టెయ్యగలుగుతున్నారు?"

"సులోచన అన్న పేరు గలవారెవ్వరూ ఇక్కడ లేరు."

చిరాకూ, కోపమూ మిళితమైన స్వరంతో, "ఆ అమ్మాయి మీ ఎక్ఛేంజిలో ఎనిమిది సంవత్సరాలు

పైగా పని చేస్తోంది. మీ సెక్షన్ కాకపోవచ్చు. కానీ ఇది చాలా ముఖ్యమైన విషయం. తోటి ఆపరేటర్‌కి ఈ మాత్రం సాయం చేయలేని మీరు, మీకు అవసరం వచ్చినప్పుడు ఇంకొకరు సహాయం చేస్తారని ఎలా అనుకొంటారు? అసలు టెలిఫోన్ ఆపరేటర్ అంటేనే సహనానికి పెట్టింది పేరని అందరూ అనుకుంటారు. అటువంటిది కనీసం పక్కవాళ్లనైనా అడక్కుండా ఇంత నిర్లక్ష్యంగా ఆమె ఎవరో తెలీదు అని ఎలా చెప్పగలుగుతున్నారు?''

అతడి మాటలు ఆమె మీద పని చేసినట్టున్నాయ్. పక్కవాళ్లనెవరినో అడగటం వినిపించింది. ఏవో మీటలు నొక్కిన శబ్దం. తరువాత కొంచెంసేపటికి ఎవరో లైన్‌లోకి వచ్చిన శబ్దం.

''హల్లో! సులోచన హియర్.''

*

ధడ ధడా శబ్దం చేసుకుంటూ మోటార్ సైకిల్ తారురోడ్ల గుండా వెళ్తోంది. రోడ్డుకి ఇటూ అటూ చూసుకుంటూ జేమ్స్ ముందుకు కదులుతున్నాడు. ఫియట్ కారున్న ఇళ్లయితే చాలా ఉన్నాయ్‌కానీ చాలా గ్యారేజిలు మూసి ఉన్నాయి. అందులో టయోటా కారు ఉన్నదో లేదో తెలీదు. ఫియట్ ఉన్న ప్రతి ఇంటికీ వెళ్లి, 'మీకు టయోటా ఉందా? ఉంటే మీ ఇంట్లో ఇరవై ఏళ్ల అమ్మాయి ఎవరైనా ఉందా?' అని ప్రశ్నిస్తే దేహశుద్ధి తప్పదు.

ఒక ఇంటి ముందు టయోటా కనిపించింది. కానీ దాంతోపాటు చాలా కార్లున్నాయి. పైగా ఇంటి ముందు షామియానా వేసి ఉంది. చాలామంది జనం ఉన్నారు.

దాటి వెళ్లిపోయాడు.

దాదాపు అయిదు నిముషాలు గడిచాక మరో టయోటా కనబడింది. పోర్టికోలో అది గాక గ్యారేజీలో మరో కారు ఉన్నట్టు తలుపు సందుల్లోంచి తెలుస్తోంది. అది ఫియట్‌లాగే ఉంది.

ఇంటి చుట్టూ రెండుసార్లు రౌండ్లు కొట్టి జేమ్స్ లోపలికి ప్రవేశించాడు. గేటు లోపల గూర్ఖా కూర్చునే గార్డ్-ప్లేస్ ఉంది. లోపలికి వస్తున్న మోటార్ సైకిల్ని చూసి గూర్ఖా లేచాడు. అప్పుడే అనుకోని ఒక సంఘటన ఒకటి జరిగింది.

*

''నేను రేవంత్‌ని. ఢిల్లీ నుంచి మాట్లాడుతున్నాను. మీతో కొద్దిగా అవసరం వచ్చింది.''

''చెప్పండి.''

''ఆ అమ్మాయిది సర్వోదయా కాలనీ. దాంతో ఆ అమ్మాయి ఫోన్ నెంబరు కనుక్కోవచ్చా?''

ఈ విషయానికై అంత దూరం నుంచి అతను ఫోను చెయ్యటం ఆశ్చర్యం కలిగించినా, కప్పిపుచ్చుకుని, ''ఎలా?'' అని అడిగింది.

ఈ తిరుగు ప్రశ్నని అతడు ఊహించలేదు. తెల్లబోయి, ''ఏరియా తెలుస్తే ఫోన్ నెంబరు కనుక్కోలేమా?'' అన్నాడు.

''మా దగ్గర రెండు రకాల వివరాలు ఉంటాయి. ఒకటి: పేరు చెప్తే నెంబరు చెప్పటం. రెండు: నెంబరు చెప్తే అడ్రసు చెప్పటం. అంతే తప్ప ఏరియా చెప్తే ఫోన్ నెంబరు చెప్పలేం. ఎందుకంటే ఒక లొకాలిటీలో ఫోన్లన్నీ పక్క పక్క నెంబర్లే అయి ఉండవు.''



"ఆ అమ్మాయి పేరు 'ఆర్' తో మొదలవుతుంది."

"R తో మొదలయ్యే పేర్లు డైరక్టరీలో వెయ్యికి తక్కువ ఉండవు."

"అసలా ఫోన్ అమ్మాయి పేరు మీద ఉండకపోవచ్చు కూడా," తనకి తానే సమాధానం చెపవికున్నట్టు అన్నాడు.

"మరేం చేద్దాం," అడిగిందామె.

రేవంత్ వెంటనే జవాబు చెప్పలేదు. గెడ్డం గోక్కున్నాడు. ఏమీ తోచలేదు. జేమ్స్ ఈపాటికి ఆ కాలనీలో తిరుగుతూ ఉండి ఉంటాడు. కానీ విసిరేసినట్టు ఉండే ఆ కాలనీలో అతడు ఆమెని ఎలా కనుక్కో గలడు?

"హల్లో!"

అతడు తెప్పరిల్లి, తన సూచన కోసం ఆమె ఎదురుచూస్తూ ఉందని గుర్తొచ్చి, "సరే సులోచనా. బహుశా మనమేమీ చెయ్యలేం అనుకుంటా... థ్యాంక్యూ," అని ఫోన్ పెట్టేసేడు.

సెక్రటరీ వాచీ చూసుకుని, 'మనం ఇంక వెళ్లనక్కర్లేదు. టైమ్ అయిపోయింది," అన్నాడు. అప్పుడు పావు తక్కువ మూడు కావొస్తోంది.

"ఆరు మూడయినా, మూడు ఆరయినా ఈ రోజు సాయంత్రం లోపులో నేను అక్కడ ఉండి తీరాలి. తాళాలు నాకివ్వండి. నేను డ్రైవ్ చేస్తాను."

బ్రీఫ్‌కేస్ కార్లో పెట్టి స్టీరింగ్ ముందు కూర్చున్నాడు.

మలుపుల్లో తిప్పినపు4డు వచ్చిన కీచుమన్న ధ్వని లోపల కూర్చున్న వారికి వినిపించే లోపులో మరో మలుపు దగ్గిరికి చేరుకునేటంత వేగంతో నడిచిన ఆ కారుని ఢిల్లీ 'జనపథ్' వీధుల్లో ఆ రోజు చాలామంది గుర్తుపెట్టుకున్నారు. విమానాశ్రయానికి చేరుకునే సమయానికి చిట్టచివరి వెయిటింగ్ లిస్టు మెంబరుకి టిక్కెట్టు ఇవ్వడం జరుగుతోంది.

సెక్రటరీ పరుగెత్తుకెళ్లి బోర్డింగ్ కార్డు తీసుకున్నాడు. అది తీసుకుంటే ప్రయాణం నిశ్చయమైపోయినట్టు. అయినా రేవంత్ ఏమీ సంతోషంగా లేడు. తను ఓడిపోతున్నానని అతడికి తెలుస్తోంది.

ఆ చీకట్లో మినుకు మినుకుమనే ఆశ జేమ్స్ ఒక్కడే!

*

"అతడిని లోపలికి పంపించు," అంటూ గంభీరంగా ఒక కంఠం వినబడటంతో గూర్ఖా, జేమ్స్ ఇద్దరూ తలతిప్పి చూశారు. బాల్కనీలో ఒక ముసలతను నిలబడి ఉన్నాడు. వయసులో పెద్దవాడయినా బలంగా, ధృఢంగా ఉన్నాడు. అప్పటికి అయిదు నిముషాల నుంచీ జేమ్స్‌కీ, గూర్ఖాకీ వాగ్వివాదం జరుగుతూ ఉంది. ఇంటి యజమాని పిలుపుతో గూర్ఖా వైపు గర్వంగా చూసి, జేమ్స్ అటువైపు నడిచాడు. ఇద్దరూ ఇంటి లోపలికి ప్రవేశించారు.

"ఎవరు నువ్వు? ఏం కావాలి?"

"రామాపురం కాన్వెంట్ ఓల్డ్ బాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌ని. పాత విద్యార్థులం అందరం కలసి ఒక సాంస్కృతిక సభ ఏర్పాటు చెయ్యాలని అనుకుంటున్నాం. దానికోసం రమ్యగారిని కూడా ఆహ్వానిద్దామని వచ్చాను."

"రమ్య ఎవరు?"

జేమ్స్ ఒక్కక్షణం తెల్లబోయాడు. వెంటనే సర్దుకుని, "ఈ ఇల్లు కాదా? సర్లెండి. ఈ లోకాలిటీలోనే ఉంటుందని ఎవరో చెప్పారు. వెతుక్కుంటూ వస్తున్నాను," అని బయటికి రాబోయేడు.

"ఓహో! రమ్య సంగతా నువ్వు అడిగేది."

బులెట్ తగిలినవాడిలా జేమ్స్ వెనుదిరిగాడు. ఆతృతని అతి కష్టంమీద అణుచుకుని, "అవునండీ. ఉన్నారా?" అని అడిగాడు.

"అమ్మాయ్," బిగ్గరగా పిలిచాడాయన లోపలికి చూస్తూ.

"ఏం డాడీ," లోపల ఎక్కడినుంచో సన్నగా వినిపించిందో కంఠం.

జేమ్స్ ఉద్వేగాన్ని ఆపుకోలేకపోతున్నాడు.

"లోపలికి రావోయ్," అంటూ ఆయన మరో గదిలోకి తీసుకెళ్లాడు. వెంటిలేషన్ కూడా లేక లోపల చాలా చీకటిగా ఉంది.

లోపలికి ప్రవేశించగానే వెనుక నుంచి చిన్న నవ్వు వినిపించి జేమ్స్ చప్పున వెనక్కి తిరిగాడు. అప్పటికే ముసలాయన బైట తలుపు గడియ వేసేసేడు.

"ఇంటి ముందు రెండుసార్లు అటూ ఇటూ తిరిగినప్పుడే అనుమానం వచ్చింది. నువ్వు నన్ను మోసం చెయ్యలేవబ్బాయ్," అని బైట్నుంచి వినబడింది.

*

"మీరు అదోలా ఉన్నారు. అఫ్కోర్స్... ఆటలో గెలుపూ, ఓటమీ రెండూ సమానమే. అది మీకూ తెలుసు కదా!" అన్నాడు సెక్రటరీ.

"అటువంటిదేమీ లేదు," రేవంత్ జవాబిచ్చాడు.

"మరి? మా ఆతిధ్య లోపమా?"

రేవంత్ కంగారుపడి, "అబ్బెబ్బె. మీరా ఆలోచనే రానివ్వకండి," అని ఆగి, నెమ్మదిగా "... ఒక టెలిఫోన్ నెంబరు కనుక్కునే గొడవలో ఉన్నాను నేను," అన్నాడు.

"గొడవేమిటి? మీకు టెలిఫోన్ డిపార్టుమెంట్‌లో ఏదైనా పని కావలిస్తే చెప్పండి. నేను పనిచేసేది అందులోనే," అన్నాడు.

"ఉహు... అటువంటి పని కాదులెండి," అంటూండగా చప్పున వెన్నెల్లో ఆడపిల్ల మాటలు గుర్తొచ్చాయి.

'టైప్ ఇన్‌స్టిట్యూట్ వాడు ఎలానూ అక్కడే ఉంటాడు కాబట్టి మీరు ముందు నా గురించి టాక్సీ వాడిని అడగాల్సింది. చేతిలో ఉన్న ఒక పక్షిని వదిలి పొదలో ఉన్న రెండు పక్షుల గురించి ప్రయత్నించే వాళ్లు అంత తెలివైనవాళ్లు కారు. అలాంటి వారిని అమ్మాయిలు మెచ్చుకోరు కూడా.'

"టెలిఫోన్స్‌లో ఏ డిపార్ట్‌మెంట్ మీది?"

"అకౌంట్స్."

రేవంత్ హతాశుడయ్యాడు. అయినా ప్రయత్నం వదల్లేదు. "మీ డిపార్ట్‌మెంట్‌లో కొన్ని వివరాలు కావాలి. ఎవరైనా చెప్పగలరా?"

"ఎప్పుడు?"

"ఇప్పుడే."

అంతలో మైకులో, "ఐ.సి. 306. సెక్యూరిటీ చెక్ వెళ్లుటకు ఇది ఆఖరి పిలుపు," అని ప్రకటన వినబడింది. బోర్డింగ్ స్లిప్స్ ఇచ్చే కౌంటరు మూసేసేరు. ప్రయాణీకులు విమానం వైపు నడుస్తున్నారు.

"ఇప్పుడా?"

"ఇప్పుడే."

"కానీ మిస్టర్ రేవంత్..." అంటూ ఏదో చెప్పబోతూన్న అతడిని ఆపుచేసి, "ఆపరేషన్స్ సైడ్ ఎవరైనా తెలిసి ఉంటే చెప్పండి" అని అడిగాడు రేవంత్.

"వెంకటేశ్వర్రావని, మన తెలుగువాడే. అసిస్టెంట్ ఇంజనీరు."

"అతడి నెంబరు?"

సెక్రటరీ చెప్పాడు.

"రండి. ఫోన్ చేద్దాం."

'నిశ్చయంగా ఇతడికి మతి భ్రమించి ఉండాలి,' అనుకున్నాడు సెక్రటరీ. అది పట్టించుకోకుండా రేవంత్ పబ్లిక్ బూత్ వైపు వడిగా నడిచాడు. విమానంలో ప్రయాణీకులు సీట్లలో కూర్చున్నారు. బెల్టులు బిగించుకోమని సూచిస్తూ లైటు వెలుగుతోంది. మరోవైపు సామానులు కార్గోలో పెట్టడం పూర్తయింది.

సెక్రటరీ ఫోన్‌కి వెంకటేశ్వర్రావు లైన్లోకి వచ్చాడు. రేవంత్‌ని ఫోన్‌లోనే క్లుప్తంగా పరిచయం చేసి, రిసీవరు రేవంత్‌కి ఇచ్చాడు. రేవంత్ తనకి కావల్సిన విషయం చెప్తూ, "టెలిఫోన్ డిపార్ట్‌మెంట్‌కి 'లొకాలిటీవైజ్' పుస్తకం లేకపోవటం ఏమిటి? ఉదాహరణకి ఒకచోట రోడ్డు మరమత్తు జరుగుతూ ఉందనుకోండి. టెలిఫోన్ వైర్ల కట్టలో కొన్ని వైర్లు తెగిపోయినయ్. ప్రతి కష్టమరూ ఫిర్యాదు చేసేవరకూ మీరు వాటిని బాగుచెయ్యరా?"

"చేస్తాం."

"అలా చెయ్యాలంటే మీకు ఏయే లొకాలిటీలో ఏయే నెంబర్లు ఉన్నాయో తెలియాలి కదా?"

"తెలియాలి మిస్టర్ రేవంత్. లాజిక్‌కి సంబంధించిన చాలా సున్నితమైన ప్రశ్న. నిజానికి ప్రతీ ఎక్స్ఛేంజీ ఇటువంటి పుస్తకం వ్రాసి పెట్టుకోవాలి. కానీ జూనియర్, అసిస్టెంట్ ఇంజనీర్ల నిర్లక్ష్యం వల్ల ఎవరూ వీటిని అప్-టు-డేట్‌గా ఉంచుకోరు. ఒకే లొకాలిటీ నుంచి పది ఫిర్యాదులు వస్తే ప్రతిదాన్నీ విడివిడిగా పరీక్షించి, ఆ తరువాతే ముఖ్యమైన వైరు తెగిపోయిందనే నిర్ణయానికి వస్తారు తప్ప, ఆ పది ఫోనులూ ఒకే ఏరియాలో ఉన్నవన్న విషయం తెలుసుకోరు. ఇది కేవలం మా నిర్లక్ష్యం."

"అలా కాకుండా రిజిష్టర్లు పెట్టుకునేవాళ్లు ఎవరైనా ఉన్నారా?"

"నూటికి ఒకటి రెండు ఎక్స్ఛేంజిలు ఉంటాయి."

రేవంత్ దేవుణ్ణి ఎప్పుడూ ప్రార్థించలేదు. అటువంటిది ఆ క్షణం ప్రార్థించాడు. 'సర్వోదయా కాలనీ ఉన్న టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఆ రెండిటిలో ఒకటి అయ్యేలా చెయ్యి దేవుడా,' అని.

*




పైలెట్ వచ్చి కాక్‌పిట్‌లో కూర్చున్నాడు. ప్రయాణీకులు విమానం లోపలికి వెళ్లటానికి అమర్చిన నిచ్చెన తొలగింపబడుతోంది. తలుపులు వేసెయ్యడానికి ఎయిర్ హోస్టెస్‌లు ఆయత్తమవుతున్నారు. గ్రాండ్ కంట్రోలర్ వాకీ-టాకీలో సూచనలు ఇస్తున్నాడు.

చేతిలో ఉన్న బోర్డింగ్ స్లిప్‌ను అప్పటికి నాలుగు సార్లు లెక్క పెట్టిన ఆఫీసర్ అనుమానంగా కౌంటర్‌తో పరిశీలించి చూసుకున్నాడు. ఎన్నిసార్లు చూసినా ఒకటి తేడా వస్తుంది.

ఈ విషయం పైలట్‌కి తెలియజేయబడింది. ఎయిర్‌హోస్టెస్‌లు పయాణీకుల్ని లెక్క పెట్టారు. మళ్లీ ఒకటి తేడా.

పైలెట్ అరవిందఘోష్‌కి టైమ్ అంటే చాలా ప్రీతి. రెండు గంటల ప్రయాణాన్ని గంటన్నరలో ముగించి, చివాట్లు తింటూ ఉంటాడు. ఎప్పుడెప్పుడు గమ్యంచేరి హోస్టెస్‌ని తీసుకెళ్లి విందు ఆరగిద్దామా అని తొందరగా ఉంది. ఈ ఆలస్యానికి విసుగ్గా కాక్‌పిట్ లోంచి బైటకు వచ్చాడు.

విమానాశ్రయపు అన్ని మైకుల్లోంచి ప్రయాణీకుడి మిస్సింగ్ సంగతి చెప్పబడుతోంది. కావల్సిన ప్రయాణీకుడు మాత్రం ప్రభుత్వం అంగవైకల్యం ఉన్న వారి కోసం ఏర్పాటు చేసిన ఫోన్ నుండి STDలో సులోచనతో మాట్లాడుతున్నాడు.

సమయం మూడు గంటలా అయిదు నిముషాలు అయింది.

*

జేమ్స్‌కి ఏం చెయ్యాలో తెలియలేదు. రేవంత్ ఈపాటికి ఢిల్లీ నుంచి బయల్దేరి ఉంటాడు. తనేమో కారణం తెలియకుండా ఇలా ఇరుకు గదిలో

ఇరుక్కు పోయాడు. జేమ్స్‌బాండ్‌లా కిటికీలోంచి బైట పడదామంటే ఉన్నవి ఇనుప ఊచలాయె. వెంటిలేటర్ లాంటిది ఏమీలేదు.

అతడు ఇలా కొట్టుమిట్టాడుతూ ఉండగా, బైట తలుపు తీస్తున్న ధ్వని వినిపించింది. జేమ్స్ ఆరు అడుగుల ఎత్తు. బలిష్టమైన చేతులు. వాటి దెబ్బకి ఎంతటి బలమైన బుర్రయినా రామకీర్తన పాడాల్సిందే. అందులోనూ ముసలాయనిది బట్టతల. ముసలాడి తల బద్దలు కొడ్దామని తలుపు చాటున జేమ్స్ రెడీ అయ్యాడు. అయితే తలుపు తీసుకుని లోపలికి వచ్చిన తలకి పూలు ఉండటంతో సందర్గించాడు.

ఈ లోపులో కనకాంబరం పూలున్న ఓ అమ్మాయి లోపలికి వచ్చింది.

*

రేవంత్ సులోచనతో, "క్విక్. టైమ్ లేదు. డైరెక్టుగా వెళ్లి ఇంజనీర్ని కలుసుకోండి. లొకాలిటీవైజ్ MDF రిజిష్టర్ అంటారు దాన్ని. మెయిన్ డిస్ట్రిబ్యూషన్ ఫ్రేమ్ రిజిష్టర్. అది వాళ్ల ఆఫీసులో ఉంటే మన పని సానుకూలపడినట్టే. ఎలాగో ఒకలా దాన్ని సంపాదించండి. మీకుగానీ నెంబరు దొరికితే ఎయిర్‌పోర్టుకి వర్తమానం పంపండి. వాళ్లు నాకు చెపుతారు. ఇదంతా అయిదింటిలోపే జరగాలి. అయిదు దాటితే మనం ఓడిపోయినట్టే," అంటూ ఫోన్ పెట్టేసి, బ్రీఫ్‌కేస్ పట్టుకుని సెక్యూరిటీ వైపు పరుగెత్తాడు.

"నేనే ప్రయాణీకుణ్ణి. నాకోసమే మీరు మైక్‌లో చెబుతున్నది," అంటూ అక్కడ బ్రీఫ్‌కేస్ విప్ప బోయాడు. ముందు విస్తుబోయి, తరువాత కోపంగా ఏదో అనబోతున్న చెకింగ్ ఇన్స్‌పెక్టర్, రేవంత్ చేతి లోంచి తన చేతిలోకి వచ్చిన పదిరూపాయల కాగితాన్ని చూసి నోరు మూసుకుని, బ్రీఫ్‌కేస్ పరీక్ష చేయ కుండానే, "వెళ్లండి సార్. ఇప్పటికే ఆలస్యం అయింది," అన్నాడు.

అక్కణ్నుంచి విమానం వరకూ ఫుట్-బాల్ ఆట గాడిలా వేగంగా పరుగెత్తాడు. చెయ్యవలసిన ఆలస్యం చెయ్యాల్సిన ఆలస్యం అంతా చేసి చివరి నిముషంలో గాలిలా దూసుకువస్తున్న రేవంత్‌ని 'క్రూ' అంతా విచిత్రంగా చూసింది. విమానం ఇంతసేపూ ఎందుకు కదల్లేదో తెలియక విసుక్కుంటున్న ప్రయాణీకులు, అప్పుడే ప్రవేశిస్తున్న రేవంత్‌ని చూసి ప్రధానమంత్రి కొడుకేమో అనుకున్నారు.

"బోర్డింగ్ స్లిప్ తీసుకుని, ఇంతసేపూ ఎక్కడికి వెళ్లారు?" కోపంగా అడిగింది హోస్టెస్.

కూర్చొని బెల్టు బిగించుకుంటూ చెప్పాడు రేవంత్, "టాయ్‌లెట్‌కి."

*

"మమ్మల్ని క్షమించాలి," తలుపులు పూర్తిగా తీస్తూ అన్నదా అమ్మాయి. "డబ్బు బ్లాకులో సంపాదించి సంపాదించీ నాన్నగారికి పిచ్చిపట్టింది. అనుమాన పరిస్థితిల్లో ఎవరు తచ్చాడినా, వాళ్లు ఇన్‌కంటాక్స్ వాళ్లో, సి.బి.ఐ. వాళ్లో అనుకుంటూ ఉంటారు. మీరు అన్యథా భావించకండి."

"ఆయనెక్కడున్నారు ఇప్పుడు?"

"సెడెటివ్ ఇచ్చాను. నిద్రపోతున్నారు."

ఆరడుగుల జేమ్స్ నవ్వి, "నేను సి.బి.ఐ. కాదని మీకు నమ్మకం ఏమిటి?" అన్నాడు.

ఆ అమ్మాయి కూడా నవ్వి, "అవ్వనివ్వండి! ఏదో నవలలో ఇలాటి సంఘటనే జరుగుతుంది."

అతడు ఆమెవైపు సాలోచనగా చూశాడు. మనసులో భావాల్ని నిష్కల్మషంగా చెప్పగలిగే ఫాస్ట్‌నెస్‌కు అలవాటు పడ్డ ఆ కాలేజీ అమ్మాయి కళ్లల్లో 'మనం స్నేహితులవుదామా,' అన్న ఆఫర్ కొట్టొచ్చినట్టు కనబడుతోంది.

మామూలు పరిస్థితుల్లో అయితే, అతడు తన పద్ధతిలో పేరూ, వివరాలూ చెప్పి ఆమెను కూడా అడిగి, 'మళ్లీ ఎప్పుడు కలుసుకుందాం,' వగైరా పరిచయాన్ని పెంపొందించుకునే ప్రతిపాదనలు చేసేవాడు. దానికి మొదటి మెట్టుగా ఇప్పుడు కూడా అడుగు ముందుకు వేశాడు. అమ్మాయి దగ్గరైంది.

అంతలో... క్రితం రాత్రి భార్య తాలూకు దగ్గరితనం జ్ఞాపకం వచ్చింది. ఏదో ఇబ్బంది. దానికి నిర్వచనం లేదు. అడుగు వెనక్కి వేసి, "మీకు ఈ లొకాలిటీలో రమ్య అనే అమ్మాయి తెలుసా?" అని అడిగాడు.

ఇంకేదో అడుగుతాడనుకున్నవాడు ఈ ప్రశ్న అడిగేసరికి ఆమె విస్మయం చెందింది. "రమ్యా?"

"వాళ్లకి టయోటా కారుంది. ఫియట్ కూడా."

"అవతలి వీధిలో... ఆఁ... ఆఁ... ఒకమ్మాయి ఉంది. నిజమే. టయోటాలో చూశాను."

. ఆ ఇంటి దగ్గరే అతడు చాలా కార్లనీ, షామియానీ, జనాన్ని చూశానని జేమ్స్‌కి జ్ఞాపకం వచ్చింది. అతడు వడివడిగా బైటకి వెళ్లటానికి అడుగులు వేస్తోంటే తటపటాయిస్తూ ఆమె అడిగింది.

"మళ్లీ కలుద్దామా?"

అతడు అమ్మాయిల్ని ముందు అడిగే ప్రశ్న ఇది. ప్రస్తుతం పెళ్లనే పేరుతో సులోచన కొత్తగా ఏదో నేర్చుతోంది. దాన్ని ప్రేమ అనటానికి అహం అడ్డొస్తుంది కానీ, అడుగు ముందుకు వెయ్యటానికి మాత్రం ఏదో అడ్డుపడుతోంది.

నవ్వేసి మోటార్ సైకిల్ దగ్గరికి పరుగెత్తాడు.

నమ్మిన సిద్ధాంతాన్ని మనస్ఫూర్తిగా అమలు జరపగలిగేవాళ్లు ఈ ప్రపంచంలో చాలా తక్కువ మంది ఉంటారు. ప్రపంచం లోతుగా విశ్లేషించకుండా వీళ్లకి చెడ్డవాళ్లనే ముద్ర వేస్తుంది.

సిద్ధాంతంలో లాజిక్‌నని వదిలేసి, చెడుని పట్టుకుని. 'కేవలం' వాళ్లు తమలా ఆలోచించటం లేదని.

*

టెస్ట్ డెస్క్ రూమ్. పదిహేను అడుగుల ఎత్తున్న పానెల్స్ నిలువుగా అమర్చబడి ఉన్నాయి. నాలుగు ఎయిర్ కండిషనర్లు ఆ గదిని చల్లగా ఉంచుతున్నాయి.

భూమిలోంచి పొడుచుకు వచ్చిన ఇనపగొట్టాలు ఆ పానెల్స్‌లోకి చొచ్చుకుపోయి ఉన్నాయి. వాటిలోంచి వేల సంఖ్యలో వైర్లు బయటకొచ్చి చెట్టుకొమ్మల్లా విడిపోయి, వేరువేరు ప్రదేశాల్లో ఇమిడిపోయాయి. ఆ అమరిక పానెల్‌కి కుడివైపు 'లొకాలిటీ' పద్ధతిలోనూ, ఎడమవైపు 'న్యూమరికల్' పద్ధతిలోనూ ఉంది. ఒక్కొక్క వైరూ ఒక్కొక్క ఫోన్‌కి కనెక్షను.

నలుగురైదుగురు యువకులు ఫోన్ల దగ్గర కూర్చొని, నిర్విరామంగా వస్తూన్న ఫిర్యాదుల్ని వ్రాసుకుంటున్నారు. పానెల్‌కి ఒకవైపు ఏయే వైరు ఏ ఫోను తాలూకుదో నెంబర్లు వేసి ఉన్నాయి.

11000 నుంచి 11100 వరకూ; 11101 నుంచి 11200 వరకూ... అలా.

సులోచన తననితాను పరిచయం చేసుకుని, తనకి కావాల్సిన పుస్తకం గురించి ఇంజనీర్‌ని అడిగింది. ఎవరూ అడగని ఆ పుస్తకం గురించి ఓ ఆపరేటర్ అడగటం చూసి, ఆశ్చర్యపోయినా, "అటువంటి రిజిష్టరు నేను వచ్చాక ఈ మధ్యనే వ్రాయటం మొదలుపెట్టాం," అంటూ గర్వంగా చెప్పాడు.

పుస్తకం ఉన్నదనేసరికి, ఆమె గుండె వేగంగా కొట్టుకోసాగింది. "నాకోసారి ఇస్తారా?"

అదేమీ సీక్రెట్ పుస్తకం కాదు. అడుగుతున్నది కూడా తమ సంస్థ ఉద్యోగినే. అతడు డ్రాయరులోంచి ఆ పుస్తకాన్ని తీసి ఇస్తూ, "సాధారణంగా చాలా ఎక్సేంజిల్లో ఈ పుస్తకాన్ని ఉంచరు. దీని ప్రాముఖ్యత చాలామందికి తెలీదు. ఒక లొకాలిటీలో..." అంటూ చెప్పుకుపోతున్నాడు. ఆమె వినటం లేదు. వణికే వేళ్లతో ఒక్కొక్క పేజీయే తిప్పసాగింది.

ఆ రిజిష్టరు ఇంకా పూర్తిగా వ్రాసిలేదు. కొన్ని రోజుల క్రితమే మొదలు పెట్టినట్టు ఉంది. కొన్ని ఏరియాలు లేవు. తనకి 'కావల్సిన ఏరియా' ఉందా లేదా అని తడబడే చేతులతో ఆమె ఒక్కొక్క పేజీ చూడసాగింది. సంతోష్ నగర్... సమీర్‌పురా... సంగత్‌పేట... ఆ తరువాత కనబడింది... సర్వోదయా కాలనీ...!

# తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# పదేళ్ల లోపు పిల్లల కోసం తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2025

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) తెలుగు భాష సంరక్షణ, పరివ్యాప్తి కోసం కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో కలిసి బాల సాహిత్యాన్ని ప్రోత్సహించడం కోసం **పదేళ్ల లోపు పిల్లల కోసం తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు – 2025**కి రచనలు ఆహ్వానిస్తోంది.

**పుస్తకం:** పుస్తకం (1/4 క్రౌన్ సైజు, 18×24 సెం.మీ.) ఇన్నర్ టైటిల్, ఇంప్రింట్ పేజీతో సహా 24 పేజీలు (పోర్ట్రేట్ లేదా ల్యాండ్‌స్కేప్‌లో) ఉండాలి, అదనంగా కవర్ పేజీలు ఉంటాయి.

**కథాంశం:** ఒక్కొక్క పేజీలో 10–12 వాక్యాలకు మించి ఉండకూడదు. కథ చదవటానికి సరదాగా, హాయిగా ఉండాలి; తమాషాగా అనిపించాలి. తల్లిదండ్రులు లేదా అన్న, అక్క చిన్న పిల్లలకు చదివి వినిపించేలా కూడా పుస్తకం ఉండవచ్చు. నీతి కథలు, జానపద కథలు, జంతువుల కథలు కాకుండా సమకాలీన వాతావరణం, అంశాలతో కథ ఉండాలి. పిల్లలలో పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించేలా పుస్తకం ఉండాలి.

రచనతో పాటు కథ తమ సొంతమని, ఇంతకు ముందు ఏ రూపంగానూ ప్రచురితం కాలేదన్న హామీ పత్రాన్ని జత చేయాలి. కలం పేరు ఉపయోగించే వాళ్లు అసలు పేరుతో హామీ పత్రాన్ని ఇవ్వాలి.

కథ, బొమ్మలు ఒకరే రాయ, గీయవచ్చు. లేదా కథ రాసేవాళ్లు, బొమ్మ వేసేవాళ్లు ఒక బృందంగా పని చెయ్యవచ్చు. కథ మాత్రమే రాయగలిగి, బొమ్మలు వేసేవాళ్లు తెలియని వాళ్ల విషయంలో, ఆ కథ ఎంపికైతే బొమ్మలు వేయించే బాధ్యత మేం చేపడతాం.

**ప్రక్రియ:** ఇది 2 దశలలో ఉంటుంది :

**దశ–1:** మొత్తం కథ, నమూనా బొమ్మలు మాకు 2025 మార్చి 31 లోపల అందచెయ్యాలి. ఈ దశలో ఎంపికైన కథలు రెండవ దశలోకి వెళతాయి.

**దశ–2:** ఈ దశకి సుమారు 5 కథా అంశాలను ఎంపిక చేస్తాం. ఒక పుస్తకానికి కథ రాసిన వారికి, బొమ్మలు వేసిన వారికి పదిహేను వేల రూపాయల చొప్పున పారితోషికం ఇస్తాం. ఒకవేళ ఆశించిన స్థాయిలో రచనలు రాకపోతే 5 కంటే తక్కువ కథలను ఎంపిక చేస్తాం. 2025 మే 31 లోపల బొమ్మలతో పూర్తి చేసి, ముద్రణకు సిద్ధంగా ఉన్న పుస్తకాన్ని అందజేయాలి. ఈ పుస్తకాలన్నింటినీ తానా – మంచి పుస్తకం కలిసి 2025 జులై నాటికి ప్రచురిస్తాం. కథ, బొమ్మలపై కాపీరైటు ఆయా రచయితలు, చిత్రకారులకే ఉంటాయి.

**మరిన్ని వివరాలకు : కె. సురేష్ – 99638 62926 & వాసిరెడ్డి నవీన్ – 98493 10560** సంప్రదించండి.

* నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. వివాదాలన్నింటినీ మేరీల్యాండ్ స్టేట్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

రచనలు పంపించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**

Email: info@manchipustakam.in

| | | | |
|---|---|---|---|
| **నిరంజన్ శృంగవరపు** | **కన్నెగంటి చంద్ర** | **జంపాల చౌదరి** | **కె. సురేష్** |
| తానా అధ్యక్షులు | తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్ | కార్యక్రమ నిర్వాహకులు | మంచి పుస్తకం |





వంశీ
ప్రయాణిక జ్ఞాపకాలు

# లాంచీలో బాపు రమణ



పోడిపిరెడ్డి వీరాస్వామిగారు సందకాడే పంపించేసిన ఝాన్సీరాణి లాంచీని ఎప్పుడూ లంగరేసే లాంచీల రేవులో గాకుండా పుష్కరాల రేవులోకి తీసుకొచ్చి అక్కడ లంగరెయ్యమన్నారు సీతారావుడు (బి.వి.ఎస్ రామారావు) గారు.



నెంబర్ వన్ సరంగుల్లో ఒకడైన బోరసత్యం, అతనికి అసిస్టెంటుగా మెండా ఏసురాజూ వచ్చేరు. ఈసారి ఇంజను డ్రైవరుగా పాదం మంగరాజూ అతని అసిస్టెంటు హనుమంతూ దిగేరు. వెజిటేరియన్ వంటల్లో గోల్డ్ మెడలిస్టు సుందరంగారు అసిస్టెంట్లతో పాటు రిక్షాలో దిగిపోతా ఈ వారానికి కావల్సిన సామాన్లన్నీ లాంచీలో సర్దించేసుకున్నారు.

మడత మంచాలూ, పరుపులూ లాంచీకి కావల్సిన ఆయిలూ ఇలా అన్నీ చక్కగా సమకూరి నియ్యోలేదో చూసుకుంటుండగా కూరగాయల బుట్టలతో దిగిపోయిన శ్రీపాద పట్టాభిగారు వాటిని ఎదరాల్లో ఒబ్బిడిగా సర్దిస్తున్నారు.

దగ్గర్లోనే వున్న గుళ్లల్లో గంటలు మోగుతుంటే ఆ చీకట్లోనే వాచీ చూసుకుంటున్న సీతారావుడుగారికి ఆగిన అంబాసిడర్ కార్లోంచి దిగుతున్న బాపూ రమణా కనిపించేరు.

వాళ్లెక్కడానికి పడిచెక్క సరిచేయించిన సరంగు సత్యం వంగి దణ్ణం పెట్టేడు.

సుందరంగారిచ్చిన కాఫీ చప్పరించిన రమణ గారు, "పొద్దుటే మంచి కాఫీ ఇచ్చేరు బాగుంది, బాగుంది," అన్నారు.

మళ్లీ టైము చూసిన సీతారాముడు, "అంతా రెడీ అయితే బయల్దేరదాం," అనగానే ఇంజన్ స్టార్టవడం పడిచెక్కా, పలుపుతాడూ వెనక్కిలాగడంతో బయల్దేరినా ఝాన్సీరాణి ఐదు నిమిషాల్లో హెవ్‌లాక్ బ్రిడ్జి దాటేసింది.

టాప్ ఎక్కేసి, ఆ తెల్లవారిన వెలుగులో తల్లి గోదావరిని చూస్తున్న బాపుగారు పక్కనే వున్న రమణ గారితో, "సినిమాలో ఓపెనింగ్ షాట్ సీతారామాంజనేయుల మీంచి స్లోగా ట్రాలీ బేక్ చేద్దాం. దానిమీద బాలమురళీకృష్ణగారు పాడే... సాకీ," అన్నారు.

చల్లటి నీళ్లల్లో డుబ్ డుబ్ చప్పుళ్లు చేసుకుంటా ఆ ఝాన్సీరాణీ వెళ్తుంటే పైకొచ్చిన సుందరంగారు, "ఫలహారాలు ఇక్కడే ఏర్పాటుచేస్తానండి," అన్నారు.

"అలాగే ఏంటివ్వేళ?" అడిగేరు రమణ.



"గోదుమ ఉప్మా, పెసరట్టు... అల్లం బండ పచ్చడి బాగా కుదిరిందిలెండి."

"ఓహో," అన్నారు బాపు.

లాంచీ ముగ్గళ్ల రేవు దాటుతుంది. అది గమనించిన రమణ, "ఈ వూళ్లోంచి ముందుకెళ్తే శ్రీపాద సుబ్రమణ్యశాస్త్రిగారు చిన్నప్పుడున్న మునికొడవలి గ్రామం వస్తుందనుకుంటాను," అంటుంటే పైకొచ్చిన సీతారాముడూ, శ్రీపాద పట్టాభీ ఆలోచిస్తున్న రమణ గార్నేం డిస్టర్బ్ చెయ్యకుండా తలో మూలా చతికిలబడ్డారు.

లాంచీ గూటాల రేవులోకొచ్చేటప్పటికి కాస్త ఎండెక్కింది. ఒడ్డునే చాలా శుభ్రంగా కడిగి ముగ్గులెట్టిన రాములోరి గుడి. దిగెళ్లి దణ్ణమెట్టుకునొచ్చేక ఫలహారాలందివ్వడం మొదలెట్టేరు సుందరంగారు.

ఆ కార్యక్రమం అయ్యేకా బయల్దేరిన లాంచీ ఆ శీతాకాలం చలివెచ్చని ఎండలో అందంగా ఎగువకెళ్తుంది. రాయబోయే స్క్రిప్టు గురించే ఆలోచిస్తుంటే ఇంకా వాతావరణం అలాగిలాగని చెప్పడానికి లేనంత హాయిగా వుంది.

పట్టిసీమ రేవులో పనసకాయ పట్టుకుని నిలబడ్డ ఆ మనిషి దగ్గర్నించి అది అందుకున్న పట్టాభిగారు, "రాజమండ్రి వచ్చినప్పుడు కల్సి మాటాడ్తానని చెప్పు మీ కాపుగారికి," అంటా సుందరానికిస్తా, "మధ్యాహ్నం ఆవపెట్టిన పనసపొట్టు కూరకి," అన్నారు.

బయల్దేరిన ఝాన్సీరాణి పోలవరం వేపెళ్తుంది. కిందకి దిగి ఎదరాల్లోకొచ్చేసిన రమణగారు ఆలోచిస్తా మధ్యమధ్యలో బాపుగారితో డిస్కస్ చేస్తున్నారు.

వెనకున్న వంటగదిలో సుందరంగారు చేస్తున్న వంటల ఘుమఘుమలు గోదారంతా పరుచుకుపోతున్నాయి. పట్టాభి ఉల్లిపాయలు తరుగుతుంటే పప్పు పులుసులోకి ముక్కలు కోస్తున్నారు సీతారావుడుగారు.

గంటలు గడుస్తుంటే అంత హాయిగా, ఆనందంగా వుండడంతో ఏమాత్రం తెలీటంలేదు.

పురుషోత్తపట్నం, పోచమ్మగండి, పూడిపల్లి దాటుతుంటే వచ్చిన సుందరంగారు "ఎక్కడన్నా ఆపుతారా? లాంచీ వెళ్తున్నప్పుడే వడ్డించెయ్యమంటారా?" అన్నారు.

"వెళ్తున్నప్పుడే తినేద్దాం హాయిగా," అని బాపు గారనడంతో అన్నం కూరల గిన్నెల్తో వచ్చేసేడు సుందరంగారి అసిస్టెంటు.

హాయిగా భోజనాలయ్యేకా కాస్సేపు విశ్రాంతి. తర్వాత మళ్లీ పని మొదలు.

అలా కొన్ని గంటలు సాగేకా ఇలా సూర్యాస్తమయం అవుతున్నప్పుడే ఇంకో దిక్కునించి చంద్రుడు. ఆవేళ పౌర్ణమి. అది దృష్టిలో వుంచుకునే ఈ షెడ్యూల్ ప్లాన్ చేసేరు సీతారావుడుగారు.

అగ్రహారం రేవులో లాంచీ ఆగగానే ఆ చంద్రుడ్ని చూస్తా స్నానాలకి దిగేరు. అలా ఆ చంద్రకాంతిలో జలకాలాడి బయటికొచ్చేటప్పటికి ఇసకలో పరిచిన పరుపులు, వాటిమీద తెల్ల దుప్పట్లు, మోచేతులాన్చడానికి బాలిసాలు. ఇక్కడ్నించి మొదలైన మద్యం కార్యక్రమం. అప్పుడు కూడా కథ గురించే.

"ఒక చిన్న కేరెక్టరొచ్చిందోయ్. ఇలా మెరిసి అలా మాయమైపోయే గమ్మత్తైన కారెక్టరు. మాడా బాగుంటాడు దానికి," అన్నా రమణగారి ముక్కులకి అదే ఇసకతిప్ప మీద టెంపరరీగా కాపురాలుంటున్న జాలారివాళ్లు మట్టిదాకలో కాసుకుంటున్న చేపల పులుసు వాసన తగలడంతో సుందరంగార్ని పిల్చి, "వాళ్లు కాస్తున్న రెసిపీతోనే కాయండి పులుసు. చేపల ముక్క బదులు ఏ దొండకాయ ముక్కలో, బెండకాయ ముక్కలో వేస్తే ఆ రుచి రాదంటారా?" అన్నారు.

నవ్వేసిన సుందరం, "రాదు గదండీ," అన్నారు.

తాగేసిన ఒక జాలరి కుర్రోడు పెళ్లాన్ని కొట్టబోతే విసురుగా ఎదురుతిరిగినా పిల్ల చితగ్గొట్టేస్తుందాడ్ని.

వాళ్లని చూసి ఎంజాయ్ చేస్తా మందు కార్యక్రమం పూర్తి చేసినాళ్లకి పెట్రొమాక్స్ లైటు వెలుగులో అద్భుతమైన భోజనాలు.

ఆ వెన్నెల్లో వెళ్తున్నా గూటిపడవని చూసిన రవణగారు, "ఇదే అట్మాస్ఫియర్లో హీరో హీరోయిన్ల మధ్య బేక్‌గ్రౌండ్ సాంగ్ పెడదాం," అంటుంటే, "ఈ

టైములో కూడా వర్కైనా, కాస్సేపు ఎంజాయ్ చెయ్యం డోయ్," అంటున్నారు సీతారావుడుగారు.

*

మర్నాడు పొద్దుట కాలకృత్యాలూ, స్నానాలూ, ఫలహారాలు అయ్యేకా బయల్దేరిన ఝాన్సీరాణి ఎక్కడా ఆక్కుండా వెళ్తుంది. రమణగారి పని చాలా సీరియస్‌గా సాగుతుంది.

రాత్రికి వాళ్ల స్టే పాపికొండలకి ముందంటే ముందు తగిలే తాడివాడ రేవులో.

నిన్నటికంటే నలభై అయిదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన చంద్రుడ్ని చూస్తా హాయిహాయిగా స్నానాలు చేసి ఒడ్డెక్కిన వాళ్లకి విప్పిన మడత మంచాల మీద కనిపించాయా పరిచిన తెల్లటి పరుపులు.

గ్లాసుల్లో ఉన్న ద్రవంలో గోదారి నీళ్ల పోస్తుం డగా, "మనం వున్నది ఏ జిల్లా ఒడ్డు మీదా?" అడిగేరు బాపుగారు.

"తూర్పు గోదావరి జిల్లా," చెప్పాడు శ్రీపాద పట్టాభిగారు.

"మనకి ఎదురుగా కనిపిస్తున్న ఆ ఒడ్డు పశ్చిమ గోదావరి అంతేగదా?"

"అంతే... అంతే," అంటా నవ్వేసిన రమణగారు, "మా జిల్లా ఒడ్డు మీద కూర్చుని, మీ జిల్లా ఒడ్డుని చూస్తున్నాం," అన్నారు బాపుతో.

సరదా సరదాగా వాళ్లలా మాటాడుకుంటుంటే ఒక బస్తా నెత్తి మీద పెట్టుకునొచ్చినా మనిషి, "కూన వరం వెళ్లే లాంచీ వెళ్లిపోయిందా?" అంటే, ఎప్పుడో వెళ్లిపోయిందన్నాడా రేవులో మనిషి.

అది విని నేలమీద కూలబడిపోయినా మనిషి, "నేను అడివిలోపలెక్కడో వున్న మా ఊరి పాటిగుంట నించొచ్చేటప్పటి ఇంతసేపు పట్టింది. అయితే, వెళ్లిపోయిందన్న మాట కూనవరం సంతకెళ్లే లాంచీ?" అంటా చాలా ఇదయిపోతున్నాడు. ఎంత వెన్నెలైనా అతని ముఖం సరిగ్గా కనపడ్డంలేదుగానీ ఏడుస్తున్నట్టు న్నాడు.

"ఈ బస్తాలో ఏమున్నాయి?" అడిగారు బాపు.

"జీడి పిక్కలు," చెప్పేడా మనిషి.

"ఇవి సంతలో అమ్ముకుందామని వెళ్తున్నావా?"

అవునన్నట్టు తలూపేడు.

"దీని రేటెంతో మాకు చెప్పు మేం కొనేసు కుంటాం," అన్నారు బాపు.

"చెప్పు, బేరం ఆడకుండా డబ్బులిచ్చేస్తాం," అన్నారు రమణగారు.

అతను చెప్పిన డబ్బులిచ్చిన రమణగారు, "ఈ రాత్రికి మాతో భోజనం చేసెళ్లుగాని," అన్నారు.

చేతులెత్తి దణ్ణం పెట్టినా మనిషి, "మిమ్మల్నా గోదారితల్లే పంపింది బాబూ," అన్నాడు.

నవ్వేసిన బాపు, "అవును మనమంతా ఆ గోదారి తల్లి బిడ్డలం," అన్నారు.

*

మర్నాడు స్నానాలూ పలహారాలూ చేసి బయ ల్దేరుతుంటే ఆ తాడివాడ రేవులో వున్న జామిచెట్టు కాయలు కొందరు గిరిజన పిల్లలు కొయ్యడం చూసిన రమణగారు, "హీరోయిన్ ఇంట్రడక్షన్ ఆ పిల్లలా ఎగిరెగిరి పై కొమ్మమీద జామికాయ కోసే సీన్ పెడదాం," అంటుంటే దళసరి అట్లు, జీడిపప్పు కూరా పట్టుకొచ్చిన సుందరంగారు, "ఈ ఏరియాలో అల సందలు బాగా దొరుకుతాయి. వాటితో అట్లు వేసి రాత్రి ఆ మనిషి దగ్గర కొన్న జీడిపప్పు కూర చేసేనండి," అన్నారు.

"చాలా రుచిగా వుంది," అన్నారు బాపుగారు.

"ఈ ట్రిప్పులో జీడిపప్పుతోనే రకరకాల కూరలూ వేపుళ్లూ చేస్తానండి... మరి ఆ మనిషి దగ్గర బోల్డు కొన్నారుగదా రాత్రి?"

"అలాగే."

బయల్దేరిన ఝాన్సీరాణి పాపికొండల లోపలి కెళ్లిపోతుంటే అదో వింత హోరు, వింత చలి. పగలే పొద్దోయినట్టుంది. ఆ స్వచ్ఛమైన గాలి, నీరు మొత్తంగా స్వచ్ఛమైన వాతావరణం చూస్తా ఆ గోదారిమాతకి దణ్ణమెట్టుకుంటుంటే వెళ్తానే వుంది లాంచీ. అద్భుత



మైన పాపికొండలు కుడిపక్కనున్న కొల్లూరొచ్చేకా అంతమైపోయినియ్యి.

"మనకి ఎడంపక్కన గోదాట్లోకి ఒంగున్న ఆ చింతచెట్టు చూడండి," అన్నారు సీతారావుడుగారు.

"ఏముందా చింతచెట్టు వెనక?" అడిగేరు బాపు.

"చింతచెట్టు వెనక కాదు, ఆ చెట్టు పక్కనున్న ఆ సన్నటి కాలిబాట మీద కొంచెం ముందుకెళ్తే పేరంటంపల్లి అనే చిన్ని కొండరెడ్ల గ్రామం, గుడి. వీట న్నింటికంటే ముఖ్యంగా మన దిగువ ప్రాంతాల్నుం చొచ్చిన స్వామి బాలానంద ఉంటారు. మనం కలవాల్సిన వ్యక్తి ఆయన," అన్నారు సీతారావుడుగారు.

మళ్ళీ డిస్కషను మొదలైంది.

"క్లైమాక్సు కపిలేశ్వరపురం జమీందార్ల గెస్ట్‌హౌస్‌లో ప్లాన్ చేద్దాం," అని బాపు అంటే, "నేనూ అదే అనుకుంటున్నాను," అన్నారు రమణ.

చిన్న చిన్న రేవులు దాటుతున్న ఝాన్సీరాణి కొండేపూడి, తుమ్మిలేరూ కూడా దాటుతుంటే సాయం త్రమవుతుండగా సుందరంగారేసిన జీడిపప్పు పకోడీ రుచి అలాగిలాగని చెప్పడానికి వీల్లేనంత గొప్పగా వుంది.

ఎదురొచ్చిన ఆ ఇసకతిప్ప ఒడ్డున ఆ జాలరివాళ్ల నావఁలు కట్టేసి ఉన్నాయి. తిప్ప మీద వాళ్ల టెంపరరీ తాటాకు గుడిసెలు, ఒడ్డునున్న బండకేసి బాదుతా ఉతికిన రంగు రంగుల బట్టలు పాక ముందు తీగలకి వేలాడుతున్నాయి.

ఆ వాతావరణం చూస్తున్న పట్టాభి, "వాళ్లతో కలిసిపోయి బతకాలనిపిస్తుంది," అన్నారు.

"వాళ్లకేమో మన కూడా వచ్చేసి వుండాలనిపిస్తది. రెండూ కరక్టుగాదు," అన్నారు సీతారావుడుగారు.

"మరి?" అన్నాడు పట్టాభి.

"ఎవరెక్కడున్నారో అక్కడే వుండి ఎవరి బతుకు లాళ్లు బతకడమే కరక్టు."

లాంచీ చాలా పొడుగాటి రేవు పోచవరం ఒడ్డు నాగింతర్వాత, "ఇవేళ గంటన్నర లేటుగా వస్తాడు చంద్రుడు. స్నానాలకి అప్పటిదాకా వెయిట్ చేద్దామా?" అడిగేడు పట్టాభిగారు.

"ఈలోపు డిస్కషన్ కంటిన్యూ చేద్దాం... ఇదిగో బాపూ... ఆ చిన్నపిల్లకి ఆంజనేయస్వామి కనబడే ఘాట్‌కి ఫిక్సయి సీన్లు అనుకుంటున్నాను," అంటా కథ

గురించి చాలా మాటాడిన రమణగారు చంద్రోదయం అయ్యేకా స్నానాలూ పానాలప్పుడు కూడా సీరియస్‌గా మాటాడతానే ఉన్నారు.

రాత్రి కాస్త ఆలస్యంగా పడుకున్నా మర్నాడు పొద్దుటే లేచిపోయి కాలకృత్యాలవీ పూర్తయ్యేక మళ్లీ కథా చర్చ.

ఫలహారాల తర్వాత బయల్దేరిన ఆ ఝాన్సీరాణి లాంచీ కొయిదా, జీడికుప్ప, చిగురుమామిడి, శ్రీరామ గిరి దాటుకుంటా రాత్రికి కూనవరంలో ఆగింది. ఎదురుగా రుద్రంకోట ఒడ్డు. ఒరిస్సానించి వచ్చే శబరి గోదాట్లో కలిసేది ఇక్కడే.

ఆ రాత్రికి కాంప్ కూనవరం రేవులో. ఎవరితోనూ మాటాడడం మానేసిన రమణగారు నవ్వుతున్నారుగానీ లోపల చాలా సీరియస్‌గా పనిచేసుకుంటా పోతున్నారు.

అదంతా చూస్తున్న సీతారావుడుగారు, 'గోదాట్లోకొస్తే ఇంత గొప్పగా పనిచేసే శక్తి వస్తుందన్న మాట వీళ్లకి,' అనుకున్నారు.

మర్నాడు పొద్దుట బయల్దేరిన ఝాన్సీరాణి తాపీగా వెళ్తుంటే చాలా సీరియస్‌గా పనిలో పడ్డ బాపు రమణలు అన్నాలు తినడం కూడా మర్చిపోయేరు.

రాత్రికి భద్రాచలం చేరుకున్నాక ఆ మర్నాటి తెల్లవారుఝామునే గోదావరిలో స్నానాలు చేసి వాళ్ల కొత్త సినిమా స్క్రిప్టు రామచంద్రుల వారి పాదాల దగ్గర పెట్టి, వాళ్లు ఊపిరి పీల్చేటప్పుడూ, ఊపిరి వదిలే టప్పుడూ తల్చుకునే వాళ్ల రామభద్రుడ్నే చూసుకుంటా దణ్ణవెట్టుకున్నారు.

ఆ తర్వాత ఈ స్క్రిప్టు వాళ్ల జీవితాల్లో అతి గొప్ప సినిమా అయ్యి కూర్చుంది.

అదే... ముత్యాలముగ్గు.




# తానా నవలల పోటీ - 2025

## ఉత్తమ నవలకు 2 లక్షల రూపాయల బహుమతి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం – తానా (TANA) ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే నవలల పోటీని ఈ సంవత్సరం కూడా రెండు లక్షల రూపాయల బహుమతితో కొనసాగించాలని తానా కార్యవర్గం నిర్ణయించింది. 1997 నుంచి మధ్యలో కొంతకాలం విరామంతో తానా నవలల పోటీ నిర్వహిస్తోంది. 2017 నుంచి తానా తిరిగి నిర్వహించిన నవలల పోటీలో బహుమతికి ఎన్నికైన ***శప్తభూమి, నీల, ఒంటరి, కొండపొలం, మున్నీటి గీతలు, అర్ధనారి*** నవలలు సాహితీలోకంలో ఒక కదలికను తీసుకొచ్చాయి. శప్తభూమి నవలకు కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం లభించింది. కొండపొలం నవల సినిమాగా రూపొందింది. మున్నీటి గీతలు నవల త్వరలో అరేబియన్ కడలి పేరిట వెబ్ సిరీస్‌గా రాబోతోంది. తెలుగు నవలారంగంలో కొంతకాలంగా కనబడుతున్న స్తబ్ధతకు ఈ పోటీల వల్ల సడలింపు వచ్చింది. ఈ వాతావరణానికి కొనసాగింపుగా, 2025 జులై 3, 4, 5 తేదీలలో డిట్రాయిట్‌లో జరగనున్న 24వ తానా మహాసభల సందర్భంగా మరొకసారి తానా నవలల పోటీని ప్రకటిస్తోంది. తెలుగు సాహిత్యంలోనూ, ప్రపంచ సాహిత్యంలోనూ కలకాలం నిలబడే నవలలను వెలికి తీసుకురావాలనే తానా ప్రయత్నానికి స్పందించి ఈ పోటీలో పాల్గొనవలసిందిగా తెలుగు రచయితలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం.

### నిబంధనలు

- నవలలు తెలుగు జీవితాన్ని ప్రతిబింబించాలి.
- ప్రపంచంలోని ఎక్కడివారయినా ఈ పోటీకి నవలలు పంపించవచ్చు.
- నవలకు పేజీల పరిమితి లేదు.
- బహుమతికి ఎన్నిక కాని నవలలను తిప్పిపంపడం సాధ్యంకాదు. కాబట్టి జిరాక్స్ కాపీలు కూడా పంపవచ్చు.
- నవలలు తమ స్వంతమని, అనువాదాలు, అనుసరణలు కావని, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదని, ఎక్కడికీ ప్రచురణకు పంపలేదని, తానా పోటీ ఫలితాలు వచ్చేవరకూ ఏ ప్రచురణకు, పోటీకి పంపబోమని పేర్కొంటూ హామీపత్రాన్ని జతచేయాలి.
- నవలలు వీలైనంతవరకూ డిటిపి చేసినవి పంపాలి. చదవడానికి అనువుగా ఉన్న చేతివ్రాత నవలలు మాత్రమే పరిశీలించబడతాయి.
- డిటిపి చేసిన నవలలను **tana.novel.2025@gmail.com**కు పంపవచ్చు.
- నవలల పై రచయిత పేరు, చిరునామా ఉండకూడదు. అవన్నీ కవరింగ్ లెటర్ పైనే ఉండాలి.
- నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్ర న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.
- **బహుమతి పొందిన నవల ఉన్నత ప్రమాణాలను అందుకునేటట్లుగా ఉండాలన్నది తానా ఆకాంక్ష. ఆ ప్రమాణాలను అందుకునే నవలలు పోటీకి రాని పక్షంలో బహుమతి ఇవ్వకపోవడం కానీ లేదా బహుమతి మొత్తాన్ని తగ్గించడం కానీ, ఒకటి కంటే ఎక్కువ నవలల మధ్య పంచడం కానీ తానా నిర్ణయం ప్రకారం జరుగుతుంది.**
- **బహుమతికి ఎన్నికైన నవల మొదటి రెండు ముద్రణలను, ఇతర పారితోషికం ఏమీ లేకుండా ప్రచురించే హక్కు తానాకు ఉంటుంది.**

---

**రచనలు అందవలసిన ఆఖరు తేది: 15 ఏప్రిల్ 2025**

---


*రచనలు పోస్టులో పంపవలసిన చిరునామా*

**అక్షర క్రియేటర్స్, ఎజి–2,**
**'ఎ' బ్లాక్, మాతృశ్రీ అపార్ట్‌మెంట్స్,**
**హైదర్‌గూడ, హైదరాబాద్–500029.**

*ఇతర వివరాలకు సంప్రదించండి*

**ఫోన్స్: 98493 10560**
**99496 56668**
**Email: tana.novel.2025@gmail.com**

**నిరంజన్ శృంగవరపు**
తానా అధ్యక్షులు

**జంపాల చౌదరి**
కార్యక్రమ నిర్వాహకులు

**చంద్ర కన్నెగంటి**
తానా ప్రచురణల కమిటీ అధ్యక్షులు



✻ ఎ. జగన్నాథశర్మ

# చిరునామా లేని కోనేరు

వేసవి సెలవుల్లో, పిల్లలంతా, లేచిన దగ్గర నుంచీ పాత్రుడుకోనేరు గట్లంటే తిరిగేవాళ్లం. అక్కడి రావి, మర్రిచెట్ల నీడల్లో దొంగా...పోలీసూ, ఒంటికాలి పరుగులూ, ఊగాటలూ ఆడేవాళ్లం. మర్రి ఊడలు పట్టుకుని ఊగాడుతూ కోనేటిలో గెంతేవాళ్లం. ఎవరు దూరంగా గెంతుతారన్నది పందెం. పందెంలో గెలిచిన వాణ్ణి, ఓడిపోయినవాళ్లంతా భుజాలమీద కెక్కించుకుని, కోనేరు నాలుగు గట్లూ చుట్టి వచ్చేవాళ్లం.

వంతులువారీగా చల్దులకు వెళ్లేవాళ్లం. మీరిప్పుడూ, మేమప్పుడూ అనుకునేవాళ్లం. మధ్యాహ్నం భోజనాల వేళదాకా ఆడి, భోజనాలకోసం ఇంటికి చేరుకుని, భోజనాలు చేసి, పడక నటించేవాళ్లం. పెద్దలు పడుకున్న వెంటనే కోనేటికి మళ్లీ పరుగులు తీసేవాళ్లం. చీకటిపడేంత వరకూ గట్లని అంటిపెట్టుకునే ఉండేవాళ్లం.

నీటిలో నాని నాని, రూపాలు మార్చుకుని, దీపాలుపెట్టే వేళకు ఇంటికి చేరేవాళ్లం. ఆకలితో అల్లాడిపోయేవాళ్లం. అప్పుడేది పెడితే అది పరమాన్నంలా ఉండేది. దాన్ని కడుపునిండా తిని, నిద్రపోయేవాళ్లం. రాత్రివేళ పిల్లలకోసం పకోడీ, జిలేబీలు తెచ్చేవారు పెద్దలు. వాటిని ప్రేమగా పెట్టేందుకు లేపినా లేచేవాళ్లంకాదు. ఒక వేళ లేచినా, చేతిలో జిలేబీ, నోటిలో పకోడీ పెట్టుకుని నిద్రపోయే వాళ్లం.

బాల్యం అంతా అలాగే గడిచింది. ఆటలూ, ఆకలీ తప్ప ఇంకేమీ తెలియని రోజులవి. కోనేరూ అంతే! ఆడిస్తే ఆడేది. పాడిస్తే పాడేది. నిద్రపోయేది. నిద్రపోయిన కోనేటిని వెన్నెలరాత్రుల్లో చూడాలీ... అద్దంలా మెరిసిపోయేదది. కోనేటిలోని చందమామ, పెద్దసైజు రూపాయిబిళ్లలా తళతళలాడేది. 'ఓహోయ్' అని కాపలాదారు కేకల్ని ప్రతిధ్వనిస్తూ అప్పుడప్పుడూ ఉలికిపడేది కోనేరు. అంతేతప్ప, రాత్రివేళ పెద్దగా అలికిడి చేసేదికాదు.

టెన్త్ నాటికి మాతోపాటుగా కోనేరూ ఎదిగింది.

దాని తూర్పు గట్టుమీద శివాలయం, హనుమాలయం, వేణుగోపాలస్వామి ఆలయం వెలిశాయి. వాటికి అనుగుణంగా పూలదుకాణాలూ, కొబ్బరికాయల దుకాణాలూ పుట్టుకొచ్చాయి. విద్యుద్దీప తోరణాలు వేలాడాయి. పావంచాల పొడవునా దీప

స్తంభాలు వరుసదీరాయి. రాత్రి తొమ్మిదింటివరకూ కోనేరు రాజమహల్లా వెలిగిపోయేది. సోమవారం శివాలయంలో అరటిపళ్లు, మంగళవారం హనుమాలయంలో కారపు సెనగలూ, గురువారంనాడు వేణుగోపాలస్వామి ఆలయంలో పులిహోరాను ప్రసాదంగా స్వీకరించి తరించేవాళ్లం. గురువారం సాయంత్రం ఏడుగంటలకు వేణు గోపాలస్వామి ఆలయానికి వెళితే... పూజారిగారమ్మాయి బాదం ఆకుల్లో పులిహోర ప్రసాదం అందజేసేది. ఆ అమ్మాయిలాగే ప్రసాదం కూడా పచ్చగా ఉండేది. కంటికి హాయిగా ఉండేది.

సాయంత్రం ఏడు నుంచీ తొమ్మిది వరకూ పావంచాలమీదే అంతా గడిపేవాళ్లం. వచ్చీపోయే అమ్మాయిలను చూస్తూ కబుర్లాడేవాళ్లం. అమ్మాయిలు కూడా ధైర్యంగా పావంచాలమీద కూర్చుని, కోనేటిలో గులకరాళ్లు, పూలమొగ్గలూ విసిరేవాళ్లు. ఉండుండి గజ్జెలు ఘల్‌మన్నట్టుగా నవ్వేవారు. ఆ నవ్వుకి సమాధానమిచ్చినట్టుగా కోనేరు కూడా ఘళఘళమనేది. వెళ్తూ వెళ్తూ అమ్మాయిలు మా కుర్రాళ్ల తలలు నిమిరేవాళ్లు. ఎవరన్నది వెనక్కి తిరిగిచూస్తే ఏమీ ఎరుగని వారిలా పరికిణీలు పట్టుకుని, పావంచాలు ఎక్కుతూ కనిపించేవారు. కొందరయితే తెగించి, మా వీపున చరిచేవారు. పట్టు కుందామంటే దొరికేవారుకాదు. అడిగితే ఆకతాయి లంటూ, అల్లరి చేస్తున్నారంటూ కేకలు వేసేవారు. ఇంటర్ పూర్తయ్యే వరకూ ఇంతే! ఏదో తెలియని ఆరాటమూ, అలజడీ. కోనేరు కూడా అంతే! కిసకిస మనేది. కింక పెట్టేది.

వర్షం పడుతున్నప్పుడు చూడాల్సింది కోనేటినే! అదో అద్భుతం. నీటి మీద నీరు, యేటి మీద యేరు అని ఆ దృశ్యానికి పరవశించిపోయేవాళ్లం. వర్షంలో కోనేటిలో దూకడం, కోనేటి మధ్యలో ఉన్న స్తంభానికి పోటీలుపడి ఈదడం, అమ్మాయిల కేకలూ, ఉత్సాహపరుస్తూ వారు కొట్టే చప్పట్లూ మరచిపోలేనివి. వర్షం ఆగిపోయినా, అమ్మాయిలు కావాలంటే... చెట్ల కొమ్మలను ఊపి, మళ్లీ వర్షం కురిపించేవారు అబ్బాయిలు. అసలు కంటే వడ్డీ ప్రియంలా ఉండేదది. ఆ వర్షంలో తడవడం, పావంచాలమీద పరుగులు పెట్టడం అమ్మాయిలకు మహా ఇష్టంగా ఉండేది.

ఇంటర్ పూర్తయ్యేనాటికి, కోనేరు కోటిరతనాల వీణలా ఉండేది. ఏమాత్రం సంచలింపజేసినా వయ్యారాలు పోయేది. వేనవేల రాగాలు పలికేది. వింటూ ఆ గట్లంట... అక్కడే ఉండిపోవాలనిపించేది. పిల్లలలా ఉండడం పెద్దలకు ఇష్టం ఉండదు. పట్నంలో డిగ్రీ చదివి రమ్మని పంపారు. లోతులేని కోనేటిగట్టున కూర్చుంటావో, సముద్రంలో ఈదుతావో అంతా నీ ఇష్టం. నీ చేతుల్లోనే ఉందంతా అన్నారు. పిల్లలను చెదరగొట్టారు. విడదీశారు. విడిపోయాం అంతా.

డిగ్రీ, ఆ తర్వాత పిజీచేసి, వచ్చి చూస్తే... స్నేహితులేరీ? కోనేరేదీ? లేదు. అయిదేళ్లలో అంతులేని ఆక్రమణలకు గురయిందది. నాలుగుగట్ల మీదా షాపులూ, హోటళ్లూ వెలిశాయి. ఆలయాల దగ్గర తప్ప, కోనేటిని చూసేందుకు దారిలేదు. అక్కడ కూడా పావంచాలన్నీ నాచుబట్టి నీరసించాయి. కంపు కొడుతున్నాయి. కోనేటిని చెత్తకుండీని చేశాయి హోటళ్లు. అలికిడికి జుమ్మంటూ దోమలూ, ఈగలూ లేస్తున్నాయి. చూసేందుకు భయంగా ఉన్నదంతా.

"ఈ చెత్తకుండీలో పడే మొన్ననెవరో మీ ఫ్రెండ్, ఆత్మహత్య చేసుకున్నాడు." చెబుతున్నారెవరో.

వినడం ఇష్టంలేకపోయింది. పరిగెత్తానక్కడ నుంచి. ఇంటికి చేరుకున్నాను. ఒంటరిగా కూర్చున్నాను. ఏడుపొస్తున్నది. ఏడుస్తున్నాను.

పట్టాలమీద మొగ్గలు పెడుతున్నారెవరో! రైలు చక్రాల కింద నలిగి, పువ్వులవుతాయట! గుడి గంటలు తొలగించి, శ్మశానంలో వేలాడ దీస్తున్నారు. ఆ గంటలు వాయించి శవాలకు స్వాగతం చెబుతారట! తట్టుకోలేకపోతున్నాను.

వందలు, వేలాదిగా పియోనో మెట్లను అదుముతున్నారెవరో! వద్దండీ వద్దు! దయచేసి సన్నగా ఓ చిన్న వేణువు వినిపించండి, చాలు, అని అరవాలనిపిస్తున్నది. వినేవారేరీ?!

కథ



# నల్ల వంతెన

❋ నాగేంద్ర కాశి



10 జులై 1983న తూర్పు గోదావరి జిల్లాలో పుట్టిన నాగేంద్ర కాశి మొదటి కథ కొయిటా అబ్బులు వాకిలి అంతర్జాల పత్రికలో ఫిబ్రవరి 2015లో అచ్చయ్యింది. దాదాపు 15 కథలు రాశారు. 'నల్ల వంతెన' కథాసంపుటి ప్రచురించారు. సినిమాలకు సంభాషణలు రాస్తున్నారు. ఒక వెబ్ సిరీస్‌కి, రెండు సినిమాలకు మాటలు రాస్తున్నారు. ఏరోస్పేస్ ఎంఎన్‌సిలో సీనియర్ డిజైన్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేసారు. నివాసం హైదరాబాద్.

## 'లవ్ ఆల్'

నల్ల వంతెనకి అటువైపు, కాలవ పక్కన వాలీబాల్ ఆడుతున్నారు కుర్రోళ్లు. స్కోర్ చెప్పి సర్వ్ చేసాడొకడు. గాలి కొట్టిన బంతి గాల్లోకి లేచింది. అప్పుడే పోలీసు జీపు వంతెన దిగుతోంది. జీపులో చివర్న కూర్చున్నాడు రాజు. అతడితోపాటు ఇంకో ఇద్దరు ఖైదీలు.



ఎండ గాల్లో కలిసిపోయి మనుషుల మీదకి, చెట్లమీదకి, వంతెన కింద కొండచిలువలా కదులుతున్న నీళ్ల మీద వేడిగా రాలుతోంది. రాజు బట్టల వంక చూసుకున్నాడు. ప్యాంటు మాసిపోయుంది. ప్యాంటు లోపల మోకాళ్ల మీద కొట్టిన దెబ్బలు కదుంకట్టాయ్. SI కొట్టిన లెంపకాయకి చెక్కటేబుల్ మీద పడితే చెంప చీరుకుపోయి వరసగా వెళ్తున్న నల్లచీమలు అలాగే చచ్చిపోయినట్టు అక్కడ తోలు నల్లబడింది. చేయి కదిపితే బేడీల బరువు నరాల మీదపడి తల పగిలిపోయేలా ఉంది. ఏడుపూ బెంగ, బాధ అన్నీ కలిపి అతని మొహం మీద అట్టకట్టేశాయ్. కళ్లు, కారం కొట్టినట్టు ఎర్రగా ఉన్నాయి.

"ఏరా! ఎలక్ట్రీషియన్వా నువ్వు?" అడిగాడు ఎద్దులా ఉన్న కానిస్టేబుల్. రాజు సమాధానం చెప్పలేదు.

"కోపం పనికి రాదురోయ్! ఏ... మరి పొడిసినప్పుడు నెప్పి లేదా?" అన్నాడు. అతనే రాజుని మోకాళ్లమీద కొట్టింది. ఎదురుగా కూర్చున్న కానిస్టేబుల్ పోలీసు లాఠీలా గరుకుగా నవ్వాడు.

"ఏరా! నువ్వు పొడిసినోడు, ఎవరి తాలూకానో తెలుసా?" అడిగాడు పక్కనున్న ఇంకో కానిస్టేబుల్. రాజు సమాధానం చెప్పలేదు. అడిగినవాడికీ సమాధానం అక్కర్లేదు.

"ఇప్పుడాళ్లు కేసు వదిలేలా లేరుమరి!" అన్నాడు.

జీపు కోర్ట్ ముందున్న శ్రీదేవి సోడా సెంటర్ దగ్గర ఆగింది. దూరంగా బ్రిటిష్ కాలంనాటి కోర్టు కనబడుతూ ఉంది. కోర్టు దగ్గర తప్పు చేసినవాళ్లూ, వాళ్లని పట్టుకున్నవాళ్లూ, డబ్బూ, పరపతీ ఎటువైపుందో తూకం వేసి న్యాయం చెప్పేవాళ్లు తిరుగుతున్నారు.

జీపులో నుంచి రాజు, మిగతా ముగ్గురూ దిగారు. సోడాకొట్టు బయటున్న చెక్కబల్లమీద కూర్చున్నాడు హెడ్ కానిస్టేబుల్. రాజు ఎండలో నుంచుని లోపల సోడాలు తిప్పుతున్న అతన్ని చూస్తున్నాడు. అప్పులేమీ లేవు అన్నట్టుగా లోపలి మనిషి గుండ్రంగా నవ్వుతా ఉన్నాడు. వ్యాపారం బాగానే జరుగుతుంది అని చెప్పడానికి కొట్టులో ముందున్న అన్ని గాజుసీసాల్లోనూ తినుబండారాలు నిండుగా ఉన్నాయ్. వాటి ముందు ఆర్టోస్ కూల్డ్రింక్ సీసాలు. వాటిని చూడగానే రాజుకి దాహం వేసింది.

"నిమ్మసోడా ఒహటి కొట్టవయ్యా సెట్టి," అన్నాడు కానిస్టేబుల్.

సోడా కొట్టాడు శెట్టి.

సీసా గొంతులోకి గోలీ జారడంతో పెద్ద ఈల శబ్దం బయటకు వచ్చింది. ఆ చప్పుడు ఇంకా చెవుల్లో మోగుతుండగానే కళ్ల ముందుకి సోడా పట్టుకుని అమ్మాయి బయటకు వచ్చింది. ఇరవై సంవత్సరాలు ఉంటాయి. లేత పసుపురంగు జాకెట్టు, ముదురుపచ్చ లంగా. నడుం వరకూ జడ. కొండవాలులా ముక్కు, దాని పక్కన సగం దాక్కున్న సూర్యుడిలా మెరుస్తున్న చిన్న ముక్కుపుడక. పెద్దపెద్ద కడవల్లాంటి కళ్లు. ఆ కడవల్ని కావిడకి కడితే వొంగిన వెదురు బద్దలాంటి కనుబొమ్మలు. చూస్తుండగానే సోడా ఇచ్చేసి, దెబ్బల నొప్పిని సగం తీసేసి లోపలికి వెళ్లిపోయింది. ఈ అమ్మాయిని కోర్టులో ఎదురుగా నిలబెట్టి ఏ నేరం ఒప్పుకోమన్నా కచ్చితంగా ఒప్పేసుకుంటారు అనుకున్నాడు రాజు మనసులో.

లోపలికి చూసాడు. కొంచెం చీకటిగా ఉంది. ఆ చీకట్లో రాజు కళ్లు పోలీసుకుక్కల్లా వెతుకుతున్నాయి. చివరికి లోపల ఆ రూపాన్ని పట్టుకున్నాయి.

"పదండ్రా కుర్రోళ్లు!" అని హెడ్ కానిస్టేబుల్ పిలిచేసరికి ఆ రూపాన్ని వదిలేసొచ్చేశాయ్. ఆరోజు జరిగిన గొడవ వల్ల ఏదైనా మంచి జరిగింది అంటే ఈ అమ్మాయిని చూడ్డమే అనుకుని రాజు కోర్టు వైపు నడిచాడు. ఒక పొరపాటు జరగడం వల్ల కూడా మంచి జరుగుతుందని ఆరోజు నమ్మాడు.

కోర్టు బయట రాజు ఫ్రెండ్ దుర్గారావు లాయర్‌తో మాట్లాడుతూ కనిపించాడు. రాజుని చూసి దగ్గరకొచ్చి, "కొట్టారా?" అని అడిగాడు. లేదని తలూపాడు రాజు. కళ్లు అబద్ధం చెప్పాయ్. మొహం మీద దెబ్బ నిజం చెప్పింది.

"బెయిల్ ఇచ్చేత్తారు. నువ్వేం కంగారుపడకు," అన్నాడు దుర్గారావు.

"మా నాన్న?" అడిగాడు రాజు .

"మీ బాబుకు పోలీస్టేషన్ అన్నా, కోర్టు అన్నా, భయమంట. మనోళ్లు వస్తున్నారు. అదిగో ఆయనే మన లాయర్ ఎదుర్లంక సత్యనారాయణరాజు. ఫస్ట్ కేసు మందేనంట. నువ్వే బోణీ," అన్నాడు దుర్గారావు లాయర్ని చూపిస్తూ.

స్కూల్కెళ్లే పిల్లాడిలా నున్నగా తయారై వచ్చాడతను. అందరూ లోపలికెళ్లారు. ఎంతోమంది కుర్రోళ్ల గొడవలు చూసిన ముసలి జడ్జి రాజుని ఓసారి చూసి బెయిల్ ఇచ్చాడు. నెలరోజుల తర్వాత మొదటి వాయిదా. కొత్త లాయర్ సత్యనారాయణరాజు విజయవంతంగా బెయిల్ ఇప్పించానని వెంటనే వెంకటేశ్వర స్వామి గుడికెళ్లాడు.

పోలీసులు బేడీలు తీయడంతో చేతులు నలుపుకుంటూ బయటకు వచ్చాడు. రాజు. కొట్టు ముందు తన కాలిబర్ బండి కనిపించింది. సొంత తమ్ముడు కనిపించినంత ఆనందమేసింది. వెళ్లి గుడ్డ పెట్టి హేండిల్ అదీ తుడిచాడు. మూడు రోజులు స్టేషన్లో కంపుకొట్టే మరుగుదొడ్ల వాసనా, ముతకకంపు కొట్టే గదుల వాసనా లోపలి ఇంకిపోవడంతో కాలువ గాలి లోపలికెళ్లి శుభ్రపరుస్తోంది.

రాజు సోడా కొట్టు దగ్గరికెళ్లి లోపలికి చూస్తా ఆర్టోస్ అనడిగాడు. వేలాడదీసిన అమృతపాణి అరటి పళ్ల పక్కనుంచి రెండు చేతులు బయటికొచ్చాయి. పచ్చని మట్టిగాజులేసుకున్న చేతులు. గోరింటాకు పెట్టుకున్న చేతులు. సీసా కింద పట్టుకుని తీసుకోవాలి, చేతులు ముట్టుకోకూడదన్నట్టు కూల్డ్రింక్ పైన పట్టుకుని ఇచ్చింది. రెండు గుక్కల్లో కూల్డ్రింక్ గొంతులో పోసుకుని సీసా లోపలికిచ్చాడు, మళ్లీ తీసుకుంటుందని.

"అక్కడ పెట్టేయండి," అని లోపలి నుంచి జవాబు.

"మరి డబ్బులు?" అప్పుడు బయటకు వచ్చింది. ఎర్ర పెంకుల మీద కాచిన పాలమీగడలా ఉంది ఆ మొహం. ఆ అమ్మాయి నాన్న వచ్చి డబ్బులు తీసుకోవడంతో అత్తిపత్తి మొక్కలాగా లోపలికి ముడుచుకుపోయింది. కనీసం పేరు తెలుసుకోలేదు అన్న బెంగతో రాజు వెనక్కి తిరిగి శ్రీదేవి సోడా సెంటర్ అన్న బోర్డు చూసి ఆ అమ్మాయి పేరు శ్రీదేవి అని నిశ్చయించుకుని ఆ కొట్టు వంకే చూస్తా బయలు దేరాడు.

దుర్గారావు, రాజు ఒక ఒక బండి మీదా, వచ్చిన ఇద్దరు కుర్రాళ్లు ఇంకో బండిమీద వెళ్తున్నారు. బళ్లు మహీపాల చెరువు దగ్గర ఆగాయి. అందరూ దిగి సిగరెట్లు వెలిగించారు. రాజుకి చెరువులో తామరాకుని చూస్తుంటే కోర్టు దగ్గర శ్రీదేవి గుర్తొచ్చింది.

మిగతా కుర్రాళ్లు పక్కకొచ్చి, "ఏరా కొట్టారు గినా?" అనడిగారు.

ఆ మాటని పట్టించుకోకుండా, "ఇంతకీ ఆడు ఎలాగున్నాడు?" అడిగాడు రాజు సిగరెట్టు ముట్టిస్తూ.

"బీర్జాల్లో పోటు కదా బానే దిగినట్టుంది. అయినా సేలా గట్టోడ్రో బానే ఉన్నాడు. అదే ఏ కిట్ట మూర్తి కోడికత్తో అయితే పేణాలు అక్కడే... ఆ మర్రి చెట్టు మరిడమ్మ బొమ్మ దగ్గరే పోయేవి. ఇంతకీ గొడవెందుకొచ్చింది మాయా?" అన్నాడు ఇంకో కుర్రోడు.

రాజు, దుర్గారావు ఏం మాట్లాడలేదు. రాజుకి శ్రీదేవిని గుర్తుకు తెచ్చుకుందామంటే వీళ్లందరూ జరిగిపోయిన దాని ఎందుకు గెలుకుతారు అనిపించింది.

అయినా మూడురోజులు పోలీస్టేషన్లో ఉండడం, దెబ్బలు తినడం జరిగిన విషయాన్ని అంత తేలిగ్గా మర్చిపోనివ్వలేదు.

*

రాజు ఎలక్ట్రీషియన్. కొత్తపేట ఐటీఐలో పని నేర్చుకున్నాడు. మంచి చలాకీ కుర్రోడు. ఆడుంటే పెళ్లిళ్లలో సగం లైటింగ్ పెట్టనవసరం లేదు అంటారు. మంచి పనిమంతుడు కావడంతో డబ్బులు కూడా బాగానే సంపాదిస్తుంటాడు. ఆ డబ్బుతో ఎంతో ఇష్టపడి బజాజ్ కాలిబర్ బండి కొనుక్కున్నాడు. ఆ బండిని చాలా అత్తారబత్తంగా చూసుకుంటాడు.

పల్లంకుర్రుకి సముద్రం వైపున్న మరకాళ్లపేట బలుసుతిప్ప నుంచి, లైట్ హౌస్ ఉన్న కందికుప్ప

శివారు అడివిపేట వరకూ రాజు పేరూ, రాజు పనీ తెలియని వాళ్లు లేరు. సీరియల్ లైటింగ్, ఇళ్లకి కరెంట్ వైరింగ్ చేస్తా రోజంతా పనిలో పడుంటాడు. పల్లం కుర్రులో శుక్రవారం సంత రోజున మాత్రం పుష్కరాల రేవులో ఫ్రెండ్స్‌తో తాగుతాడు.

ఆ రోజు శనివారం. కాట్రేనికోనలో సంత.

సందువాలాంటి సముద్రం చేపలు, కొయ్యింగ లాంటి గోదారి చేపలు, గోదాట్లోకెళ్లే కాలవల్లో పట్టుకున్న గొరకలు, మడ అడవుల్లో దొరికిన నీటి బాతులు, ఒండ్రుమట్టిలో పట్టుకున్న మండపీతలు, గుడ్డిపీతలతో సంత నీచువాసనతో, కేకలతో సిల్లో పొల్లోమంటా ఉంది. సంతరోడ్డులో నుంచి ఎన్. కొత్తపల్లి వెళ్లే రోడ్డులో ఉన్న పరమేశ్వరి థియేటర్లో వైరింగ్ పని మీద కాట్రేనికోన వచ్చాడు రాజు.

ప్రొజెక్టరూమ్ వైరింగ్ పని చేసుకుంటుండగా సంత చేసుకుని దుర్గారావు థియేటర్ దగ్గరికి వచ్చాడు. ఫస్ట్ షోకి కుర్చీ క్లాస్‌కి వెళ్లారు.

సినిమా మొదలైంది.

వెనకాల ఒక ఆరుగురి బ్యాచ్చీ కూర్చుని ఉంది. గుప్పుమని సారా కంపు కొడుతోంది. ఒకటే గొడవ.

"ఎంత తాగేసార్రా? మొత్తంగా హాలంతా కంపే!" అన్నాడు రాజు.

"గట్టిగా మాటాడకు రా. ఆ కుర్రోళ్లు మంచి బలిసిన పార్టీ. నీ ఎనకాలున్నాడు చూడూ ఆడి బాబుకి కాకినాడలో పది మరపడవులున్నాయ్, యానాం దగ్గర ఓ హేచరీ వుంది," అన్నాడు.

మొదటి పాటయ్యింది. వెనకాల నుంచి నాడాలు కొట్టిన తోలు చెప్పుల కాలొకటి రాజు భుజం మీదపడింది. ఒక్కసారి కాలుని విసిరికొట్టి, "కళ్లు ఆనడంలేదా?" అన్నాడు రాజు. కాలు వేసినవాడు ఏం మాట్లాడలేదు. రెండు నిమిషాల తర్వాత రెండు భుజాల మీదా రెండు కాళ్లూ పడ్డాయ్. వెనకాల నుంచి నవ్వులు వినపడ్డాయ్. ఒక్క నిమిషం ఆలస్యం చేయకుండా వాడి నాడాల చెప్పు తీసి పైకి లేచి లేవగానే వాడ్ని ముందుకు లాగి పెళ్లుమని చెంప పగలగొట్టేసాడు. చెవికింద ఎముక మొత్తం బద్దలైపోయింది.



కుడివైపు దవడ పగిలిపోయి, రెండు పళ్లు గుక్కెడు రక్తంతో బయటికి వచ్చేశాయ్. మిగతా ఐదుగురు రాజు మీద దుర్గారావు మీద పడిపోవడంతో దొల్లి దొల్లి బెంచి క్లాస్ వరకు వచ్చేసారు. ఇంతలో థియేటర్ ఓనర్, టికెట్లు చింపేవాళ్లు, ప్రొజెక్టర్ నడిపే వాడు వచ్చి విడదీసేసారు. హాలంతా కేకలు. దుర్గారావు రాజుని తప్పించి మోటారుసైకిల్ ఎక్కించుకుని పల్లం కుర్రు తీసుకొచ్చేసాడు. ఇద్దరి చొక్కాలు చిరిగిపోయు న్నాయ్. కిందపడడంతో రాజు కాలు బెణికింది. దుర్గా రావు ఎడంచేయి వేలు చితికి రక్తం కారి, గడ్డకట్టుకు పోయింది. రాజు జేబులో టెస్టర్ మాత్రం అలాగే వేలాడుతోంది. దాన్ని తీసి ప్యాంటు జేబుకి పెట్టు కున్నాడు.

పల్లంకుర్రు దగ్గర ఆగి బీరు తాగారు. దుర్గారావు వణికిపోతూ, "అల్లని కొట్టకుండా వుండాల్సిందిరా!"

"తప్పాడిదే. ఇంకేం మాటాడకు," అన్నాడు కోపంగా రాజు. ఇద్దరూ ఇంటికి బయలుదేరారు.

పొద్దున్నే వెళ్లాల్సిన అమలాపురం ఫస్టు బస్సు ఆగుంది. ఎవరో కొంతమంది కుర్రాళ్లు సెకండ్ షో సినిమా నుంచి వస్తూ ఆగి అక్కడ సిగరెట్లు తాగు తున్నారు. రాజు తన బైక్ బలుసుతిప్ప రోడ్డులోకి తిప్పాడు. ఏటిగట్టు కింద కాలువ. పక్కనే అడివితూటు కర్రలు దట్టంగా పెరుగున్నాయ్. మైలు దూరం పాటు ఒక్క కొంపా ఉండదు అక్కడ.

దూరంగా ఊడలు దిగుండే మరిడమ్మ మర్రి చెట్టు కనబడుతోంది. అక్కడ పగటివేళ కూడా చాలా మంది భయపడతారు. చెట్టు పక్కనే కాలవ మీద కల్వర్టు. కొంచెం దూరంలో గోవిందమూల. అక్కడ పది కొంపలుంటాయ్. బండి స్పీడుగా పోనిస్తున్నాడు రాజు. చెట్టు దగ్గరికి రాగానే నాలుగు సైకిళ్లు బండి వెలుగులో మెరిసాయ్. రోడ్డుకి అడ్డంగా పెట్టున్నాయ్. సైకిళ్ల వెనకాల అంబాసిడర్ కారు. తెల్లగా ఆ చీకట్లో దెయ్యంలా ఉంది. బండి స్లో అవ్వగానే పక్కనున్న కల్వర్టు మీద నుంచి ముగ్గురు మనుషులు బండి మీదకి దూకారు. చెంప పగిలినవాడు కారు ముందు సిగరెట్లు వెలిగించి దవడ మీద గుడ్డలో ఐస్ పెట్టుకుని కాసుకుంటున్నాడు. బండి కింద పడింది. ఆ లైట్ వెలుగులో మరిడమ్మ రాయి వెలుగుతా కనిపించింది.

దుర్గారావుని కింద పడేసి డొక్కలో తన్నుతుంటే పెద్ద పెద్ద కేకలేశాడు. రాజు జేబులో ఉన్న టెస్టర్ తీసి పట్టుకుని బూతులు తిడతా అరుస్తున్నాడు. ఇంతలో ఒక కుర్రాడు సైకిల్ మీద నుంచి ఎగిరి రాజు మీదకి దూకాడు. రాజు చేతిలో ఉన్న టెస్టర్ అతని బీర్జాల్లోకి దిగిపోయింది. పెద్ద పొలికేక పెట్టి కిందపడ్డాడు. కారు ముందున్నవాడు ఏం చేయాలో తెలియక కిందపడి కొట్టుకుంటున్న వాడి దగ్గరికి వెళ్లాడు. రాజు దగ్గరికొస్తున్న ఇద్దర్నీ బలంగా కాలవలోకి తోసి, దుర్గారావుని లేవదీసుకుని బండి స్టార్ట్ చేసి మళ్లీ వెనక్కి పల్లంకుర్రు వచ్చేసాడు.

తర్వాత రోజు పంచాయితీ. గొడవ కులాల దగ్గరికి పోయింది. పంచాయితీ తెగలేదు. దెబ్బతిన్న వాడు అమలాపురం హాస్పిటల్లో పడున్నాడని పోలీసు కేసు పెట్టారు. దవడ పగలుకొట్టిన వాడి తమ్ముడే ఆడని తర్వాత తెలిసింది.

❇

దుర్గారావు రాజు ఇంటి దగ్గర బండి ఆపాడు. రాజు ఇంటికి పక్కింటోళ్లూ, ఊరోళ్లూ వచ్చారు. రాజు అమ్మానాన్న ఒకటే ఏడుపు.

వాళ్లమ్మ వేడినీళ్లు పెట్టి ఒళ్లంతా కాపడం పెట్టింది. దెబ్బలకి వెన్నపూస రాసింది. కొంచెం పచ్చిగా ఉన్న దెబ్బలకి పసుపు రాసింది. రాజు అన్నం తింటా ఆ శ్రీదేవి గురించే ఆలోచిస్తా ఉన్నాడు. మంచినీళ్లు తాగినా ఆ పిల్ల ఇచ్చిన ఆర్టోస్ తాగినట్టే ఉంది గొంతులో. తినేసి ఏటిగట్టు దగ్గరకు వచ్చాడు. బలుసుతిప్ప నుంచి తిరిగొచ్చిన మరపడవలు ఎర్రగరువు రేవులో ఆగి ఉన్నాయ్. గోదారి మీద చల్లగా లేచిన గాలి, తుమ్మచెట్లలో చిక్కడిపోయింది. రేవు అవతలున్న మూలపాలెం నుంచి ఏదో భజన వినపడు తుంది. వెన్నెల, గోదాట్లో దిగబడుతోంది.

మళ్లీ కోర్టు వాయిదాకి నెలరోజుల టైముంది. నెలరోజులు శ్రీదేవిని చూడకుండా ఉండడం కష్టం అనుకున్నాడు. పొద్దున్న లేచిన వెంటనే అమలాపురం

వెళ్లాలని తిరపతెల్లాలి అనుకున్నంత బలంగా అనుకున్నాడు. తుమ్మచెట్లలో చిక్కుబడిపోయిన గాలి మొహానికి తగిలింది ఈసారి.

*

కోర్టు దగ్గర మళ్లీ అదే హడావుడి. పాత పోలీసులు కొత్త నేరస్తుల్ని తీసుకొచ్చారు. శ్రీదేవి సోడా సెంటర్ తీసే ఉంది. కొట్టు ముందు పదహారు చుక్కల ముగ్గు వేసుంది. అక్కడ బల్లమీద కూర్చుని లోపలికి చూస్తున్నాడు. కొట్లో నుంచి అగరొత్తుల వాసన తగులుతోంది.

"ఏం కావాలి?"

చూసాడు.

శ్రీదేవి.

రాజు కంగారు పడ్డాడు.

"ఆర్టోస్," అన్నాడు.

"పొద్దున్నే కదా, కూలింగ్ లేదు మరి!" అంది.

"పర్లేదు."

ఓ ఐదునిమిషాలు ఆ అమ్మాయిని చూసే అదృష్టం ఆ చిన్న గాజు సీసా ఇచ్చిందన్న ఆనందంతో మెల్లిగా తాగుతున్నాడు.

ఆరోజు నుంచి ఆర్టోస్ అంటే ఇంకా ఇష్టం పెరిగి పోయింది రాజుకి. ఆ అమ్మాయి లోపలి నుంచి చూస్తానే ఉంది.

అమ్మాయి పేరు శ్రీదేవో కాదో తెల్సుకోకూడదను కున్నాడు. ఒకవేళ కాకపోయినా ఆ అమ్మాయి ఖచ్చితంగా శ్రీదేవే అనే నిర్ణయానికి వచ్చాడు.

రాజు డబ్బులిస్తుంటే, "అప్పుడే కేసు వాయి దానా, నిన్నే కదా వొచ్చారు!" అంది.

రోజూ కనీసం ఇరవై ముప్పైమంది మగాళ్లతో మాట్లాడే ఆమె చొరవకు, సరిగ్గా ఒక్కసారి కూడా అమ్మాయితో మాట్లాడని ఇతని భయానికి ఓ రెండు నిమిషాలు యుద్ధం జరిగింది.

తన భయాన్ని నెగ్గించాలనే ఉత్సాహంతో, "లేదండి, పనుండొచ్చాను!" అనే చిన్న అబద్ధాన్ని చెప్పాడు.

"ఇక్కడికి జైలు నుంచి రావాలి, లేదా వాయిదా లకు రావాలి. ఇంతకుమించి ఇక్కడ పనులేముం టాయ్?" అని రాజు ఆడిన అబద్ధాన్ని తిప్పికొట్టి నవ్వింది.

ఇంక ఎక్కువ మాట్లాడకూడదని చెప్పిన మాటకు కట్టుబడి కోర్టు దగ్గరకు వెళ్లాడు.

ఆ అమ్మాయికి కనబడకుండా, రోడ్డెక్కి అమలా పురం టౌనులో కెళ్లి, కొన్ని ఎలక్ట్రికల్ సామాన్లు కొనుక్కుని, ఓ గంట అటూఇటూ తిరిగి దాహాన్ని గొంతులోనే దాచుకుని మళ్లీ కొట్టు దగ్గరికి వచ్చాడు.

అప్పుడే వచ్చిన కొత్త నోకియా ఫోన్ని చూసు కుంటూ ఉంది ఆ అమ్మాయి.

రాజుని చూసి, "ఆర్టోసా?"

అవునన్నట్టు తలూపాడు.

"అమలాపురంలో ఎక్కడా దొరకలేదా మీకు?" అంది కూల్డ్రింక్ ఇస్తూ.

"ఇక్కడే నచ్చింది నాకు!" రాజు జీవితంలో మొట్టమొదటగా చెప్పిన తెలివైన మాట అది.

"ఏ వూరు మీది?"

"పల్లంకూరు."

"పల్లంకూరా, అంటే మీది క్రిమినల్ కేసా? సివిల్ అయితే ముమ్మిడారం కోర్టుకేస్తారు. చాలా దూరమే...!" అంది.

చాలా తెలుసీ పిల్లకి అనుకున్నాడు.

మామూలుగా ఎవరితోనైనా ఇలాంటివి మాట్లాడితే అవి ఒట్టి అర్థం పర్థం లేని చప్పగడ్డిలాంటి మాటలు. కానీ శ్రీదేవి అడుగుతుంటే చాలా గమ్మత్తు గా అనిపించింది, పల్లంకూరని ఆ పిల్ల తన ఊరి పేరు పలుకుతుంటే ఒక సాధారణమైన ఊరు ఎంతో పుణ్యం చేసుకున్నట్టు అనిపించింది రాజుకి.

శ్రీదేవి ఇంకా ఏంటేంటో అడిగింది. మాట్లాడ్డం గుర్తు ఉంది కానీ మాటలేమీ బుర్రలోకి ఎక్కలేదు. ఏదో ఒక్క మార్కు ప్రశ్నకి జవాబు రాసినట్టు పొడి పొడిగా చెప్పుకుపోతున్నాడు.

ఇంతలో, "చిన్నీ!" అని అమ్మాయి నాన్న పిలిచాడు.

లోపలికి వెళ్లిపోయింది. రాజు, శ్రీదేవిని కళ్లలో పెట్టుకుని వచ్చేసాడు.

తరవాత నెలరోజుల్లో పదిహేనుసార్లు అమలాపురం కోర్టువైపు వెళ్లాడు. పదిసార్లు కొట్టు దగ్గరికి వెళ్లాడు. ఒక నాలుగైదుసార్లు శ్రీదేవితో మాట్లాడాడు. మొదటి వాయిదా వచ్చింది.

పొద్దున్నే లేచి బండి శుభ్రంగా తుడిచి, అంతే శుభ్రంగా తయారయ్యి టిప్‌టాప్‌గా బయలుదేరాడు కోర్టుకి.

దుర్గారావు చూసి, "ఏంటి కోర్టుకేనా?" అనడిగాడు.

"నువ్వు బండెక్కరా బామ్మర్ది," అని నవ్వుతా బండి స్టార్ట్ చేసాడు.

"ఏదో జడ్జిగారి కొత్తల్లుడిలా వుంటే డౌట్ వచ్చిందిరా," అన్నాడు దుర్గారావు వెనకాల కూర్చుని.

కోర్టులో యధావిధిగా నెలరోజులకి రెండో వాయిదా ఇచ్చారు.

రాజు సోడాకొట్టు దగ్గరాగిపోయి దుర్గారావుని, టౌనుకెళ్లి హోటల్లో అన్నం తిని వచ్చేయమన్నాడు.

"నువ్వు?"

"అంటిపళ్లు తిని కూల్డ్రింక్ తాగుతాను. నువ్వెల్లెహే!" అన్నాడు. దుర్గారావు వెళ్లిపోయాడు.

శ్రీదేవి నిమ్మసోడాల్లోకి నిమ్మకాయలరసం పిండుతోంది.

లోపలికెళ్లి ఎదురుగా నిలబడ్డాడు. శ్రీదేవి చూసింది.

"కోర్టు వాయిదా పని," అన్నాడు నవ్వుతా.

శ్రీదేవి నవ్వింది.

"ఆర్టోసా?"

"మీ ఇష్టం," అన్నాడు మాటలు నేర్చుకున్న రాజు.

"నీ పేరేంటి?"

"రాజు."

"మొన్నట్నుంచి మా నాన్న మిమ్మల్ని చూస్తున్నాడు. ఎందుకు మాటిమాటికీ వస్తున్నారు?" అంది కొత్తమనిషిలా, అప్పటివరకూ చూడని మనిషిలా.

రాజుకి మతిపోయింది. క్షణం ముందు తనని చూసి నవ్విన నవ్వు ఇంకా గుర్తుంది. ఏం జవాబు చెప్పాలో తెలియక, "నీ పేరు శ్రీదేవి కదా?" అన్నాడు.

"నేను చెప్పేదిను. నాకు మొదటిరోజే అర్థమైంది. ఇంక ఇలా రాకు. మా నాన్నకి తెలిస్తే నన్ను సంపేత్తాడు."



“మరి ఇన్ని రోజులూ, ఇందాకడిదాకా నవ్వావు. మాటాడావ్?”

“నేను రోజూ అందరితో నవ్వుతానే మాటాడ తాను.”

“నేను కోర్టుకి వచ్చానని తప్పుడు మనిషిని అనుకున్నావా?”

“కాదు...! నువ్వెళ్లు. మా నాన్నొస్తాడు.”

“ఫోన్ నెంబర్ ఇవ్వు,” అన్నాడు రాజు, శ్రీదేవి చేతిలో ఉన్న సెల్‌ఫోను చూసి.

”ఇది నాది కాదు. మా నాన్నది. అయినా ఫోన్ నెంబర్ ఎందుకు?” అంది కొంచెం కటువుగా.

డబ్బులు ఇచ్చేసి, కాలవ దగ్గరికి వచ్చేసాడు రాజు. గొంతులో ఏదో అడ్డబడినట్టుంది. మొదటిసారి పోలీసులు కొట్టిన దెబ్బలకంటే బాధగా ఉన్నాయ్ శ్రీదేవి మాటలు. కానీ శ్రీదేవి నువ్వు అనడం రాజు కెంతో నచ్చింది. నల్ల వంతెన మీదకొచ్చి కూర్చున్నాడు. వాలీబాల్ ఆడే కుర్రోళ్లు నెట్ బిగించుకుంటున్నారు. పక్కన బూస్టింగ్ ప్రాక్టీస్ చేస్తున్నారు కొంతమంది. ఇంకక్కడ ఉండలేక వెళ్లిపోయాడు.

కొట్లో, శ్రీదేవి రాజు గురించే ఆలోచిస్తా ఉంది.

అంత కటువుగా మాట్లాడకుండాల్సింది అను కుంది. చేతిలో రాజు ఇచ్చిన పదిరూపాయిల కాయితం ఉంది. బయటకు వచ్చి వంతెనవైపు చూసింది. కనబడలేదు. కనబడతాడేమోనన్న భయం, కనబడాలన్న కోరికకూ మధ్య అడుగు ముందుకీ వెనక్కీ పడుతోంది.

ఆడదంటే దాహమున్న చూపులు శ్రీదేవికి చిన్నప్పటి నుంచీ తెలుసు.

కొట్లో కూర్చుంటే డబ్బులు ఇచ్చే నెపం మీద చేతులు పట్టుకు నొక్కే పెద్ద మనుషుల నుంచి, ఏంటి సీనా ఉండలు ఇంత సిన్నగా ఉన్నాయని చూపులు తన గుండె మీద పెట్టి మాటాడే కుర్రాళ్ల మాటల వరకూ అన్నీ తెలుసు.

సోడాలు, అరటిపళ్లులాంటివి అమ్ముకుంటారని మిగతావి కూడా అమ్ముకుంటారేమో అన్న అభి ప్రాయం ఉన్న జనాల్ని కూడా చూసింది. రాజు చేతికి బేడీలతో నుంచున్నప్పుడు, ముందు శ్రీదేవే చూసింది. లేత గడ్డం. వెనక్కి దువ్విన జుట్టు. దీపాల్లా వెలిగే కళ్లతో బెరుగ్గా మాట్లాడే రాజుతో మొదటిచూపులోనే ఇష్టపడిపోయింది. ప్రతిరోజూ అతనికి వాయిదా ఉంటే బావుణ్ణు అనుకుంది. మళ్లీ నల్లవంతెన మీదకొచ్చింది. రాజు కనబడలేదు.

*

రాజు, దుర్గారావు ఇద్దరూ లంగరేసిన నావలో కూర్చుని బీర్ తాగుతున్నారు. నావకి పూసిన తారు లాంటి చీకటి చుట్టూ.

రాజు జరిగింది చెప్పాడు.

“ఏం మాటాడుతున్నావ్ బా, ఉన్న కేసులు సరిపోవా?” అన్నాడు దుర్గారావు నవ్వుతా.

రాజు, ఏం మాట్లాడలేదు.

శ్రీదేవి మంచంమీద ఏ వైపు తిరిగి పడు కుంటుంది? ఏ రంగు నైటీ ఏసుకునుంటుంది? లాంటిదేదో ఆలోచిస్తున్నాడు.

“ఒరేయ్...! వదిలేయ్, మొన్న బొజ్జావారిపేటలో సీరియల్ లైటింగ్‌కి వెళ్లినప్పుడు తగిలింది చూడు. ఆ పిల్లని ట్రై చెయ్. ఆ పిల్లబాబు గవర్నమెంటు టీచరు. సుబ్రంగా బతుకు,” అన్నాడు.

“పోరా బాడుకో...”

“ఒరే...! నువ్వు పొడిసినోడు మళ్లీ హాస్పిటల్లో జాయినయ్యాడంట తెలిసిందా?” అన్నాడు దుర్గారావు గుటక మింగుతా.

రాజుకి గొంతులో చేదుగా అనిపించింది, తాగు తున్న బీరు కంటే కూడా. “ఏవయ్యింది మళ్లీ?”

”బీర్జాల్లో ఏదో సెప్టిక్ అయ్యిందట. ఆడు ఇంక ఫిట్టింగ్‌కి పనికిరాడంట. ఆడు అలాగుంటే కేసు కొట్టరేమో? ప్స్... ఏ కాలు మీదో పొట్ట మీదో గుచ్చు కున్నా సరిపోను. లుంగీ ఎత్తుకుని వచ్చి మరీ పడ్డాడు.”

“ఎవడినన్నా కొట్టాలంటే కత్తులూ, కొడవళ్లు పట్టుకురాడం కాదు, కడ్రాయరు ఏసుకుని రావాలి,” అనగానే దుర్గారావు పక్కుమని నవ్వాడు. బీరు నోట్లోంచి బయటకు వచ్చింది. ఇద్దరూ నవ్విన నవ్వుకి నావ అటూ ఇటూ ఊగింది.

“ఇంకా నయం మెయిను కుర్రోడికి ఏం కాలేదు. ఆడు కాకినాడ ఎల్లి పళ్లు కట్టించుకున్నాడంట. ఆడికి

అయ్యుంటే ఈపాటికి నిన్నూ, నన్నూ చంపేసి సముద్రంలో పడేద్దురు," అన్నాడు దుర్గారావు.

నవంబరు నెల కావడంతో మంచు ముసురు పట్టినట్టు పట్టేసింది. ఏటి గట్టు మీదకి ఎవడో చెంబు పట్టుకుని వచ్చాడు. కూర్చుని చుట్ట వెలిగించాడు. నిప్పనానుకుని సన్నని పొగ పైకి లేచింది. అచ్చం గుండెనానుకుని బాధ పైకి లేచినట్టు. ఇద్దరూ నావలో నుంచి లేచి సీసాలు రేవులో పడేసి వెళ్లిపోయారు. రాజు ఇంటికెళ్లి మంచం మీద పడుకున్నాడు.

కళ్లు మూసుకుని శ్రీదేవి మొహాన్ని విప్పుకుని చూస్తా పడుకున్నాడు.

*

మూడో వాయిదా.

సముద్రంలో వాయుగుండం.

గాలికి చెట్లు ఊగిపోతున్నాయ్. ఈలచెట్ల మీద సముద్రపుగాలి శబ్దం వినబడతా ఉంది. కొన్ని ముచ్చెట్లు హోరు గాలికి ఇరిగిపోతా పడిపోతున్నాయ్. అందరూ వద్దని చెప్పినా రాజు ఒక్కడే కోర్టుకి బయలు దేరాడు. భట్నవిల్లి దాటిన తర్వాత భోరుమని వర్షం. అలా తడుస్తూనే నల్లవంతెన వైపు వచ్చాడు. వంతెన కింద కొంచెంసేపు నుంచున్నాడు. కోర్టు దగ్గర జనాలు ఎవరూ లేరు. కొత్త లాయర్ ఒక్కడే కనబడుతున్నాడు. శ్రీదేవి సోడా సెంటర్ మూసేసి ఉంది. బయటే ఒదిలేసిన ఖాళీ కూల్డ్రింక్ సీసాల్లోకి వర్షం నీళ్లు వెళ్లిపోయాయ్. పచ్చి అరటిగెల ఒకటి బయటే ఉంది. రాజు లోపలికెళ్లి బల్ల మీద కూర్చున్నాడు. వంతెన కింద కొంతమంది జనాలు గొడుగుల్లో తిరుగుతున్నారు. కన్ను దూరని చీకటి. నల్లగా వర్షం. గొడుగులో ఎవరో మొహం కనపడకుండా కొట్టువైపు వస్తున్నారు. గొడుగు మూసి లోపలికొచ్చింది ఆ ఆకారం.

శ్రీదేవి.

రాజు పైకి లేచాడు.

పావడా మోకాళ్ల కిందకి లేపి కట్టుకుని తల నుంచి కింద దాకా పాలితిన్ కవర్ కప్పుకొని ఎదురు పడింది. గుండెల్లో గట్టిగా ఓ ఉరుమురిమితే మెరుపు కళ్లల్లోంచి వచ్చింది రాజుకి. మొట్టమొదటిసారి అదృష్ట వంతుణ్ణని నమ్మాడతను. వర్షంలో తడిసి, నాని పోయిన అతని శరీరాన్ని ఒక వెచ్చని చూపుతో వెలిగించింది శ్రీదేవి.

"ఎలా ఉన్నావ్?" అడిగింది శ్రీదేవి మొహం తుడుచుకుంటూ. వర్షానికి జాకెట్ తడిచి బాడీ కనబడుతుంది. తన ఎద వైపే చూస్తూ,

"నాకు వాయిదా అని తెలుసా?"

కొట్టు లోపలి గది తాళం తీసింది.

"చెప్పు నీకు తెలుసా?"

రాజు తనని ఎక్కడ చూస్తున్నాడో తెలిసినా, శ్రీదేవి మౌనంగానే ఉంది. తన మౌనమే అంగీకారం అన్న భరోసాతో చేయిపట్టుకుని, "నాకోసమే కదా వచ్చింది? అన్నాడు .

"నువ్వు నా కోసం కాదా వచ్చింది?" అంది.

చేయి వదిలేసాడు.

శ్రీదేవి తలుపు తీసి, "లోపలికిరా, సొల్లోన కొడుతోంది," అంది. నెలరోజుల దూరం అంత దగ్గర చేస్తుందని ఇద్దరూ ఊహించలేదు.

శ్రీదేవి గల్లా పెట్టె దగ్గర స్టూల్ మీద కూర్చుంది. రాజు సోడాలు తిప్పే బల్ల మీద కూర్చున్నాడు. వర్షపు చినుకుల్లాగా ఇద్దరి మధ్యా మాటలు తెగ కురుస్తున్నాయ్. ఇద్దరూ తడుస్తున్నారు. నవ్వులు బుడగల్లా తేలుతున్నాయ్. వర్షం తెరాబిచ్చింది. సోడా సెంటర్ దగ్గర కొత్తగా పెట్టిన డబ్బాఫోన్, నెంబర్ తీసుకున్నాడు రాజు. తన ఫోన్ నెంబర్ ఇచ్చి ఒక్కసారి ముట్టుకుని వద్దామని శ్రీదేవి దగ్గరికెళ్లి ఓడిపోయి బయటకు వచ్చేసాడు. తర్వాత నాలుగో వాయిదా రాకుండానే శ్రీదేవిని చాలాసార్లు చూసే అవకాశం వచ్చింది.

కాలువ దిగువన, స్మశానానికి వెళ్లే దార్లో ఒక మొక్కతోట. దాంట్లో రెండు కాయని మావిడిచెట్లు. స్మశానం దారి కాబట్టి అక్కడికి అస్సలు జనం రారు. తోటలో కూర్చుంటే ఒక్క నల్ల వంతెన తప్ప ఇంకేం కనబడదు. దూరంగా వాలీబాల్ ఆడే కుర్రోళ్ల కేకలు తప్ప ఇంకేం వినిపించవు. అక్కడ కలుసుకునేవాళ్లు ఇద్దరూ. ఆ తోట గురించి శ్రీదేవే రాజుకి చెప్పింది.

నల్ల వంతెన దిగువనున్న తోటలో రోజూ కలుసుకునేవారు. ఫోన్లో ముద్దు పెట్టిన ధైర్యాన్ని మొదటిసారి

ఇద్దరు కలిసినప్పుడు చూపిద్దాం అనుకున్నారు కాని ఎదురెదురుగా ఉన్నప్పుడు సిగ్గేసి మానేశారు. ముద్దు గురించి మాట వచ్చేదే కాదు.

ఆ రోజు శ్రీదేవి పుట్టిన రోజు. రాజు కొత్త మోడల్ ఫోను కొన్నాడు. కొట్టు దగ్గరికి వెళ్తే చీకటపడ్డాక తోట లోకి వస్తానని చెప్పింది శ్రీదేవి. రాజు ఆరుగంటలకల్లా తోటలోకి వెళ్ళిపోయాడు. మావిడిచెట్టు కింద అంటాకులు మెత్తగా వేసి కూర్చున్నాడు. కొంచెంసేపు దుర్గారావుతో మాట్లాడాడు. ఏడయ్యింది. వాలీబాల్ కుర్రోళ్లు మ్యాచ్ ఆపేసారు.

శ్రీదేవి రాలేదు.

ఇంకో గంట చూసాడు. రాలేదు. వెళ్లిపోదామని లేచి ఫ్లాష్‌లైట్ వేసుకుని దారి చూసుకుంటా వస్తుంటే దార్లో వుంది శ్రీదేవి. ముదురాకుపచ్చ పట్టులంగా వోణీ. రాణిరంగు జాకెట్టు చూస్తుంటే మహారాణిలా మెరిసి పోతా వుంది. దగ్గరికి వెళ్లాడు. గుడికెళ్లి వచ్చినట్టు కర్పూరం ఆగరొత్తుల వాసన వచ్చింది. నుదుటి మీద కుంకుమబొట్టు కనిపించింది. శ్రీదేవి రాజు చేయి పట్టుకుని మావిడిచెట్టు కిందకి తీసుకు వచ్చింది.

"గొమ్మున ఎలిపోవాలి," అంది. ధూపమేసినట్టు ఉంది ఆ పిల్ల నోట్లో నుంచి వచ్చే గాలి.

కొత్తఫోను ఇస్తూ... "నువ్వు రాణిలా ఉన్నావ్..."

"అవునా! యే దేశానికి? మా నాన్న చూసాడా అంతే!" అంటూ నవ్వి, రాజు పెదాల మీద ముద్దు పెట్టింది.

రాజుకి ఒళ్లంతా కాలిపోయినట్టు, అక్కడున్న గాలి మొత్తం ఆగిపోయినట్టు ఊపిరి ఎవరో నొక్కి పట్టి గుండెను అదిమినట్టు అనిపించింది ఒక్క క్షణం. నడుం మీద చెయ్యేసి బలంగా లాగి బుగ్గ మీద ముద్దుపెట్టాడు.

"నేనెక్కడ పెట్టాను, నువ్వెక్కడ?" అని నవ్వుతా శ్రీదేవి అడుగుతుండగానే ఆ పిల్ల పెదాల్ని తన పెదాలతో మూసేసాడు. ఒకరి నిశ్వాశ ఒకరు శ్వాశగా తీసుకుంటున్నారు.

లేత ఒళ్లు. తీయని పెదాలు. లిల్లీపూలలాంటి సువాసన తగులుతోంది రాజుకి.

ఇద్దరూ కింద మెత్తని అంటాకుల మీద పడుకున్నారు.



కాళ్లకి లేత గడ్డి గుచ్చుకుంటూ ఉంది. శ్రీదేవి పట్టీలు చినుకులు పడినట్టు శబ్దం చేస్తున్నాయ్.

వెన్నెల వెలుగులో జాకిట్ హుక్సు పటపటా ఊడాయి. చేతికేసుకున్న మట్టిగాజులు రెండుమూడు పగిలాయి, గాజులుకున్న తగరం బుగ్గలకంటుకుంది. చీకటిలో నిశ్శబ్దం కొన్నిసార్లు మత్తు ఎక్కించే మధువులా ఉంటుంది. అదే మత్తులో ఇద్దరూ లోకం మరిచిపోయారు. ఈ వెన్నెలరాత్రి సాక్షిగా, ఎవరూ రాకుండా కాపలాగా నల్ల వంతెన ఉంది.

జీవితంలో మర్చిపోడానికి వీలులేని ఒక అనుభవాన్ని ఇద్దరూ కలిసి మోశారు. అతను చేయి తాకిన ప్రతీ చోటూ ఆమెకి కొత్తగా కనబడింది. ఇద్దరికీ చెమటలు పట్టేశాయ్. కిందున్న అంటాకులు కూడా తడిసిపోయాయి. ఇద్దరూ లేచారు. ఏం మాటల్లేవు. ఫ్లాష్‌లైట్ వేసాడు రాజు. ఇద్దరూ చెప్పులు ఎక్కడున్నాయో చూసుకుని వేసుకున్నారు. మెరుస్తున్న రాజు బుగ్గని తన పైటతో తుడిచి రాజు చేతిని తీసుకుని గుండెల మీద పెట్టుకుంది. ఇద్దరూ తోటలో నుంచి బయటకి నడిచి వచ్చారు. నల్ల వంతెన మీద ఇద్దరూ నుంచున్నారు. రోడ్డు మీద ఎవరూ లేరు. శ్రీదేవి చేయి ఊపి దిగువ రోడ్డులో వెళ్లిపోయింది. రాజు గాలిలా తేలికైపోయి ఎలా వచ్చాడో తెలియకుండా ఇంటి కొచ్చాడు.

*

సంక్రాంతి రోజులు. కోర్టుకి సెలవు. సోడా సెంటర్కీ సెలవు. శ్రీదేవి ఫోన్ చేసి అమలాపురం బస్టాండ్ పక్కనున్న డీలక్స్ థియేటర్కి సినిమాకి రమ్మంది. ప్రేమించిన అమ్మాయితో మొదటిసారి సినిమా అంటే ఒకేసారి పది రంగులరాట్నాలు ఎక్కినట్టు. రాజు ఎక్కాడు.

సినిమా మొదలైంది. రాజు చేతిలో శ్రీదేవి చేయి. ఊపిరి తగిలేంత దగ్గరగా ఆమె మెడ. ఊపిరి ఆగిపోయేంత గుండె వేగం. మత్తుగా తగులుతున్న క్యూటీకుర పౌడర్. "సినిమా చూడు," అంది పక్కకి తిరిగి చూడకుండా.

"మనం పెళ్లి చేసుకుందామా?"

"ఇక్కడా ఆ మాటలు..! అది చెప్పడానికి సినిమా కెందుకు?"

మాట పూర్తవకుండానే, పెదాల మీద ముద్దు పెట్టాడు.

శ్రీదేవి చేయి ఒకసారి ఒణికింది.

వెనకాల సీట్లో ఉన్నవాడు ఇది చూసి ఇంకా సినిమా చూడడం మానేసాడు. ఇంకేం చేసుకుంటారో అని కంగారుపడిపోతున్నాడు.

"బుద్ధి లేదు నీకు," అని రాజు బుగ్గ మీద ముద్దు పెట్టి నవ్వింది.

ఇంటర్వెల్ వరకూ అలాంటివి నడిచాయి. ఇంటర్వెల్ అయిన తర్వాత అసంపూర్ణంగా మిగిలిపోయిన ముద్దులూ, మాటలూ నడిచాయ్. సినిమా అయిపోయింది. శ్రీదేవి పెదాల వంక చూసాడు రాజు. శ్రీదేవి రాజు కళ్ల వంక చూళ్లేదు.

"ముందు నువ్వెళ్లిపో. ఇక్కడ అంతా మాకు తెలిసినోళ్లే," అంది శ్రీదేవి.

"గేటు వరకూ వస్తాను," అని చేతిని పట్టుకుని గేటు దగ్గరకు వచ్చాడు. థియేటర్ నుంచి బయటకు రాగానే శ్రీదేవి వాళ్ల నాన్న ఎదురుగా ఉన్న టీ కొట్టు దగ్గర టీ తాగుతూ ఇద్దర్ని చూసేసాడు.

శ్రీదేవి చేతిని వదిలించుకుని పారిపోయింది. రాజు జనంలోకి తప్పుకుని పక్కకి వెళ్లిపోయాడు.

*

మళ్లీ వాయిదా రావడానికి నలభై రోజులు ఉంది. శ్రీదేవి ఫోను లేదు. కొట్టు దగ్గర కనబడలేదు. పిచ్చెక్కిపోతోంది రాజుకి.

మధ్యలో కోర్టు వైపుకు వెళ్లాడు కానీ శ్రీదేవి కనిపించలేదు. కొట్లో వాళ్లమ్మ.

"ఇల్లు మద్దూవారిపేట అని చెప్పింది. కానీ ఇల్లెక్కడో తెలీదు," అన్నాడు రాజు దుర్గారావుతో.

"ఒరే...! ఈ కేసు సంగతి తేలిపోని, తర్వాత చూద్దాం," అన్నాడు దుర్గారావు.

"నువ్వు రాకపోతే చెప్పు, నేను వెళ్తా," అన్నాడు రాజు.

*

రాజు, దుర్గారావు ఇద్దరూ మద్దావారిపేట వచ్చారు. పొద్దున్న నుంచి తిరుగుతున్నారుగాని ఇల్లు ఎక్కడో తెలియలేదు. ఎవర్నన్నా అడిగితే వాళ్ల నాన్నకి చెప్పేస్తారని ఎవర్నీ అడగలేదు.

"మిట్టమధ్యాన్నం... నడు, రేపొద్దాం," అన్నాడు దుర్గారావు.

"ఈ ఒక్క వీధి ఎతికేసి వెలిపోదాం," అని రాజు వీధిలోకి వెళ్లాడు. వీధి చివర డాబా ఇల్లు. పైన మిరప కాయలు ఆరబెట్టి కిందకు దిగుతోంది శ్రీదేవి. కానీ దిగులుకి అస్పష్టమైన ఆకారం వచ్చినట్టు అనిపించింది. కన్నీళ్లకి కొత్త రుచి వచ్చినట్టుంది. గేటు తీసుకుని సరాసరి మెట్ల మీదకి వెళ్లి శ్రీదేవిని పైకి తీసుకుపోయాడు. మిరపకాయలు ఎండబెట్టిన చేతులని కూడా చూసుకోకుండా, రాజు మొహం పట్టుకుని ఏడ్చింది శ్రీదేవి. బెంగ అంటే ఎలా ఉంటుందో మొట్ట మొదటిసారి తెలిసింది రాజుకి. ఎవరన్నా చూస్తారేమో అన్న భయం కూడా లేకుండా గట్టిగా పట్టుకున్నాడు. రోడ్డు మీద కరెంట్ స్తంభం దగ్గర నుంచి వీళ్లిద్దరినే చూస్తున్నాడొకడు. అది చూసి వీధి చివరున్న దుర్గారావు బండి స్టార్ట్ చేసి ఆ ఇంటి దగ్గరికి వచ్చి హారన్ కొట్టాడు.

"ఎలిపో... నేను ఫోన్ చేస్తాను. మా నాన్నొస్తాడు. చూసాడా సంపేస్తాడు," అని బతిమాలితే రాజు కిందికి వచ్చేసాడు. వీధిలో అతను, దుర్గారావు బండి దగ్గరికి వచ్చి "ఏయ్, ఎవరు కావాలి? ఎవరి తాలూకా?" అని అడుగుతున్నాడు. దుర్గారావు ఏం పట్టించుకోకుండా హారన్ కొడుతున్నాడు. రాజు కిందకి వచ్చిన వెంటనే బండి ఎక్కాడు. అతను కేకలేస్తున్నా పట్టించుకోకుండా బండి ముందుకు ఉరికించాడు దుర్గారావు.

*

గొల్లగరువురేవుకి కొంచెం దూరంలో ఫోను పట్టుకుని అటూఇటూ తిరుగుతున్నాడు రాజు. రేవులోకి అవతల ఒడ్డునున్న కేశనకుర్రు నుంచి వచ్చిన ఒక నావ ఆగింది. రాజు ఫోను మోగింది. ఫోనెత్తగానే ఏడుపు వినిపించింది.

"మా నాన్న కొట్టాడు, కోర్టు దగ్గర నువ్వు కనబడితే చంపేస్తానని మా అన్నయ్య కూడా కొట్టాడు. ఇంక కష్టం రాజు మర్చిపో."




"మర్చిపోతావా?"

శ్రీదేవి ఏడుస్తోంది. "పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. నిన్నే బండారులంక నుంచి ఒకడొచ్చాడు." వెక్కిళ్లు వినబడుతున్నాయ్. వెన్నెల ఒంట్రు మట్టి మీద పడి చిరాగ్గా ఉంది.

"పారిపోయి పెళ్లి చేసుకుందాం, నాతో వస్తావా? నన్ను నమ్ముతావా?"

"మా నాన్న చంపేస్తాడు."

"నన్ను నమ్ము...!"

"మరి నీ కేసు? నువ్వు కోర్టుకు రావాలి కదా? వస్తే మా నాన్న నిన్ను బతకనివ్వడు."

"వచ్చే నెలలోనే చివరి వాయిదా. ఈరోజే లాయర్ చెప్పాడు. అన్నీ అమ్మి డబ్బులు కూడా సర్దేశాను. కేసు కొట్టేస్తారు."

"ఎప్పుడు చివరి వాయిదా?"

"వచ్చే నెల మూడో తారీఖు. నువ్వు ఒక పని చెయ్. సంబంధాలు తీసుకొచ్చినా ఏం మాట్లాడకు. మూడో తారీఖున, నువ్వు కొత్తపేట బస్టాండ్లో ఉండు. నేనొచ్చేస్తా. వచ్చేటప్పటికి మధ్యాన్నం అవుతుంది."

"నేను ప్రాణం పోయినా నీ కోసం అక్కడే ఉంటాను." ఫోన్ కట్ అయ్యింది.

మళ్లీ చేస్తే స్విచాఫ్ వచ్చింది.

*

ఏప్రిల్ నెల. మూడో తారీఖు. సోమవారం. చివరి వాయిదా.

రాజు, దుర్గారావు, ఇంకా ఊళ్లో ఇద్దరూ కుర్రోళ్లు కోర్టు దగ్గరికి వచ్చారు. శ్రీదేవి నాన్న ఉంటే గొడవ పెడతాడని దుర్గారావు ఊళ్లలో వాళ్లని తీసుకుని వచ్చాడు. సోడాకొట్టు మూసేసి ఉంది. రాజు కొట్టు వైపు ఒకసారి చూసాడు.

ఎంతో వైభోగం అనుభవించి కూలిపోయిన రాణీ మందిరంలా ఉంది. జ్ఞాపకాలు ఆ కొట్టు చుట్టూ జిల్లేడు మొక్కల్లా చావకుండా ఇంకా బతికే ఉన్నాయ్.

అప్పుడే కోర్టుకొస్తున్న ఎదుర్లంక లాయర్ వీళ్లకి ఎదురొచ్చి, "మనదే ఫస్ట్ హియరింగ్. కేసు కొట్టేస్తున్నారు. నేను మొన్న పదిరోజుల క్రితమే జడ్జిగారితో అంతా మాట్లాడేసాను. అంతా సర్దుబాటు చేసేహాను. మీరేం కంగారుపడొద్దు. మహా అయితే ఫైన్ ఏస్తాడు. అంతే," అన్నాడు ఉత్సాహంగా.

రాజు దుర్గారావుని పక్కకు పిలిచి, "నువ్వు కొత్తపేట బస్టాండ్‌కి వెళ్లి శ్రీదేవి దగ్గరుండు. ఇదైన వెంటనే నేనొచ్చేత్తా."

"ఒరే...! మీ బాబుకి తెలిస్తే?"

"మా బాబు సంగతి నేను చూసుకుంటా. నువ్వెళ్లు," అని దగ్గరకి పిలిచి డబ్బులు జేబులో పెట్టాడు. దుర్గారావు వెళ్లిపోయాడు. లాయరు, రాజు లోపలికెళ్లారు. జడ్జిని చూసిన వెంటనే గూబమీద లాగి పెట్టి కొట్టినట్టైంది లాయర్కీ, రాజుకీ. ఇద్దరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు.

కొత్త జడ్జి కూర్చుని ఉన్నాడు.

ఊరెళ్లి డైరెక్ట్‌గా కోర్టుకే రావడంతో ఆ విషయం లాయర్కి తెలియలేదు. అవతలివైపు లాయర్ బీర్జాలలో ఇన్ఫెక్షన్ వల్ల మళ్లీ అతను హాస్పిటల్లో అడ్మిట్ అయ్యాడని చెప్పాడు. ఒంగోబెట్టి కొట్టినట్టు అయ్యింది. ఈ రెండు విషయాలు ఇద్దరికీ తెలియవు.

కొత్త జడ్జి రాజు వైపు చూసి ఒక సంవత్సరం సాధారణ ఖైదీగా శిక్ష వేసాడు.

రాజమండ్రి సెంట్రల్ జైలు.

*

నిమిషాల్ని, గంటల్ని, రోజుల్ని శ్రీదేవి ఆలోచనలతో వెలిగించుకుని కాల్చి బూడిద చేసుకుంటున్నాడు రాజు. బూడిద కుప్పంతా కన్నీళ్లతోనే తడిసిపోతోంది రోజూ. చేసిన పని, పడ్డ శిక్ష గురించి ఏమాత్రం ఆలోచన లేదు అతనికి. శ్రీదేవి నుంచి విడిపోవడం మాత్రమే పెద్ద శిక్షగా తోస్తోంది. అతని లోపల చీకటి సగం తినేసింది రాజుని. పదిరోజులకే సగం అయిపోయాడు మనిషి. ఇంకో ఇద్దరు ఖైదీలు. నాలుగు గోడలు.

ఒకరోజు దుర్గారావు వచ్చాడు.

ఆరోజు కొత్తపేటకి శ్రీదేవి రాలేదని చెప్పి వెళ్లిపోయాడు.

రాజు ఆ రాత్రే చచ్చిపోదామని ప్రయత్నించాడు. తప్పుచేసి వచ్చిన ఇద్దరు ఖైదీలు మానవత్వంతో కాపాడారు. ఎందుకు రాలేదో తెలియదు. ఏమైందో తెలియదు. రాజుకి పిచ్చెక్కిపోతోంది.

దుర్గారావు మళ్లీ రాలేదు. కొన్నాళ్లకి రాజు నాన్న వచ్చి చూసి వెళ్లిపోయాడు. జైలులోకి ఎవడన్నా కొత్త ఖైదీ వస్తే ఏ కోర్టు అని అడుగుతున్నాడు. అమలాపురం అంటే, అక్కడ సోడాకొట్టు ఉందా, అక్కడ కొట్లో అమ్మాయేమైనా కనిపించిందా అని అడుగుతున్నాడు. ఒక రోజు జైలర్ గదిలో కరెంటు సమస్య వస్తే రాజు ఎలక్ట్రిషియన్ అని పిలిపించారు. అలా ఎలక్ట్రిషియన్‌గా జైలు మొత్తం తెలిసింది. చిన్నచిన్న పనులకి పిలుస్తున్నారు. దానివల్ల ఆదివారం కోడిమాంసం ఒక గరిటె ఎక్కువ వేస్తున్నారు.

దుర్గారావు కోసం చూస్తున్నాడు రాజు.

ఒకరోజు అమలాపురం, ఎస్. యానాం దగ్గర నుంచి ఒక ఖైదీ వచ్చాడు. రాజు వెళ్లి అమలాపురం కోర్టు దగ్గర శ్రీదేవి సోడా సెంటర్ ఉందా అని అడిగితే, అక్కడేం లేదని చెప్పాడు.

దుర్గారావు వచ్చాడు.

*

రాజు బాగా చిక్కిపోయాడు. కళ్లు లోపలికి పోయాయ్. చేతుల మీద నరాలు పైకి తేలుతున్నాయి. రోజూ కొంచెం కొంచెం చచ్చిపోతూ ఉన్నాడు. "శ్రీదేవి గురించి ఏమైనా తెలిసిందా?" అంటే,

"వదిలేయ్ రా. ఆ పిల్ల ఎవడ్నో పెళ్లి చేసుకుని ఎక్కడో ఉండుం టుంది. నువ్వు బయటికొచ్చేవరకూ

బతికుండు సాలు,'' అన్నాడు. కోపంగా. రాజుని అలా చూసే ధైర్యం చేయలేక మళ్లీ ఇంకెప్పుడూ దుర్గారావు జైలు దగ్గరికి రాలేదు .

సంవత్సరం అయ్యింది.

రాజు బయటకు వచ్చాడు.

ఎదురుగా దుర్గారావు. వెళ్లి అమాంతంగా రాజుని పట్టుకుని ఏడ్చేశాడు. రాజుకి కన్నీళ్లన్నీ జైలులోనే ఇంకిపోవడంతో ఒక్కచుక్క నీరు రాలేదు. ఇద్దరూ రాజమండ్రి బస్టాండికి వచ్చి అమలాపురం బస్సెక్కారు.

"అమ్మా నాన్న ఎలాగున్నారు?'' అడిగాడు రాజు.

"మీ అమ్మ బెంగ పెట్టుకుని సగం అయిపోయింది,'' అన్నాడు దుర్గారావు.

చివరి సీట్లో కిటికీ పక్కన కూర్చుని కిటికి తీసి బయటికి చూస్తున్నాడు రాజు.

"వాడెలా ఉన్నాడు? హాస్పిటల్ నుంచి బయట కొచ్చాడా?''

"ఆడికేం బంగారంలా ఉన్నాడు.''

బస్సు ధవళేశ్వరం దాటి కడియంవైపు వెళ్తుంది.

రాజు ఆ చల్లగాలికి పడుకున్నాడు.

అమలాపురంలో బస్సు మారి పల్లంకుర్రు బస్సు ఎక్కారు. బస్సు నల్ల వంతెన మీద నుంచి కిందకి దిగింది.

కోర్టు వైపు చూసాడు రాజు.

శ్రీదేవి సోడా సెంటర్ దగ్గర నేరమూ శిక్ష కనబడ్డాయి. పగిలిపోయిన గుండెలా ఉంది ఆ సోడాకొట్టు.

బస్సు గుండెల మీదకు ఎక్కినట్టు ఎర్ర వంతెన ఎక్కింది.

*

జ్ఞాపకాలు దుక్కుబెడ్డల్లా గట్టిగా తగులుతున్నాయి. మావిడిచెట్టు కింద మట్టంతా చేత్తో తడిమాడు. భోరుమని ఏడ్చాడు. చెట్టుకి కొంచెం దూరంలో పెద్దపెద్ద చీమలపుట్టలు పెట్టున్నాయ్.

రోజూ అక్కడికొస్తాడు. అర్ధరాత్రి వరకూ అక్కడే ఉంటాడు. అక్కడే తాగి ఒక్కోసారి తెల్లార్లు అక్కడే పడుంటాడు. పొద్దున్నే దుర్గారావు వచ్చి తీసుకుపోయే వరకు పడుంటాడు. నల్ల వంతెన కింద తోటలోకి వెళ్తుంటే వాలీబాల్ ఆడే కుర్రోళ్లు కనిపించారు. అప్పుడు తాను చూసిన వాళ్లెవ్వరూ లేరు.

దాదాపు రెండు సంవత్సరాల క్రితం బ్యాచ్చీ అతను చూసింది. మావిడిచెట్టు కింద కూర్చున్నాడు. దూరంగా చీమలపుట్టలో నుంచి చీమలు రాజు కూర్చున్న దగ్గర నుంచి అలా అంటిచెట్టు మొదళ్లలోకి వెళ్లి మాయమవుతున్నాయ్. దూరంగా నల్ల వంతెన కనిపిస్తోంది. రాజు ప్యాంటు జేబులో నుంచి నిబ్బు తీసి తాగి అక్కడే పడిపోయాడు. దుర్గారావు రాజుని వెతుక్కుంటూ వచ్చాడు.

తాగి సోయ లేకుండా పడున్న రాజుని చూసాడు. తట్టుకోలేకపోయాడు. ఏం చెప్పాలి, ఎలా చెప్పాలి ఎవరికి చెప్పాలి. చెప్పే ధైర్యం తనకి లేదు. విని బతికే ధైర్యం రాజుకి ఉందా? కాని ఈ నిజాన్ని మోసే శక్తి తనికి లేదు. ఈ భారాన్ని ఎలా మోయాలి దేవుడా...?

ఆకాశం ఎర్రగా మారి, సూర్యుడు కిందకి దిగబోతున్నాడు. దుర్గారావు నల్ల వంతెన వైపు నడిచాడు.

"ఎక్కడ మొదలయ్యాడు రాజు? ఎందుకు కలిసింది శ్రీదేవి? వీటన్నిటికీ నువ్వే సాక్షి. అందుకే



నీకే చెబుతున్నా విను," అంటూ నల్ల వంతెనతో ఆక్రోశంగా చెబుతున్నాడు.

*

ఆ రోజు శ్రీదేవి రాజు కోసం కొత్తపేట బస్టాండ్‌కి వచ్చింది. సాయంత్రం దాక తను రాజుకోసం ఎదురు చూస్తూనే ఉంది. నేను తనని కలిసేలోపే వాళ్ల అన్న, నాన్న వచ్చి లాక్కెళ్లారు. నేను రాజు గురించి చెబుదా మనుకున్నా కుదరలేదు. నన్ను చూస్తూనే వెళ్లిపో యింది. తరువాత తన ఫోనుకి చాలాసార్లు చేసాను. స్విచ్ ఆఫ్...

అలా లాకెళ్లిన శ్రీదేవిని, ఇంట్లో పెట్టి తాళం వేశారు.

నెల గడిచింది.

అల్మారాలో మడతపెట్టిన ముట్టుగుడ్డల అవ సరం రాకపోవడంతో శ్రీదేవికి అనుమానమొచ్చింది. వాంతులులాంటివేమీ అవ్వలేదు. పొట్ట మీద చేయేసు కుంది. ఇంట్లో ఆడపిల్ల ఉంటే అందరి కళ్లూ కాపలా కాస్తుంటాయి. చివరికి గోడలు కూడా. శ్రీదేవికి కడుపని తెలిసిపోయింది. శ్రీదేవి నాన్న, అన్న మూడో కంటికి తెలియకుండా వారంరోజులు కొట్టారు. శ్రీదేవి నాన్న మెరకవీధిలో ఉన్న ఎరుకల సూరమ్మ దగ్గరికి వెళ్లి నాటుమందు తెచ్చాడు. ఆరోజు చేతికి దొరికిన గెడబద్ద ఇచ్చుకుని చచ్చేలా కొట్టాడు కూతుర్ని. వాళ్లమ్మ ఆ మందు కలుపుకుని తాగమని చెప్పి రెండు మొట్టి కాయలు వేసి పోయింది.

శ్రీదేవి ఏడుపు వినేవాళ్లు లేరు. కిటికీలో నుంచి చూసి పక్కింటి అబ్బాయి కనిపిస్తే ఫోను అడిగి తీసు కుంది. రాజు కోసం వాళ్లింటికి ఫోన్ చేసింది. ఎవరూ తీయలేదు.

"మందు మింగావా? నోట్లో కుక్కమంటావా ముదనష్టపుదానా?" అని వాళ్లమ్మ తలుపు దగ్గరికొచ్చి అరిచింది. సోడాకొట్టుకు తీసుకు వెళ్లాల్సిన ఆర్టోస్ కూల్డ్రింక్ సీసాలు గోడ పక్కనే పెట్టున్నాయ్. ఒకటి తీసుకుంది. దాంట్లో మందు కలుపుకొని తాగేసింది. చేతిలో ఆర్టోస్... రాజు చేతిలాగే ఉంది.

రక్తం గడ్డలు గడ్డలుగా వస్తోంది. రెండు పాత చీరలు తడిసిపోయాయి. ఆ సాయంత్రానికి శ్రీదేవి స్పృహ తప్పింది. వాళ్ల అమ్మ కంగారు ఎక్కువైంది.

"నీయమ్మా ఓ గోలెట్టేసి ఊరంతా తెలిసేలా సేయకు. ఆగు నేనెల్లి ఎరుకల సూరమ్మ దగ్గర విరుగుడు తెస్తా,"నని వెళ్తుండగా,

"నాన్నా...! రక్తం ఎక్కువైపోతంది ఆ ఆరెంపీ డాక్టర్ని కేకేసుకురానా ఎవరికీ తెలీకుండా," అన్నాడు శ్రీదేవి అన్న.

అప్పటికే శ్రీదేవి గుడ్లు తేలేసింది. శ్రీదేవిని ఒళ్లో బెట్టుకుని, "ఏమయ్యో... నా బిడ్డ కేమయ్యిందో చూడ వయ్యా! గుడ్లు తేలేసింది," అరిచింది శ్రీదేవి అమ్మ.

"లంజాముండా...! నీ వల్లే కదే దానికి ఈ గతి... నీ పెంపకం వల్లే..."

"ఏమంటున్నావ్? అసలేమి మందుపెట్టార్రా నా కూతురికి? తండ్రీకొడుకులు ఇద్దరూ కలిసి నా బిడ్డని సంపేస్తారా?"

దగ్గరగా వచ్చి మొహంలో మొహం పెట్టి, "ఏ గుడిసేటి పనిచేస్తే పుట్టిందే...ఈ లంజముండ" బీడీ, సారా కలిపి వస్తున్న వాసనతో లాగి చెంపమీద కొట్టాడు.

"లంజాకొడకా... నా బిడ్డనే సంపాలని చూస్తున్నారా? ఏమి మనుషులురా మీరు? తప్పే చేసింది. ఆ తప్పుని తీసెయ్యాలి గాని, దాని ప్రాణం కాదురా! మన బిడ్డ అయ్యా అది."

"అది తప్పు చేస్తే సరే... కాని, వాడెవడో కేడీ నాకొడుకుతో రంకు చేసి... మళ్లా వాడి కోసం ఊరొదిలి పోయింది. నా కొడుకేగాని లేకుంటే మనకి దొరికేదే కాదు. మర్డర్కేసులో పదేళ్లు లోపలేసారంట వాడిని. అలాంటి వాడికోసం ఇల్లొదిలిపోతుందా ఈ ముండ. అందుకే పేణం తీసే మందిచ్చా."

లీలగా అంతా వింటున్నట్టే ఉంది శ్రీదేవికి. రాజు పదేళ్లు, మర్డర్, జైలు... కదిలింది. కళ్లు తెరిచి అలాగే ఊపిరి వదిలేసింది. పెద్దగా ఏడుపు ఎత్తుకున్న వాళ్లమ్మను రెండు గుద్దులతో నోరు మూయించాడు వాళ్ల నాన్న

శ్రీదేవి నాన్న గుట్టు చప్పుడు కాకుండా రెండు బరకాలలో చుట్టి, ఇంట్లో ఉన్న కూల్డ్రింక్ రిక్షా మధ్యలో శ్రీదేవిని మడతపెట్టి చుట్టూ కూల్డ్రింక్ కేసులు సర్దారు. శ్రీదేవి అన్న ముందుగా మాట్లాడుకుని వచ్చిన స్నేహితులు, బైక్ మీద రెండు రౌండ్లు వేసుకుని ఎవరూ లేరు అనుకున్నాక, బండి కదిలించారు. నల్ల వంతెన దిగువనున్న తోటలో మావిడిచెట్టు కింద పాతి పెట్టారు. తెల్లారక ముందే శ్రీదేవి అమ్మా, నాన్న, అన్న ఊరు వొదిలి వెళ్లిపోయారు. తర్వాత ఎవరూ వాళ్ల గురించి వెతకలేదు. ఎప్పుడో గోదారవతల మార్టేరు నుంచి ఇక్కడికొచ్చిన వాళ్లకి ఇక్కడ పెద్ద చుట్టాలు, తెలిసినవాళ్లు ఎవరూలేరు.

*

ఇప్పుడు శ్రీదేవి లేదు, వాళ్ల ఇంట్లోవాళ్లూ లేరు... రాజు ఉన్నా... వాడి ప్రాణం లేదు. అయినా తనకోసం ఎన్నేళ్లు ఎదురుచూస్తాడు? ఇప్పటికే బతికున్న శవంలా ఉన్నాడు. వాడికి ఈ విషయం చెప్ప లేను. రోజూ వాడు తిరుగుతున్నదే ఆ పిల్ల చచ్చి పోయిన ఆ జిల్లేడు మొక్కల మీద. ఇదంతా చెప్పే ధైర్యం నాకు లేదు. ఇది విని వాడు బతికే అవకాశం లేదు. అందుకే నీకు చెబుతున్న...

అంటూ అరుస్తూ తోట దగ్గరికి వెళ్తున్నాడు దుర్గారావు.

ఎప్పుడు గంభీరంగా ఉండే నల్లవంతెన ఈ రోజు దిగులుగా కనబడింది.

'లవ్ ఆల్' అని దూరం నుంచి వినిపించింది.

ఆట ముగిసినట్టుంది.

ఎవరు గెలిచారో, ఎవరు ఓడారో మరి.

*ఈ కథ 'శ్రీదేవి సోడా సెంటర్' పేరుతో కరుణకుమార్ దర్శకత్వంలో సినిమాగా రూపొందింది.*



జలపతి & శ్రీ అట్లూరి

# కొత్త ఏడాది... కొత్త సినిమాలు...కొత్త ఆశలు




***ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూసే సినిమాలు ప్రతి ఏటా వస్తుంటాయి. అందులో కొన్ని అంచనాలు అందుకుంటాయి, కొన్ని మాత్రం షాక్ ఇస్తాయి. 2024లో కూడా అలాంటి షాకులు తగిలాయి, కొన్ని మెరుపులు మెరిశాయి. మరి 2025 టాలీవుడ్ పరిస్థితేంటి? కొత్త ఏడాది సంక్రాంతి సినిమాల నుంచే హంగామా మొదలైంది.***
***ఇప్పటికే 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ', 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి భారీచిత్రాలు థియేటర్లలోకి వచ్చేశాయి. ఈ మూడు చిత్రాలు కేవలం డిన్నర్‌లో సూప్‌లాంటివి. అసలైన డిన్నర్, స్టార్టర్స్ ముందు రానున్నాయి. అవేంటో చూద్దాం...***

### పవన్ కల్యాణ్

పవన్ కల్యాణ్ నుంచి సినిమా వచ్చి చాన్నాళ్లయింది. ఈ ఏడాది మాత్రం పవన్ కల్యాణ్ కచ్చితంగా థియేటర్లలోకి రాబోతున్నారు. ఈ ఏడాది 2 సినిమాలతో సందడి చేయబోతున్నారు. ప్రస్తుతం పవన్ చేతిలో మూడు సినిమాలున్నాయి. వీటిలో ముందుగా థియేటర్లలోకి వచ్చే మూవీ హరిహర వీరమల్లు. మూడేళ్ల కిందట ఈ ప్రాజెక్టును క్రిష్ మొదలుపెట్టాడు. ఇప్పుడు జ్యోతికృష్ణ పూర్తిచేస్తున్నాడు. చిన్న పార్ట్ మినహా, షూటింగ్ మొత్తం పూర్తయింది. హరిహర వీరమల్లు పార్ట్-1, మార్చి 28న థియేటర్లలోకి వస్తోంది. పవన్ ఫ్యాన్స్‌కు పండగ తీసుకురాబోతోంది.

హరిహర వీరమల్లు రావడం పక్కా. ఇక మిగిలింది ఓజీ. ఈ సినిమా కూడా దాదాపు షూటింగ్ పూర్తి చేసుకుంది. పవన్‌తో సంబంధం లేని సన్నివేశాల్ని దర్శకుడు సుజీత్ చకచకా తెరకెక్కిస్తున్నాడు. త్వరలోనే పవన్ కల్యాణ్ సెట్స్ పైకి రాబోతున్నారు. ఆయన ఒక షెడ్యూల్‌కు వస్తే చాలు, సినిమా పూర్తవుతుంది. ఈ ఏడాది టాలీవుడ్‌లో చాలా ప్రత్యేకమైన అంశం ఏదైనా ఉందంటే, అది పవన్ కల్యాణ్ నుంచి 2 సినిమాలు రిలీజ్ అవ్వడమే. ఆయన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి అయ్యాక విడుదల అవుతున్న చిత్రాలు ఇవి.

## బాలకృష్ణ

*డాకు మహారాజ్*తో థియేటర్లలోకి వచ్చిన బాలయ్య ఈ ఏడాది మరో సినిమాను కూడా రిలీజ్ చేయబోతున్నారు. అదే *అఖండ-2*. సూపర్ హిట్ కాంబినేషన్ బాలయ్య-బోయపాటి నుంచి వస్తున్న ప్రాజెక్టు కావడంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. బాలకృష్ణ-బోయపాటి కాంబినేషన్ ఇప్పటి వరకు ఫెయిల్ అవ్వలేదు. ఇద్దరూ కలిసి సింహా సినిమాతో తమ ప్రయాణం ప్రారంభించారు. ఆ తర్వాత లెజెండ్‌తో కొనసాగించారు. *అఖండ*తో తమ కాంబోకు తిరుగులేదని నిరూపించుకున్నారు. అలా హ్యాట్రిక్ కొట్టిన ఈ జంట, ఇప్పుడు మరో హ్యాట్రిక్‌కు *అఖండ-2*తో పునాదిరాయి వేయాలని నిర్ణయించుకుంది. బాలకృష్ణ కెరీర్‌లోనే భారీ బడ్జెట్ సినిమాగా రాబోతోంది *అఖండ-2*. ఈ ఏడాది దసరాకు ఈ సినిమాను విడుదల చేయాలని అనుకుంటున్నారు.







## ప్రభాస్

ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న రాజాసాబ్ కూడా లిస్ట్‌లో ఉంది. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా వేసవి తర్వాత విడుదలయ్యే అవకాశం ఉంది. నిజానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేయబోతున్నట్టు ఆమధ్య ఘనంగా ప్రకటించారు. అయితే గ్రాఫిక్స్‌కు ఎక్కువ టైమ్ పడుతోంది. చెప్పిన తేదీకి అవుట్‌పుట్ అందించడం కష్టమే. అందుకే రిలీజ్ చేయాలనుకున్న టీజర్‌ను కూడా పక్కనపెట్టారు. గ్రాఫిక్ వర్క్ కొలిక్కి వచ్చిన తర్వాత కొత్త విడుదల తేదీని ప్రకటిస్తారు. ఎలా చూసుకున్నా ఈ ఏడాది రాజాసాబ్ థియేటర్లలోకి రావడం పక్కా.

మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పక్కా కమర్షియల్ సినిమా ఇది. హారర్-కామెడీ సబ్జెక్ట్‌తో వస్తున్న ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా ఆడియో ఫంక్షన్‌ను జపాన్‌లో ప్లాన్ చేస్తున్నారు. హీరోయిన్లు ముగ్గురితో కలిసి సినిమా ప్రీ-క్లైమాక్స్‌లో ప్రభాస్‌తో ఓ సాంగ్ కూడా పెట్టారు. అంతే కాదు, మూవీలో ఐటెం సాంగ్ కూడా ఉంది. ఇలా మాస్ మాసాలాస్‌తో దట్టించి వస్తోంది రాజాసాబ్.

ఇందులో ప్రభాస్ రెండు పాత్రల్లో కనిపించబోతున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ నుంచి ఈ ఏడాది వచ్చేది రాజాసాబ్ మాత్రమే.

### చిరంజీవి

చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర సినిమా దాదాపు రెడీ అయింది. ఈ ఏడాదిలోనే థియేటర్లలోకి రానుంది. రాజాసాబ్ తరహాలోనే ఈ సినిమాకు కూడా ఇదివరకే విడుదల తేదీ ప్రకటించారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఈ పాటికి థియేటర్లలోకి రావాల్సిన సినిమా ఇది. కానీ గేమ్ ఛేంజర్ కోసం విశ్వంభర మూవీని వాయిదా వేశారు. పైగా ఈ సినిమా గ్రాఫిక్స్‌ను మరింత మెరుగ్గా మలిచే ప్రయత్నం చేస్తున్నారు. మరో కంపెనీకి గ్రాఫిక్ వర్క్ అప్పగించారు. అవన్నీ కొలిక్కి రావడానికి ఇంకాస్త టైమ్ పడుతుంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తారు.

బింబిసార లాంటి బ్లాక్ బస్టర్ ఇచ్చిన వశిష్ఠ, తన రెండో ప్రయత్నంగా చిరంజీవి హీరోగా విశ్వంభర సినిమాను తెరకెక్కిస్తున్నాడు. త్రిష హీరోయిన్. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. క్యాథరీన్, సురభి, అషికా రంగనాథ్, ఇషా చావ్లా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. *జగదేక వీరుడు అతిలోక సుందరి* తర్వాత చిరంజీవి నుంచి వస్తున్న పూర్తిస్థాయి సోషియో ఫాంటసీ సినిమా ఇదే కావడం విశేషం.

### నాగార్జున

నాగార్జున, ధనుష్ కలిసి చేస్తున్న కుబేర సినిమా కూడా అందర్నీ ఆకర్షిస్తోంది. వీళ్లిద్దరూ కలవడం ఒక ఎట్రాక్షన్ అయితే... శేఖర్ కమ్ముల దర్శకత్వం మరో ఎట్రాక్షన్. ఎప్పట్లానే లాంగ్ గ్యాప్ తీసుకొని కమ్ముల చేస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ టీజర్స్‌తో అందర్నీ ఎట్రాక్ట్ చేస్తోంది. త్వరలోనే విడుదల తేదీ ప్రకటిస్తారు. ఈ ఏడాది నాగార్జునకు ఓ ప్రత్యేకత ఉంది. అతడు తొలిసారి విలన్‌గా నటించాడు. రజనీకాంత్ కూలీ సినిమాలో నెగెటివ్ షేడ్స్‌లో కనిపించాడు. ఆ మూవీ కూడా ఈ ఏడాది థియేటర్లలోకి వస్తోంది.




### విజయ్ దేవరకొండ

ఈ ఏడాది విజయ్ దేవరకొండ కూడా కొత్తగా అలరించబోతున్నాడు. ఫ్యామిలీ స్టార్ ఫ్లాప్‌తో వెనక్కు తగ్గిన ఈ హీరో, 2025లో బ్లాక్ బస్టర్ కొడతానంటున్నాడు. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు విజయ్. ఇంకా పేరుపెట్టని ఈ సినిమాను ఈ ఏడాదిలో విడుదల చేయాలనుకుంటున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమా రెండు భాగాలుగా రాబోతోంది. ఈ ఆలోచన సినిమా తీస్తున్న టైంలో రాలేదని... షూటింగ్ స్టార్ట్ అవ్వక ముందే ఈ ఆలోచన వచ్చినట్లు తెలిపాడు నిర్మాత. అయితే ఈ రెండు పార్టులలో రెండు వేరు వేరు కథలు ఉంటాయని చెప్పుకొచ్చాడు. ఈ సినిమాను మార్చిలో తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నారు. ఒకవేళ ఆ టైంలో పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటే ఈ సినిమాను కొన్ని రోజులు వాయిదా వేస్తారు.

### నాని

నాని మాత్రం ఎప్పట్లానే వరుసపెట్టి సినిమాలు చేస్తున్నాడు. గతేడాది *సరిపోదా శనివారం* సినిమాను థియేటర్లలోకి తీసుకొచ్చిన నాని, ఈ ఏడాది *హిట్-3* సినిమాను విడుదల చేయబోతున్నాడు. మే డే కానుకగా మే 1న ఈ సినిమా థియేటర్లలోకి వస్తోంది. శైలేష్ కొలను దర్శకత్వంలో *హిట్-3* చేస్తున్నాడు నాని. సూపర్ హిట్ ఫ్రాంచైజీకి సీక్వెల్ ఇది. పార్ట్-2 క్లైమాక్స్‌లో మెరిసిన నాని, పార్ట్-3కు లీడ్ తీసుకున్నాడు. ఇక శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ సినిమా



చేస్తున్నాడు. ఇది కూడా పూర్తిగా యాక్షన్ సినిమానే. కాకపోతే ఈ సినిమా ఈ ఏడాది వచ్చేది అనుమానమే.

### సిద్ధు జొన్నలగడ్డ

సిద్ధు జొన్నలగడ్డ కూడా టిల్లూ స్క్వేర్ ఇచ్చిన సక్సెస్‌ను కొత్త ఏడాదిలో కంటిన్యూ చేయాలను కుంటున్నాడు. తెలుసు కదా, జాక్ అనే రెండు సినిమాలు చేస్తున్నాడు. ఈ ఇయర్‌లోనే ఈ రెండూ థియేటర్లలోకి రాబోతున్నాయి. నీరజ కోన దర్శ కత్వంలో తెలుసు కదా అనే సినిమా చేస్తున్నాడు సిద్ధు జొన్నలగడ్డ. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి ఇందులో హీరో యిన్లుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా దాదాపు సిద్ధ మైంది. కాకపోతే మరోసారి రష్ చూసుకొని, రీషూట్స్ లేవని నిర్ధారించుకున్న తర్వాత రిలీజ్ డేట్ ప్రకటిస్తారు.

సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న మరో సినిమా జాక్. కొంచెం క్రాక్ అనేది ట్యాగ్ లైన్. బొమ్మరిల్లు భాస్కర్ దీనికి దర్శకుడు. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్ ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే 80 శాతానికి పైగా షూటింగ్ పూర్తయింది. అచ్చు రాజమణి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నాడు. ఈ సినిమాలో సిద్ధు జొన్నలగడ్డ పేరు జాక్. అతడికి ఎందుకంత క్రాక్ అనేది సినిమా చూస్తే తెలుస్తుందం టున్నాడు దర్శకుడు. బేబి సినిమా ఫేమ్ వైష్ణవి చైతన్య ఇందులో హీరోయిన్‌గా నటిస్తుంది. ఇలా ఈ ఏడాది రెండు సినిమాలతో అలరించబోతున్నాడు స్టార్ బాయ్ సిద్ధు.

### నాగచైతన్య

హీరో నాగచైతన్య నుంచి కూడా ఈ ఏడాది రెండు సినిమాలు వచ్చే అవకాశం ఉంది. మరో రెండు నెలల్లో తండేల్ వచ్చేస్తుంది. చందు మొండేటి దర్శకత్వంలో చేసిన సినిమా ఇది. ఈ ఏడాది భారీ అంచనాలతో వస్తున్న సినిమాల జాబితాలో ఇది కూడా ఉంది. సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే సాంగ్స్ హిట్టయ్యాయి. త్వరలోనే విడుదల తేదీ ప్రకటించబోతున్నారు.

ఈ మూవీతో పాటు కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాడు నాగచైతన్య. తండేల్ రిలీజైన వెంటనే ఈ కొత్త సినిమా సెట్స్ పైకి వెళ్తుంది. ఈ ఏడాది చివర్లో థియేటర్లలోకి వస్తుంది. మీనాక్షి చౌదరి ఇందులో హీరోయిన్. ఇదొక మైథలాజికల్ థ్రిల్లర్.





## విశ్వక్‌సేన్

గతేడాది మూడు సినిమాలు రిలీజ్ చేసిన విశ్వక్‌సేన్, ఈ ఏడాది కూడా మూడు సినిమాలు రిలీజ్ చేయబోతున్నాడు. అతడు నటించిన *లైలా* విడుదలకు సిద్ధమైంది. తాజాగా ప్రచారం కూడా ప్రారంభించారు. ఫిబ్రవరి 14న ఈ సినిమా థియేటర్లలోకి వస్తుంది. ఈ సినిమా కాకుండా, మరో రెండు సినిమాలు ప్రొడక్షన్‌లో ఉన్నాయి. వీటిలో *జాతి రత్నాలు* ఫేమ్ అనుదీప్ కేవీ చిత్రం కూడా ఉంది. ఈ చిత్రానికి *ఫంకీ* అనే పేరు పెట్టారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. రేపోమాపో ఈ సినిమా రెగ్యులర్ షూట్ స్టార్ట్ అవుతుంది. ఇక సుధాకర్ చెరుకూరి నిర్మాతగా శ్రీధర్ గంటా దర్శకత్వంలో నాలుగు నెలల కిందటే ఓ సినిమా స్టార్ట్ చేశాడు విశ్వక్. ఈ మూడు సినిమాలూ ఈ ఏడాదిలోనే థియేటర్లలోకి రాబోతున్నాయి.

## రవితేజ

ఫ్లాపులొస్తున్నా గ్యాప్ ఇవ్వడం లేదు రవితేజ. ఏటా తన నుంచి మినిమం రెండు సినిమాలైనా వచ్చేలా జాగ్రత్త పడుతున్నాడు. గతేడాది *ఈగల్*, *మిస్టర్ బచ్చన్* సినిమాలు రిలీజ్ చేసిన మాస్ రాజా... ఈ ఏడాది *మాస్ జాతర* చూపించబోతున్నాడు. రవితేజకు ఇది 75వ చిత్రం కావడం విశేషం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై రచయిత భాను భోగవరపు ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమౌతున్నాడు. మే 9న థియేటర్లలోకి వస్తోంది *మాస్ జాతర*.

## నితిన్

నితిన్ కూడా ఈ సంవత్సరం రెండు సినిమాలు రిలీజ్ చేయబోతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై వెంకీ కుడుముల దర్శకత్వంలో అతడు చేసిన *రాబిన్‌హుడ్* సినిమా రెడీగా ఉంది. వచ్చే నెల విడుదల కాబోతోంది. ఇక వేణు శ్రీరామ్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మాతగా *తమ్ముడు* సినిమా చేశాడు నితిన్. ఈ సినిమా కూడా రెడీగా ఉంది. సమ్మర్ తర్వాత విడుదల కానుంది. ఇలా నితిన్ నుంచి 2025లో పక్కాగా రెండు సినిమాలు రాబోతున్నాయి.

## అడవిశేష్

అడివి శేష్ కూడా రెండు సినిమాలు చేస్తున్నాడు. కానీ ఇందులోంచి ఒకటి మాత్రం ఈ ఏడాది వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం అతడు *డెకాయిట్*, *గూఢచారి 2* సినిమాలు చేస్తున్నాడు. *డెకాయిట్‌*లో మృణాల్ ఠాకూర్, *గూఢచారి 2*లో వామికా గాబితో రొమాన్స్ చేస్తున్న ఈ హీరో... ఈ రెండు సినిమాల్లో ఏ సినిమాను ముందుగా థియేటర్లలోకి తీసుకొస్తాడనేది ప్రస్తుతానికి సస్పెన్స్.

## సాయిదుర్గతేజ్

మెల్లగా సినిమాలు చేస్తున్న సాయిధరమ్ తేజ్ ఈ ఏడాది ఒకే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమా పేరు *సంబరాల ఏటిగట్టు*. రోహిత్ కేపీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్‌లో థియేటర్లలోకి రాబోతోంది.

ఈ స్ట్రయిట్ సినిమాలతో పాటు... సూర్య చేస్తున్న *రెట్రో*, కమల్‌హాసన్-మణిరత్నం కాంబోలో తెరకెక్కుతున్న *థగ్ లైఫ్*, అన్నీ తానై రిషబ్ షెట్టి తీస్తున్న *కాంతార చాప్టర్-1* సినిమాలపై కూడా తెలుగు ప్రేక్షకుల దృష్టి ఉంది. ఇలా 2025లో మోస్ట్ ఎవెయిటింగ్ సినిమాలు చాలానే వస్తున్నాయి.

అయితే అల్లు అర్జున్, ఎన్టీఆర్, మహేష్ మాత్రం ఈ ఏడాది వెండితెర పైకి రావడంలేదు. ❁

www.techinsuranceinc.com

# TIA
TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE




## PROTECT THE THINGS THAT MATTER MOST!



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

(512) 917-8686
Fax:1-512-829-3488
murali@techinsuranceinc.com

Contact Us: 10000 Gattis School Rd Unit 250,
Round Rock ,TX,78664

# Unveiling The Box Of Your Luxury Home

## SESHAIAH BELLAM

Realtor, DFW Area

SESHAIAH BELLAM



I am a realtor, and I work for REKonnection, LLC, Texas.
I can **assist/guide you in Buying/Selling single-family residential houses or leasing-related transactions in Texas**
(Anywhere in Texas including Dallas, Austin, and Houston areas).
I work full-time in Real estate so I can better take care of your needs on time. I can help you find your dream home or investment home. If you are a Buyer or Seller or want to invest your money in finding homes, or you would like to lease / rent your house, don't hesitate to contact me. For new homes only taking $500 and the rest will be given to the buyer.
If you have any questions, please feel free to reach out.
Thank you and you have a great day.

(602) 625-1999 | seshu.realtor@gmail.com | REKONNECTION LLC

**$500 Commission only for New Homes**